VISALAANDHRA, VIJAYAWADA Phone 376

ఉదయం

** Regd No. H. 203

విశాలాంధ్ర

7022270

సంపుటి 16, సంచిక 32] విజయవాడ 25—4—1966 సోమవారం [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు. 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

ఉభయ జర్మనీల సమాఖ్య ప్రతిపాదనకు బాన్ ప్రతిపక్ష నాయకుని సుముఖత

హాంబర్గ్, ఏప్రిల్ 24

తూర్పు జర్మనీ ప్రతిపాదిస్తున్న ఫ్రాన్ పశ్చిమ జర్మన్ రాజ్యాల సమాఖ్యను తిరస్కరించడం ప్రమాదకరం. అని పశ్చిమ జర్మనీ ప్రతిపక్ష నాయకుడు ఒకాయన చెప్పారు.

విదేశీ పెట్టుబడులవల్ల జాతీయ ప్రయోజనాలకు ప్రమాదం లేదట

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ రేడియో ప్రసంగం

'లూమస్ కంపెనీ కార్మికుల కొట్లాటకు రాష్ట్రాల వైమనస్యం కారణం కాదు'

విశాఖలో జరిగిన సంఘటనపై కార్మికుల సంయుక్త ప్రకటన

విశాఖపట్నం, ఏప్రిల్ 24

ఎరువుల ఫ్యాక్టరీని నిర్మించే కాంట్రాక్టు దార్లయిన లూమస్ కంపెనీ కార్మికుల మధ్య ఈనెల 20 వ తేదీ జరిగిన కొట్లాట ఆ రాష్ట్రాల మధ్య విద్వేషం కారణం కాదని వివరిస్తూ ఆ కంపెనీకి చెందిన వివిధరాష్ట్రాల కార్మికులు ఈక్రిందివిధంగా ప్రకటిస్తున్నారు:

ఈ కంపెనీలో వివిధ రాష్ట్రాలకు చెందిన కార్మికులు పనిచేస్తున్నారు.

"ఈనెల 20 వ తేదీరాత్రి జరిగిన ఘటనకు వివిధ రాష్ట్రాలకు చెందిన మేము విచారిస్తున్నాము. ఈ సంఘటనలో శ్రీ లాహోరీరాం అనే కార్మికుడు మరణించాడు. మరి కొంతమంది గాయపడ్డారు. ఇలాంటి ఘటన జరగకుండా నిరోధించే అవకాశం వుండి వుండి జరగడం దురదృష్టకరం. ఈ ఘటనను ఒక రాష్ట్రానికి చెందిన కార్మికులకూ, మరొక రాష్ట్రానికి చెందిన కార్మికులకూ మధ్య విరోధం కారణం కాదు.

కార్మికులందరూ తమ లక్ష్య సాధనకు భుజం భుజం కలిసి సమైక్యంగా నిలవాలని మేము లూమస్ కంపెనీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నాం.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీయుతులు రాజగోపాల్ (సివిల్ వోర్మన్) జి. అప్పన్న (జాపిమేస్త్రి) ఏ. యస్. వి. యస్. రాజు (పైపింగ్ జనరల్ వోర్మన్). కె. రామారావు (వడ్రంగి వోర్మన్). పంజాబ్‌కు చెందిన యం. యస్. ఇందర్ (సీనియర్ సివిల్ అసిస్టెంటు). బస్వంత్ సింగ్ (ఫీటు ఇంజనీర్) జాజంగ్‌సింగ్ (ఆపరేటింగ్ వోర్మన్). సూర్జిత్ సింగ్ (సివిల్ అసిస్టెంట్). దిలీప్ సింగ్ (వోర్మన్); కేరళ రాష్ట్రానికి చెందిన పి. యం. హమీద్ (స్టోర్‌కీపర్) మన్నాడియార్ (సివిల్ వోర్మన్): కె. కె. ఫిలిప్ (మెకానికల్ ఫోర్మన్): ఎ. పి. పాపప్పన్ (డ్రైవర్) టి. జె వాసన్ (వెల్డర్) ఈ సంయుక్త ప్రకటనపై సంతకం చేశారు.

ఈ ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణంలో ఆంధ్రప్రదేశ్. కేరళ, పంజాబ్ రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులే హెచ్చుభాగం పని చేస్తున్నారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ భద్రం ప్రకటన

శ్రీ హరిపురంలో యీనెల 20 న జరిగిన సంఘటనపై లూమస్ కంపెనీ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ యం. ఎ భద్రం నేడు ఒక ప్రకటన చేస్తూ ఇక్కడ పని చేస్తున్న వివిధ రాష్ట్రాల కార్మికుల మధ్య యీ సంఘటన జరిగిందనీ, ఫలితంగా లూమస్ కంపెనికి చెందిన కార్మికుడు పనిచేయాడనీ, కొన్ని వర్గాలలో వార్తలు పుట్టిస్తున్నాయనీ ఈ విషయంపై తాను పరిశీలన జరుపగా యిలాంటిది యేమీలేదని తేలిందని అన్నారు. మేనేజిమెంటు ఎవరివో అక్రమంగా నియమించిన ఫలితంగానే ఈ సంఘటన జరిగినట్లు తెలుస్తున్నది. ఈ సంఘటన జరిగిన తర్వాత వివిధ రాష్ట్రాల కార్మికుల జనరల్ బాడీ ఏర్పాటు చేశామనీ, అందరూ దానికి హాజరయి సంతాపం తెలిపారనీ, ఆ రుటుందానికి వివాదాలు వచ్చాయనీ, కానీ కార్మికుల మధ్య శత్రుత్వం హత్యం యీ సంఘటనకు కారణం గాదని అయిన అన ప్రకటనలో తెలిపారు.

ఏప్రిల్ 29 న ఢిల్లీలో 2 లక్షల ప్రజలతో ప్రదర్శనకు సన్నాహాలు

బృహత్తర ఢిల్లీ ప్రదేశ్' కోసం ఆందోళన

[ప్రత్యేక విలేకరి]

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

బృహత్తర ఢిల్లీప్రదేశ్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 29 న పార్లమెంటు భవనం ముందు 2 లక్షల మందితో పెద్ద ప్రజాప్రదర్శన జరపడానికి సన్నాహాలు చురుకుగా సాగుతున్నాయి.

ఢిల్లీని దాని చుట్టుప్రక్కల ప్రాంతాలను కలిపి బృహత్తర ఢిల్లీ ప్రదేశ్‌ను ఏర్పాటు చేయాలని కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెసులోని కొందరు ఈ ఉద్యమాన్ని తలపెట్టారు.

మీరట్ జిల్లా నుంచి 50 వేల మంది సమీకరణ

ఢిల్లీ, ప్రదర్శనకు మీరట్‌జిల్లానుంచి 50 వేల మంది ప్రజలను సమీకరించగలమని మీరట్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ భారత్ సింగ్ మీరట్‌లో 'బృహత్తర ఢిల్లీ కార్యావరణ సమితి' సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ప్రకటించారు.

ఉత్తర ప్రదేశ్‌లోని ఆగ్రా, మహరన్‌పూర్, ముదుర్‌జిల్లా ప్రజలు, రాజస్థాన్‌లోని భరత్‌పూర్, అల్వాట్, ఘోసీపూర్‌జిల్లాల ప్రజలు ఢిల్లీ ప్రదర్శనపట్ల విశేషమైన ఆసక్తిని వ్యక్తం చేస్తున్నారని, ఢిల్లీ ప్రదర్శనలో కనీసం 2 లక్షలమంది పాల్గొనే అవకాశం కలదని కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీ రామచంద్రవైకల్ ప్రకటించారు.

రాజకోటనుండి పార్లమెంటుకు ఢేబర్ పోటీచేయరా?

విజయవాడ, ఏప్రిల్ 24

మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఢేబర్ ఇక్కడకు వచ్చిన సందర్భంగా పత్రికా విలేకరి ఒకరు ఆయనను కల్సుకొని "మీరు రాజకోటనుండి పార్లమెంటుకు పోటీ చేయనున్నారా అని ప్రశ్నించగా "లేదు" అని అయన సమాధానమిచ్చారు.

శ్రీ ఢేబర్ తమ్మారి ఎన్నికల్లో శ్రీముదాలికి వ్యతిరేకంగా గుజరాత్‌లో గట్టి యిత్తాను చూపర్తున్నట్లు ఇటీవలే జి. ఏ ఎ. విలేకరి వ్రాశారు. అదీ సందర్భంగా, శ్రీ ఢేబర్ రాజకోటనుండి పార్లమెంటుకు పోటీ చేయనున్నట్లు ఆ విలేకరి తెలియజేశారు.

నేపాలు చైర్మన్ శ్రీ ఖాపా ఖిలాయ్ రాక

మద్రాసు, ఏప్రిల్ 24

నేపాలు మంత్రి మండలి అధ్యక్షులు శ్రీ సూర్యబహదూర్ ఖాపా మద్రాసుపర్యటన పూర్తి చేసుకొని నేడిక్కడ నుంచి ఖిలాయ్ ఐయలుదేరి వెళ్ళారు.

మాజీమంత్రికే కాంగ్రెసులో గౌరవంలేకపోతే... శ్రీ ఢేబర్ ఉవాచ

విజయవాడ, ఏప్రిల్ 24

కాంగ్రెస్‌పక్ష దేశంలోని నిరుద్యోగులకు ఎంతమంచి గౌరవం వుండాలి? నిరుద్యోగులు కాంగ్రెస్‌పట్ల గౌరవాభిమానాలను ప్రదర్శించలేకపోతే నాకు ఉద్యోగం ఉన్నప్పుడు నాకు ప్రభుత్వంపట్ల గౌరవం వుంటుందా? ఉండదు. అని ఢేబర్ నేడిక్కడ అన్నారు.

నిరుద్యోగుల దాకా ఎందుకు? కొంతకాలం మంత్రిగా వున్న వ్యక్తి మంత్రిపదవి పోగానే ప్రభుత్వంపట్ల, కాంగ్రెస్ సంస్థపట్ల గౌరవాన్ని పోగొట్టుకోవటం లేదా? అని ఆయన అన్నారు.

ఇదే సమావేశంలో మాజీ మంత్రి, ప్రస్తుతం ఖాదీబోర్డు అధ్యక్షులు శ్రీ అనగాని భగవంతరావు ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ నాయకుల్ని నిశితంగా దుయ్యబట్టారు.

ఎరువుల పరిశ్రమ విషయంలో ఆత్మసమర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ యీరోజు రాత్రి దేశప్రజలను వుద్దేశించి చేసిన రేడియో ప్రసంగంలో తమ ప్రభుత్వం అనుసరిస్తున్న ఎరువుల విధానాన్ని సమర్థించుకున్నారు. విదేశీ ప్రయివేటు పెట్టుబడులవల్ల దేశ ప్రయోజనాలకు ఎలాంటి ప్రమాదం యేర్పడబోవడం లేదన్నారు.

పారిశ్రామికోత్పత్తి సమగ్రంగా జరిగేటందుకు దిగుమతుల పై సవున్న నిర్బంధాలను సడలించడమూ, కొన్ని కంట్రోళ్ళను ఎత్తివేయడమూ జరుగుతున్నదని ఆమె చెప్పారు.

ప్రభుత్వం తీసుకొనే నిర్ణయాలను, అంగీకృత విధానాలనుండి తిరోగమనంగా చిత్రించే ధోరణి ఇటీవల బాగా ప్రబలమైంది. అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ యీరోజు రాత్రి దేశప్రజలనుద్దేశించి ఆల్ ఇండియా రేడియో నుండి చేసిన ప్రసంగంలో చెప్పారు.

"ముఖాముఖి" అనే శీర్షికలో ఆమె ప్రసంగం ప్రసారం చేయబడింది. ఛాంబర్లూ, కార్యావరణలోనూగూడా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సహోద్య, పరస్పర సహకారం అవసరమని ఆమె చెప్పారు.

ప్రభుత్వం స్వీకృతభారతీయ విధానాల నుండి పైదోలగుతున్నదనడం సరికాదు. మా ప్రభుత్వం ప్రజాతంత్ర సోషలిస్టు లక్ష్యానికే కట్టుబడివున్నది. అయితే నేటి సూత్రాలనుపట్టుకొని వేళ్ళాడేవేలేదు. మన సోషలిస్టు లక్ష్యం దేశీయ దార్థ అవసరాలను, దేశ పరిస్థితులనూ, దేశ ప్రజల మనోభావాలకూ అనుగుణంగా వుండాలి. సోషలిజం కొన్ని పదాల సంకలనంగానీ, వినడానికి సొంపుగా వుండే కొన్ని వాగ్దానాలపుట్టగానీకాదు. మనం ఛాన్సు దాటిన్నట్లుగాక. మనం చేసేదానివిబట్టి సాధించిన ఫలితాలనుబట్టి తీర్పు వుంటుంది. అని ఆమె చెప్పారు.

ఎరువుల విధానం ఆత్మ సమర్థన

ఎరువుల పరిశ్రమ విషయంలో పశ్చిమ దేశాల వత్తిళ్ళకు లొంగి ప్రభుత్వం దేశాన్ని అమ్మివేసిందనటం నిర్హేతుకం అని ఆమె అన్నారు. విదేశ పెట్టుబడుల్ని మన దేశాన్ని ముంచెత్తే ప్రమాదం ఏమీలేదు. 4 వ ప్రణాళికాంతానికి మనం ఏర్పాటు చేయాలనుకుంటున్న ఎరువుల పరిశ్రమలో నాలుగింట మూడువంతుల భాగం ప్రభుత్వ రంగంలోనే వుంటుంది. మన మొత్తం జాతీయ పెట్టుబడిలో విదేశీ పెట్టుబడుల వాటా అతి స్వల్పం, అని ఆమె తమ ప్రభుత్వ విధానాల్ని సమర్థించుకున్నారు.

అహార స్వయం సమృద్ధి సాధించుకోగలగాలంటే, 1970 - 71 నాటికి మనకు తగినంత ఎరువులు లభ్యం కావాలి. అందుకనే ఆ రంగంలో విదేశ ప్రయివేటు పెట్టుబడుల సహాయాన్ని పుచ్చుకుంటున్నాం. ఆ వ్యవహారంలో మన దేశ ప్రయోజనాలకు నష్టదాయకమైన షరతులేవీ లేవు అని ఆమె వాదించారు.

దేశ ఆర్థిక పరిస్థితుల గురించి ప్రజలు ఆసక్తి చూపడం హర్షించదగిన విషయం. మనదేశ ప్రజలకు తిండి గుడ్డా మొదలైన కనీస నౌకర్యాలు లభ్యంచేసే, వారి జీవితాల్ని మెరుగు పరచేశక్తే యివ్వడికి మూడు ప్రణాళికలను అమలు జరిపాం. ఇప్పుడు నాలుగో ప్రణాళికను అరంభించాం. మూడో ప్రణాళిక విఫలమైనదనటం సరికాదు. మన ఆర్థికవ్యవస్థ తాలూ బొంగరం లేనిదిగా ఏర్పడిమించిందనడం గానీ, మనమైన విదేశాల పత్తిళ్ళు పెరుగుతున్నదనుకోవడం, వాటిని మనం ఎదుర్కోలేకపోతున్నా మనుకోవడం గూడా సరిగాదు అని ఆమె అన్నారు.

యదార్థ పరిస్థితిని వక్రంగా చిత్రించడం జరుగుతూ వుంది. కొన్ని రంగాల్లో మనం విఫలమైనమాట నిజమే. మరికొన్ని రంగాల్లో యిప్పుడు సాధించిన దానికంటే మంచి ఫలితాలు సాధించగలిగి వుండేవారమనుకోవడమూ సహజమే. జరిగిన తప్పులను దిద్దుకోవాలి. చొరవతో ముందుకు సాగాలి. దేశం గొప్పగా అభివృద్ధి సాధించేటందుకు పునాదులు వేయబడినవి అని ఆమె చెప్పారు.

దేశంలో గొప్ప మార్పులు వస్తున్నవి. విద్యుచ్ఛక్తి పుత్పాదన పెరిగింది. పారిశ్రామిక వస్తే బాలబారికల సంఖ్య పెరిగింది. అనేక పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం జరిగింది. వాటి సత్ఫలితాలు లభించడం మొదలైంది. ఈ అభివృద్ధినుండి మనం పుత్తేజం పొందాలి అని ఆమె పుద్బోధించారు.

నాలుగో ప్రణాళిక ముసాయిదా గత సంవత్సరమే ప్రకటించబడింది. ఇప్పుడు సదుగ్రమైన పరిశీలన యీరోజు జరుగుతూవుంది.

ఖాదీ బోర్డు నిధుల దుర్వినియోగం

విజయవాడ సభలో బోర్డు అధ్యక్షుని ఒప్పుకోలు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఏప్రిల్ 24

ఖాదీకమిషన్ అధ్యక్షులు, అఖిలభారత కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ యు యన్. ఢేబర్ నేడిక్కడకు వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేయబడిన సమావేశంలో పటుపురు కాంగ్రెస్ నాయకత్వాన్ని దుయ్యబట్టడంతో సమావేశంలో తీవ్రసంచలనం కల్గింది.

ఖాదీబోర్డుద్వారా గ్రామీణ పరిశ్రమలకిస్తున్న డబ్బు సద్వినియోగం కావటంలేదనే విమర్శ సూటికి సూరుపాళ్ళు నిజమని రాష్ట్ర ఖాదీ గ్రామోద్యోగబోర్డు అధ్యక్షులు శ్రీ అనగాని భగవంతరావు అంగీకరించారు.

శ్రీ ఢేబర్, కేంద్ర మంత్రి శ్రీ కె. యల్. రావుల రాక సందర్భంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి, ప్రభృతులు పాల్గొనడానికి వస్తారని ప్రచారం జరిగింది. అయితే వారిద్దరూ వస్తారని తాలేదు.

పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ ఖాదీబోర్డు, గాంధీ స్మారక నిధి కమిటీ తరఫున సమావేశం ఏర్పాటు చేయబడినది.

సభను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జి. యస్. రాజు నిర్వహించారు.

గాంధీ స్మారకనిధి అధ్యక్షులు, పార్లమెంటుసభ్యులు శ్రీ మేర్కోటి తౌలుత నాయకులను. నిధినిచ్చుట స్వాగతం చెప్పారు

అనంతరం ఖాదీబోర్డు అధ్యక్షులు శ్రీ అనగాని భగవంతరావు ప్రసంగిస్తూ కాంగ్రెస్ నాయకత్వం మీద కారాలు మిరియాలు నూరారు.

రాజకీయాల్లోవున్న కాంగ్రెస్‌వాదులు, మిగతా సంస్థలలో అంటే సర్వోదయ, ఖాదీబోర్డు, గాంధీ స్మారక నిధి మొదలైన వాటిలో పనిచేసే కాంగ్రెస్‌వాదులపట్ల విస్మరిస్తూవుండటాన్ని అన్నారు.

ఖాదీ బోర్డు ఉద్యమాన్ని, ఆ ఉద్యమ కార్యకలాపాలను ప్రభుత్వంలోని వారు సక్రమంగా అర్థం చేసుకోవటంలేదన్నారు. కాంగ్రెస్ నాయకత్వానికి ఖాదీ ఉద్యమాన్ని అర్థం చేయడమనే జ్ఞానరహితత్వం లోపించిందని అన్నారు.

ఖాదీ గ్రామీణ పరిశ్రమల ఆవశ్యకతను ఏ రాజకీయ నాయకులు కాని, ఏ మంత్రి కాని గుర్తించక పోవటం దురదృష్టకరం. ప్రమాదకరం అని ఆయన హెచ్చరించారు. ప్రతిఅధి

(మిగతా 5 వ పేజీలో)

పెట్టుబడిదారులకు ఇతోధిక సౌకర్యాలు కలుగజేయాలట

భారత వాణిజ్యమండలి కోర్కెలు

కోయంబత్తూరు, ఏప్రిల్ 24

పెట్టుబడిదారులకు యితోధిక ఆర్థిక సౌకర్యాలనుకలిగించేదానికి షెడ్యూలు బ్యాంకులు యిస్తున్న అడ్వాన్సు రుణాలపై వున్న ఆంక్షలను సడలించవలసిందిగా నేడిక్కడ భారత వాణిజ్య మండలి తన సాంవత్సరిక సమావేశ సందర్భంలో ఒక తీర్మానంలో రిజర్వుబాంకును కోరాయి. బ్యాంకు రేటును తగ్గించాలని కూడా కోరాయి.

సిమెంటుపై కంట్రోలును రద్దు చేసినందుకు ఈసమావేశం కేంద్రప్రభుత్వవిధానాన్నిమరో తీర్మానంలో హర్షించింది. మొక్కజొన్నల రవాణాపైనున్న కంట్రోలును పూర్తిగా రద్దు చేసినందుకు కూడ తన హర్షాన్ని వ్యక్తం చేసింది, పంచదార, బట్టలు, కిరసనాయిలు, ఆహారధాన్యాల లాంటి యితర వినిమయ వస్తువులపై కంట్రోలును సడలించడానికి అవకాశం యేర్పడిందని ఈ సమావేశం ఒకతీర్మానంలో సూచించింది.

తొలిపరిశ్రమను ఎదుర్కొంటున్న బహుముఖ సమస్యలవైపు ప్రభుత్వం తక్షణమే దృష్టిని సారించాలని వాణిజ్యమండలికోరింది.

2 నుంచి 3 శాతంవరకు కేంద్ర అమ్మకపుపన్నును ప్రతిపాదనను రద్దుచేయాలని ఆ సమావేశం పూర్తిమద్దతీర్మానంలో ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

శ్రీ సి. కె. సుందరం మండలి అధ్యక్షులుగా ఎన్నిక

పార్లమెంటు సభ్యులు శ్రీ సి కె. సుందరం 1966-67 సంవత్సరానికి తిరిగి భారతవాణిజ్య మండలి అధ్యక్షులుగా సాంవత్సరిక సాధారణ సమావేశంలో ఎన్నికయ్యారు.

గుంటూరుజిల్లా భారత స్వాతంత్ర్యవీరుల సభ్యుల ఈ నెల 25 వ తేదీ సాయంత్రము 5 గంటలకు తెనాలి మారీసుపేటలోని గుంటూరుజిల్లా కాంగ్రెస్ భవనములో జరుగుతుంది.

నాటోనుంచి ఫ్రాన్స్ వైదొలగటం పట్ల అమెరికా ఆక్రోశం

వాషింగ్టన్, ఏప్రిల్ 24

ఫ్రెంచి సైన్యం నాటో కూటమి నుంచి ఉపసంహరించుకోవడం రెండవ ప్రపంచ యుద్ధానంతరం అతి ముఖ్యమైన సంఘటన అని ఫ్రాన్స్‌లో అమెరికా రాయబారి ఫ్రాన్సిస్ బోస్లైన్ నిన్న ఇక్కడ వెల్లడించారు.

ఏదియేమైనప్పటికీ అదే సమయంలో యీ నుపసంహరణ నాటో నిర్మాణానికి దీర్ఘకాలంగా ప్రమాదాన్ని కలిగిస్తుందని. నాటో మొత్తంగా చిన్నబిన్నం కాదని. నాటో కూటమి ఐక్యత నిలవి వుంటుందని అయన తెలిపారు.

నాటో యంత్రాంగం ఫ్రాన్సును, యూరప్ దేశపుల నియంత్రాణం యున్నంలాంటి ఊచిలోకి లాగవచ్చునని, యూరపులో సోవియట్ దురాక్రమణ ప్రమాదముందనేశయంతో ఫ్రెంచి అధ్యక్షులు డిగోల్, నాటోనుంచి సైన్యాల నుపసంహరణ నిర్ణయానికివచ్చి వుండవచ్చునని అయన తెలిపారు.

మరాఠీచిత్రప్రదర్శనకు థియేటర్ల నిర్మాణం

రక్షణమంత్రి సూచన

బొంతాయి, ఏప్రిల్ 23

మరాఠీ చిత్రాలను ప్రదర్శించేందుకు మీరుగా బొంబాయిలోనూ, యితర నగరాలలోనూ మంచి నిసిమాటియేటర్లను నిర్మించాలని మహారాష్ట్రప్రభుత్వానికి రక్షణమంత్రి శ్రీ చవాన్ నేడు సూచించారు.

నాలుగవ మహారాష్ట్ర మరాఠీ చిత్ర ఉత్సవాలు ముగిసిన సందర్భంగా ఒకానుకలను యిచ్చేందుకుగాను యేర్పాటు చేయబడిన ఉత్సవానికి శ్రీచవాన్ అధ్యక్షతవహించారు.

హైదరాబాద్‌లో ప్రారంభం కానున్న జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు వాయిదా పడ్డాయి.

అస్సాంలో మళ్లీ రైలు బండిలో పేలుడు

39 మంది మృతి: 81 మందికి తీవ్రగాయాలు; వారం రోజులలో జరిగిన రెండవ విద్రోహచర్య

గౌహతి, ఏప్రిల్ 24

ఈశాన్య సరిహద్దు రైల్వే మార్గంలో దిపూ స్టేషన్‌వద్ద గత రాత్రి 9 గంటలకు తీన్‌సుకియా- జల్పాయిగురి పాసెంజర్ రైలు పెట్టెలో ఒక పేలుడు సంభవించిన ఫలితంగా 39 మంది చనిపోయారు. 81 మంది తీవ్రంగా గాయపడ్డారు.

గత మూడు రోజుల్లో ఈ ప్రాంతంలో ఇలాంటి పేలుడు సంభవించడం ఇది రెండవ వ్యాయం. ఈ పేలుడు ఫలితంగా 26 మంది అక్కడి కక్కడే చనిపోయారు. గాయపడిన వారిలో అనుగురు ఆస్పత్రిలో చనిపోయారు.

గాయపడిన వారిలో 25 మంది పరిస్థితి ప్రమాదకరంగా వున్నదని ఇక్కడ రైల్వే అధికారులు అందిన వర్తమానం తెలుపుతున్నది.

ఈ రైలు దిపూ రైల్వే స్టేషనులో నిలచివుండగా ఈ ప్రమాదం సంభవించింది.

ఇదే పాసెంజర్ రైలులో మూడురోజులు క్రితం లూండింగ్ రైల్వే స్టేషన్‌వద్ద జరిగిన పేలుడు ప్రమాదంలో 55 మంది మరణించి 85 మంది గాయపడిన విషయం పాఠకులకు విదితమే.

వార్త అందిన వెంటనే రైల్వే పోలీసుపకం, ఇన్‌స్పెక్టరు జనరల్, అస్సాం సివిల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ తదితర ఉన్నతోద్యోగులు వైద్య దళంతో హుటాహుటిన ప్రమాద ప్రాంతానికి వెళ్ళారు.

నిన్నటి ప్రమాదంలో గాయపడినవారిలో 21 మందిని లూండింగ్ రైల్వే ఆస్పత్రికి మార్చారు. 15 మందిని ప్రథమ చికిత్సానంతరం పంపించి వేశారు.

రైల్వే సహాయమంత్రి ప్రకటన

కలకత్తా, ఏప్రిల్ 24

గతరాత్రి స్టేషన్‌వద్ద తీవ్రమైన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రానికి దెబ్బనిచ్చిందని జల్పాయిగురి ప్యాసెంజరు రైలు నుంచి అర్థిక సమస్యలను పరిష్కరించడానికి త్రైపాక్షిక సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని లేబర్ కమీషనర్ కార్మిక సంఘాల సంయుక్త కార్యావరణ సమితికి హామీనిచ్చారు.

ప్రభుత్వానికి ఈ విషయంలో కొంత వ్యవధినిచ్చే నిమిత్తం రేపు ప్రారంభం కావలసిన సమ్మెను 15 రోజుల పాటు వాయిదా వేస్తున్నామని శ్రీ బాలచంద్రమీనన్ వివరించారు.

బోనస్ సమస్యపై యిప్పటికి తుదిదశ ఒప్పందం ఫలితంగా 2 లక్షల మంది కార్మికులకు పైగా లాభపొందగలుగుతారు.

1963 సంవత్సరపు బోనస్‌ను మేనెల జీతంతోపాటు కార్మికులకు చెల్లిస్తామని యజమానులు వాగ్దానం చేశారు.

పోతే, జీతాల పెంపుదల, గ్రాట్యూటీ, ప్రయాణ భత్యాలువంటి సమస్యలను పరిష్కరించడానికి త్రైపాక్షిక సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని లేబర్ కమీషనర్ కార్మిక సంఘాల సంయుక్త కార్యావరణ సమితికి హామీనిచ్చారు.

ప్రభుత్వానికి ఈ విషయంలో కొంత వ్యవధినిచ్చే నిమిత్తం రేపు ప్రారంభం కావలసిన సమ్మెను 15 రోజుల పాటు వాయిదా వేస్తున్నామని శ్రీ బాలచంద్రమీనన్ వివరించారు.

బోనస్ సమస్యపై యిప్పటికి తుదిదశ ఒప్పందం ఫలితంగా 2 లక్షల మంది కార్మికులకు పైగా లాభపొందగలుగుతారు.

జనసంఘ్, స్వతంత్ర పార్టీలతో పొత్తుకు నిరాకరణ

రాజస్థాన్ పి. యస్ పి. నాయకుని ప్రకటన

జయపూర్, ఏప్రిల్ 23

తమ పార్టీ వచ్చే జనరల్ ఎన్నికల్లో జనసంఘంతోగాని, స్వతంత్రపార్టీతోగాని ఎన్నికల ఒప్పందంగానీ, సర్దుబాటుగానీ చేసుకోబోవడంలేదని, రాజస్థాన్ ప్రజా సోషలిస్టు పార్టీ చైర్మన్ శ్రీ తోరావర్ మార్‌తోరా యీరోజు పత్రికలవారితో చెప్పారు.

తమపార్టీ 40శాసనసభా స్థానాలకూ, రెండు పార్లమెంటరీ స్థానాలకూ పోటీ చేస్తుందని

కేరళలో 2 లక్షల టీ, రబ్బరుకార్మికులకు 9 శాతం బోనసు

చెల్లించడానికి యజమానుల సమ్మతి: నేడు ప్రారంభం కావలసిన సమ్మె వాయిదా

కొట్టాయం, ఏప్రిల్ 24

కేరళ రాష్ట్రంలో తేయాకు, రబ్బరుతోట కార్మికులందరికీ 1963 బోనస్‌గా మొత్తం ఏడాది జీతభత్యాలలో 9 శాతం చెల్లించడానికి యజమానులు అంగీకరించారు. రేపు ప్రారంభం కావలసిన సమ్మెను దీనిదృష్ట్యా 15 రోజులపాటు వాయిదా వేస్తున్నామని కార్మిక బర్య కార్యావరణసమితి అధ్యక్షులు, కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ పి. బాలచంద్రమీనన్ ప్రకటించారు.

ఇస్లామిక్ రాజ్యాల ఆర్థిక కూటమి

అయూబ్ - ఫైజల్ సంయుక్త ప్రకటనలో సూచన

ఇస్లామాబాద్ (పాకిస్తాన్), ఏప్రిల్ 24

ముస్లిం, అరబ్ దేశాల సంయుక్త ప్రభావం ప్రపంచ సూ వ్యవస్థను లవశ్యం అని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడిక్కడ విడుదల చేసిన ఒక సంయుక్త ప్రకటనలో చెప్పారు.

ఫైజల్-అయూబ్ సంభాషణల అనంతరం తమసంయుక్త ప్రకటన వెలువడింది.

ఇస్లామిక్, అరబ్ దేశాల సంయోగం భవిష్యత్తులో ఐక్యరాజ్యాల అర్థికకూటమి రూపాన్నిచూడా తీసుకోవచ్చు అని వారు తమ సంయుక్త ప్రకటనలో సూచించారు.

పాకిస్తాన్‌లో విడిగ్రామాంతాలను సందర్శించిన అనంతరం ఫైజల్‌రాజు ఈ రోజు స్వదేశం తిరిగి వెళ్ళారు.

అరబ్ - అరబేతర యిస్లామిక్ దేశాల మధ్య సఖ్యత పెంపొందించేటందుకు ఇస్లామిక్ దేశాల మహాసభ యేర్పాటు చేయాలని ఫైజల్ యీ సంప్రతింపుల సందర్భంలో, పాక్ అధ్యక్షునికి సూచించినట్లు తెలుస్తున్నది.

ఇస్లామిక్ కూటమి యేర్పాటు చేయాలని ఫైజల్‌రాజు చేస్తున్న ప్రయత్నాలకు అనేక అరబ్ దేశాలు విముఖతచూపుతున్న విషయం పాఠకులు తెలిసినదే.

బెన్ బెర్కా కేసు

పట్ల ఫ్రెంచి ప్రభుత్వం నిర్లక్ష్యం: 22 ఫ్రెంచి అతివాద సంఘాల నిరసన

పారిస్, ఏప్రిల్ 24

మొరాకన్ ప్రతిపక్ష నాయకుడు బెన్‌బర్కా అపహరణ పుదంతంపట్ల ఫ్రెంచి ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని తీవ్రంగా నిరసిస్తూ ఫ్రాన్స్‌లోని 22 అతివాద సంస్థలు యీరోజు ఒక సంయుక్త ప్రకటన చేశాయి.

ఈ ఉదంతం సందర్భంలో ప్రధానబాధ్యుడైన ఫ్రెంచి హోంమంత్రిమీదగానీ, సెక్యూరిటీశాఖ ఉన్నతాధికారులమీదగానీ ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి శిక్షాచర్యలు తీసుకోకపోవడంపట్ల తీవ్రమైన నిరసన వ్యక్తపరచడమేగాక యీ ప్రకటనలో తెలియజేశారు.

బెన్‌బర్కాను పారిస్ నగరంలో గత అక్టోబర్ మాసంలో దుండగులు ఎత్తుకుపోయారు.

విశాలాంధ్ర

ఒక్క దెబ్బతో రెండు పిట్టల్ని కొట్టే ఎత్తు

ఎన్నికలింకా పది నెలలుండగానే కాంగ్రెసుపార్టీ ఎన్నికల ప్రచారం ప్రారంభమయింది. ఎన్నికల ప్రచారం సాగించడం ఇతర పార్టీలకైతే వ్యయ ప్రయాసంతో కూడిన పని. కాని ఒక్క పైసా వ్యయంచేయకుండా, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కడుపులో చల్ల కదలకుండా ఈ ప్రచారం సాగించే ఉపాయం కాంగ్రెసుపార్టీ కనిపెట్టింది. అది, ప్రతి ప్రభుత్వదైనందిన కార్యక్రమాన్ని ఒక 'ఉత్సవం'గా జరపడం. ఒక భవనానికి శంకుస్థాపనోత్సవం కావచ్చు, ఒక పథకానికి ప్రారంభోత్సవం కావచ్చు. ఇదేదీ లేకుంటే కరువు పరిస్థితుల పరిశీలనోత్సవమైనా కావచ్చు. కరువు బాధితులు కడుపుమాడి చస్తూవుంటే, ఇది ఉత్సవం ఎలా అవుతుందనే సందేహం అక్కడలేదు. అదీ ఒక ఉత్సవంగానేసాగించే గడుసుదనం, కటికతనం కాంగ్రెసు నాయకులకు కలదని శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్యగారల రాయలసీమ పర్యటన వ్యక్తం చేసింది.

ప్రభుత్వ యంత్రాంగ సహాయంతో, ప్రభుత్వ వ్యయంతో సాగుతున్న ప్రతి కార్యక్రమాన్ని కాంగ్రెసు ప్రచార ఉద్యమంగా జరుపుతున్నారు మన మంత్రులు. అధికార కార్యక్రమాల సందర్భంలో జరిగే సభలను మంత్రులు ఇంతబాహాటంగా తమపార్టీరాజకీయ మహాసభలుగా మార్చివేస్తున్నారేమిటని మేము విస్తుపోతూవుండగానే, మంత్రిపదవి అనే అచ్చొచ్చిన వెనుక దాగుకొనడానికి కూడ వీలులేని కాంగ్రెసుఅధ్యక్షుడే అధికారోత్సవాలలో ప్రత్యక్షమయ్యారు. కేవలం ప్రేక్షకమాత్రుడుగా కాదు, పార్టీ ఎన్నికల ప్రచారకుడుగా పాల్గొన్నారు.

పరిగారెడ్డి మున్సిపల్ వాటర్ వర్క్సు దక్షిణ భారతంలో అంతర్రాష్ట్రీయ ప్రాధాన్యంకల అభివృద్ధి పథకమనే విషయం కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీకామరాజ్, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ సంజీవయ్య మొదలగుహేమాహేమీలు ఆ పథక ప్రారంభోత్సవంలో పాల్గొనేవరకు ఎవరికీ తెలియదు. బహుశా, సంజీవరెడ్డి, సంజీవయ్య మహా తగవులతో దీని కంతటి ప్రాధాన్యం వచ్చివుండవచ్చు. ఏది ఏమైనా, సంగారెడ్డిలో ప్రజలను పోగుచేయటానికి ఈ ప్రారంభోత్సవాన్ని వినియోగించుకోవడం, అందులో వీళ్ళంతా పాల్గొనడం జరిగింది. పాల్గొనడం తప్పుకాదు, కాని కాంగ్రెసు అధ్యక్షుడు ఆ సభను తమపార్టీ ఎన్నికల ప్రచార వేదికగా చేయడం పార్లమెంటరీ ప్రజాస్వామ్య సాంప్రదాయాలకు పూర్తిగా విరుద్ధం. ఇది, ప్రభుత్వ యంత్రాంగాన్ని, (స్థానికసంస్థలు ప్రభుత్వ యంత్రాంగంలో భాగమే) పార్టీ ప్రయోజనాలకై దుర్వినియోగం చేయడమే. ప్రజాస్వామ్యవాదులు, ప్రతిపక్షాలు ఈ అక్రమాన్ని ఆరంభంలోనే ఎదుర్కొనకుంటే ఇది ఒక ఆచారమై మొత్తం ప్రభుత్వయంత్రాంగమంతా అధికారపార్టీ ఎన్నికల యంత్రాంగంగామారే ప్రమాదముంది.

ఇక శ్రీ కామరాజ్ ఆ సభలో ఎన్నికల ప్రసంగం సంగతి: "18 సంవత్సరాలలో 18 వేల కోట్ల రూపాయలు ప్రణాళికలపై ఖర్చు పెట్టడం జరిగింది. ఐనా పేద ప్రజలకు నివాస గృహాలు సమకూర్చలేదు. ఈ ధనమంతా ఏమైనట్లు? మీదగ్గరలేదు. నాదగ్గర లేదు. ఒక వర్గానికి చెందిన వారి దగ్గర ఇదంతా కేంద్రీకృతమైంది." అనిఆయన అన్నారు. ఇన్ని రోజులు అభ్యుదయవాద ప్రతిపక్షాలు కాంగ్రెసు ప్రభుత్వంపై చేస్తున్న విమర్శను కాంగ్రెస్ అధ్యక్షుడే ఎన్నికలు దగ్గర పడుతున్న దశలో చేపట్టడం ఆయన నిజాయితీకి ధైర్యానికి దర్పణంగా కొందరు భ్రమించవచ్చు. ఇందులోనే వుంది ఆయనరాజకీయచతురత.

కాంగ్రెస్ విధానాలపట్ల ఇంత లాభపడ్డ ధనాఢ్యవర్గాలు, పాలుతాగి తల్లిరొమ్మునేగుద్దినట్లుగా, కాంగ్రెస్ పైననే దాడిచేయడంతగదని అటు ఆ వర్గాలకూ చెప్పారు. సోషలిజాన్ని కాంగ్రెస్ సంస్థ చేపట్టినందువల్ల ధనాఢ్యవర్గాలు కాంగ్రెస్ పార్టీపై కత్తిగట్టాయనీ, అందువల్ల తమ్ము బలపరచవలసిందిగా పేద ప్రజలకూ విజ్ఞప్తిచేశారు.

ఇది ఒక్కగుండుతో రెండు పిట్టల్ని బుట్టలో వేసుకొనే ఎత్తు. కాంగ్రెస్ ఒక్కటే ధనాఢ్య వర్గాలకు ఏడుగడ. అది ఓడిపోతే మీరు 18 సంవత్సరాలుగా పోగు చేసుకున్న సంపదకు రక్షణ లేదని అటు పెట్టుబడిదారులకు భూస్వాములకు కామరాజ్ హెచ్చరికచేస్తున్నారు. పైకి ఏమి మాట్లాడినా, 18 ఏళ్ల అనుభవం చూడమంటున్నారు.

"జరిగినదేదో జరిగిపోయింది ఇక సంపద నందరికీ సమానంగా పంచిపెట్టే ప్రజాస్వామ్య సోషలిజం రాబోతున్నది" అని ప్రజలకు వాగ్దానం చేస్తున్నారు.

గతం సంగతి ఆలా వుంచుదాం. ఆయన ఎవరిని ఉద్దేశించి సోషలిజం అనే మంత్రం జపిస్తున్నారో ఆ పేద ప్రజల జీవన పరిస్థితులను బాగుచేసే కార్యక్రమ మేదైనా మిగిలివున్న ఈ పదినెలల్లో కాంగ్రెస్ చేపట్టనున్నదా?

నాల్గవ ప్రణాళికలో భాగమైన ఏకవర్షప్రణాళిక ప్రకటించబడ్డది. ఈ ఏడు కేంద్ర, రాష్ట్రాల బడ్జెట్లు వెలువడ్డాయి. 18 సంవత్సరాలుగా కాంగ్రెస్ అనుసరిస్తున్న మార్గాన్ని కాదనేచర్య వీటిలో ఒక్కటైనా వుందా?

ధరలు, కరువుభత్యం, జీతాలు, బోనస్ మొదలగు సమస్యలపై ప్రభుత్వ విధానంలో మార్పేమైనా వచ్చిందా? దేన్ని చూచి కాంగ్రెస్ పార్టీ గతంతో తెగతెంపులు చేసుకొన్నదని ప్రజలు అనుకోవాలి? పైగా ఆ విధానాన్ని తుపాకులతో అమలు జరపనున్నారని బెంగాల్, కేరళ, బీహార్ ఘటనలు స్పష్టం చేస్తున్నాయి.

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కొనడానికై ప్రజలు అధికాధికంగా ముందుకు వస్తున్న విషయం గ్రహించి శ్రీ కామరాజ్ "ప్రజలలో ఇప్పుడు చైతన్యం పెల్లుబుకుతున్నది. పూర్వంవలె ప్రజలను మోసం చేయడం ఎవరికీ సాధ్యం కాదు" అని ప్రజలను పొగిడారు.

నిజమే, గతసూభవాన్ని ధనాఢ్యులకు, వాగ్దానాలను ప్రజలకు చూపి, ఉభయులను ఆకట్టుకొనే శ్రీ కామరాజ్ మోసాన్నిగూడా ప్రజలు గ్రహించే స్థితిలో వున్నారనే మా విశ్వాసం.

బెర్లిన్ గోడపట్ల కాల్పులు

పశ్చిమ బెర్లిన్, ఏప్రిల్ 23

బెర్లిన్ గోడపట్ల గతరాత్రి కూడ్పు. పశ్చిమ జర్మనీ సరిహద్దు గార్డులు కాల్పులు జరుపుతున్నారు. అయితే యెవ్వరూ గాయపడలేదు. కంచె దాటదల్చిన పశ్చిమ జర్మనీ సరిహద్దు గార్డులను తూర్పు జర్మనీ గార్డులు కాల్చారు.

వాస్తవికత లోపించిన నిర్ణయాలు

ముఖ్య మంత్రుల ఆహార మంత్రుల సమావేశ ఫలితాల సమీక్ష

ఈ నెల 8,9 తేదీలలో ఢిల్లీలో ముఖ్య మంత్రులు, ఆహార వ్యవసాయ మంత్రుల సమావేశం జరిగింది. ఆహార ధాన్యాల నేరకరణ, పంపకం. ఆహార మండలాలు, 1966-67 ఆహారోత్పత్తి పథకాలను గురించి ఈ సమావేశంలో చర్చించారు. ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మాట్లాడుతూ రానున్న కొద్ది సంవత్సరాలలో ఆహార స్వయంపోషకత్వం సాధించడం అత్యావశ్యకమనీ అలా సాధించని నాడు గొప్ప దేశమనిపించుకోవడానికే గాక స్వతంత్ర దేశమని నిరూపించుకోడానికి మనం అనర్హులమని ఉద్బోధించారు. కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సూతన వంగడాలను విస్తృత ప్రాంతాల్లో ప్రవేశపెట్టాననీ, రసాయనిక ఎరువులు, వ్యవసాయ పరికరాలు ఎక్కువగా సప్లయి చేయాలనీ, సస్యసంరక్షణ చర్యలను అధికం చేయాలనీ, ఇలాచేస్తే వచ్చే ఏడాది 95 మిలియన్ టన్నుల ధాన్యాలను ఉత్పత్తి చేయడమే గాక, మూడేళ్ళలోనే దేశం స్వయంపోషకత్వం అవుతుందనీ అరచేతిలో స్వర్గాన్ని చూపించారు. దేశ స్వయం సమృద్ధికి తన 'నూతన వ్యవసాయ వ్యూహం' ఒకటేమార్గమనీతారకమంత్రులా జపించాడు. ముఖ్యమంత్రుల ఉపన్యాసాలుకూడ ఇదేబాణీలో సాగినాయి. తన రాష్ట్రానికి కావలసిన రసాయనికి ఎరువులు సప్లయిచేస్తే ఆహారధాన్యాలు కోట్లాదిగా ఒక ముఖ్యమంత్రి అంటే, తన రాష్ట్రానికి నూతన వంగడాలను ఎక్కువగా సప్లయిచేస్తే అధికాహారోత్పత్తి ఇప్పే జరిగిపోతుందని మరొక ముఖ్యమంత్రి అన్నారు. అధిక ఎరువులు, నూతన వంగడాలు కావాలనీ ఒకరొకరు మరొకరు పోటీ పడ్డారు. ముఖ్యమంత్రుల ఉపన్యాసాలను విన్న ఆహారమంత్రి నూతనోత్సాహంతో ఓలలాడుతూ దేశం మూడేళ్ళలోనే ఆహారస్వయం సమృద్ధి సాధిస్తుందని ప్రకటించేశారు.

వాస్తవిక దృష్టి శూన్యం

సమావేశ ఉపన్యాసాలుచూచినా, కేంద్ర ఆహారమంత్రి ప్రకటనలు చూచినా, తీసుకున్న నిర్ణయాలను చూచినా, ఈ సమావేశంలో వాస్తవిక దృష్టి లోపించిందనీ స్పష్టమవుతోంది. ఆహార సంక్షోభానికి, మూలమైన కారణాలలోకి ప్రధాన మంత్రి కాని ఇతరులు కానీ వెళ్ళలేదు. ప్రభుత్వ వ్యవసాయ విధానాలు ఎందుకు విఫలమయ్యాయో, ఆహార స్వయంపోషకత్వ నినాదం, ఎందుకు మావులుగానే ఎండుకు వుండి పోయిందో ఈ సమావేశం ఆలోచించిన పాపాన పోలేదు. మూడవ ప్రణాళిక ఆహార ఉత్పత్తి లక్ష్యం నెరవేరక పోవడానికి గత ఏడాది ప్రకృతి వైపరీత్యమే కారణం కాదనీ, కాలం సజావుగావున్న ప్రణాళిక లక్ష్యాలు నెరవేరేవి కావనీ స్పష్టమైందే గదా? అయినా ఈ కారణాలనుకూడ వారు ఆలోచించలేదు. ఈ విషయాలను వేటినీ పరిశీలించకుండా సమగ్రపరిష్కారానికి నూతన వ్యవసాయ వ్యూహం అనే గోసాయి చిట్కాను చూపిస్తున్నారు. అన్ని జబ్బులకు ఇదే నూతన సంజీవ అని దేశాన్ని నమ్మించజూస్తున్నారు.

సమావేశ నిర్ణయాలు

1. 1966-67 లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 95 నుంచి 97 మిలియన్ల స్థాయి చేరుకోవాలి.

2. ఎక్కువ రాబడినిచ్చే గోధుమ, వరి, జొన్న, మొక్కజొన్న రకాలను 60 లక్షల యకరాలకువిస్తరించాలి.

3. 10 లక్షల టన్నుల (నత్రజని రూపంలో) రసాయనిక ఎరువులు, స్వల్పకాల అప్పులక్రింద రైతులకు 450 కోట్ల రూపాయల పరపతి సప్లయి చేయబడతాయి.

4. సహకారోద్యమం అంతటలేనిదే రాష్ట్రాలలో రైతాంగానికి పరపతి అందించడానికిగాను సహకార సంఘాలు కృషికి తోడుగా ప్రభుత్వం వ్యవసాయ పరపతి కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తుంది.

5. ప్రతి రాష్ట్రంలోనూ 5 వేల యకరాలనుండి 10 వేల యకరాల విస్తీర్ణంగల పెద్ద విత్తనాల క్షేత్రాన్ని ఏర్పాటు చేయాలి. సోవియట్ యూనియన్ యిచ్చే వ్యవసాయ యంత్రాలను ఈ క్షేత్రాలకు సప్లయిచేస్తారు. ఈ పెద్ద తరహా విత్తనాల క్షేత్రాలకు తోడు రాష్ట్ర ప్రభుత్వాలు 500 యకరాలు అంతకు పైబడిన విస్తీర్ణంగల విత్తనాల క్షేత్రాలను పెడతాయి.

6. ధాన్యసేకరణ బాధ్యతను అన్ని రాష్ట్రాలలోనూ ప్రభుత్వ ఆహార సంస్థకు అప్పగించాలి. ఉత్పత్తిదారుకు గిట్టుబాటైన ధర అందచేయాలి. ఇందుకుగాను రెండు రకాల ధరలను ప్రకటించాలని సమావేశం నిర్ణయించింది. విత్తనాలు, లేదా నాట్లు కాలానికిముందే ప్రభుత్వం హామీ యిచ్చే కనిష్ఠ ధరలను ప్రకటించాలి, పంటవచ్చే ముందుగా ధాన్యసేకరణకుగాను వేరే ధరలను ప్రకటించాలి.

వ్యవసాయ, సహకార, సమాజ వికాస శాఖలను మూడింటిని ఒకేశాఖగా కలిపివేయాలన్న కేంద్ర ప్రతిపాదనను ముఖ్యమంత్రులు అంగీకరించలేదు.

ఘాసంస్కరణల ప్రస క్తేలేదు

కవులుదార్ల రక్షణ, గరిష్ఠ పరిమితి చట్టాలు, భూమి పంపకం సమస్య మొదలగు భూ సంస్కరణల విషయమే చర్చకు రాలేదు. వ్యవసాయాభివృద్ధికి సమగ్ర భూ సంస్కరణలు అవసరమని ఒక్కరూ చెప్పలేదు. అసలు దీని పూర్వ ఎత్తిసవాదేలేదు. సమగ్ర భూ సంస్కరణలు లేకుండా సత్వర వ్యవసాయాభివృద్ధి ఎలా సాధ్యం? సామాజిక న్యాయం విషయం కాంగ్రెసు నాయకులేమంటారు?

క్రొత్తగా స్థాపించే ఎరువుల ఫ్యాక్టరీల విషయంలో చోటేయ, విదేశీయ, ప్రయివేటు పెట్టుబడిదారులకు ప్రభుత్వం కలిగించిన సదుపాయాలు జనదేశ ప్రయోజనాలకు వ్యతిరేకమనే దేశంలో ఎంతో ఆందోళన జరుగుతోంది. అనేకమంది కాంగ్రెసువాదులు సయితం తమ వ్యతిరేకతను స్పష్టపరిచారు. అయినా ముఖ్యమంత్రులు ఈ ఆందోళనను పెడచెవిని పెట్టి, ప్రభుత్వ ఎరువుల విధానాన్ని సమర్థించడం అత్యాశ్చర్యకరం. మహారాష్ట్ర ముఖ్యమంత్రి మరొకటుగు ముందుకు వేసి ఏమైనాసరే ఈ విషయంలో గట్టిగా నిలబడవలసిందిగా సుబ్రహ్మణ్యాం పీపు తట్టారు.

ఈ నిర్ణయాలు వాస్తవిక దృష్టిలో చేయబడ్డాయనీ, కొన్ని బూర్జువాపత్రికలు సంపాదకీయాలు వ్రాశాయి. అంధ్రపత్రిక భూ సంస్కరణంపూనే ఈ సమావేశంలో రానందుకు తన సంతోషాన్ని ప్రకటించింది. భూసంస్కరణల చట్టాలవల్లనే ఇంతవరకు పుత్తి పెరగలేదని వ్రాసింది. 4 వ ప్రణాళిక చిత్తరోజూడ భూ సంస్కరణల ప్రస్తావన అంతగాదాక, నూతనవ్యవసాయ వ్యూహాన్ని గురించే ఎక్కువగా వ్రాసినందుకు తన సంతృప్తిని వెలిబుచ్చింది.

కాని ఈ సందర్భంలో దేశాభివృద్ధిని, స్వతంత్ర స్వయం సమృద్ధిని కోరే వారంతా ఆలోచించవలసిన కొన్ని ముఖ్య విషయాలున్నాయి. ఆహారమంత్రి మొదలగు వాడు లేవగోడుతున్న 'నూతన వ్యవసాయ వ్యూహం' దురూరంలో కొట్టుమిట్టాడుతూ ఈ విషయాలను లోతుగా పరిశీలించడం అవసరం.

కొన్ని కఠోర సత్యాలు

గత మూడు ప్రణాళికల కాలంలోనూ సాలుసరి వ్యవసాయాభివృద్ధి రేటు నూటికి మూడువంతులకు మించలేదు. ఆహార ధాన్యాల ఉత్పత్తి సాలుసరి అభివృద్ధి రేటు నూటికి 2.8 వంతులే. అయినప్పటికి నాల్గవ ప్రణాళికలో సగటు అభివృద్ధి రేటు సాలుసరి నూటికి 6వంతులు లేదా అంతకంటెఎక్కువ ఎలా సాధ్యమవుతుంది? దానికి కేంద్ర వ్యవసాయమంత్రి చూపుతున్న మార్గ మొక్కటే. ఎక్కువ రాబడి నిచ్చే నూతన వంగడాలు, అధిక రసాయనిక ఎరువులు, సస్యసంరక్షక దర్యలలో అశించిన వ్యవసాయాభివృద్ధి రేటు, పుత్తి లక్ష్యాలు సాధించవచ్చునని ఆయన వాదన. గత ప్రణాళికలలో సాధించిన సాలుసరి అభివృద్ధి రేటులో సగం కొత్త భూములను సాగులోకి తీసుకరావడం ద్వారానూ, సగము అభివృద్ధి ఎకరంలో పంట రాబడి పెరగడం ద్వారానూ, సాధ్యమయినవని ప్రణాళికా సంఘం ప్రకటిస్తోంది. ఇప్పుడు అదనంగా సాగులోకి వచ్చే విస్తీర్ణం లేనప్పుడు ఇప్పుడు ఆశించే సాలుసరి అభివృద్ధి రేటు అంతా దుంపలో రాబడిని పెంచడం ద్వారానే జరగాలని కూడ అంటున్నారు. అంటే గత మూడు ప్రణాళికల కాలంలో కంటే యు 1 కి రాబడిని 4 రెట్లు పెరిగితేగాని, ఆశించిన అభివృద్ధి రేటుగాని, ఉత్పత్తి లక్ష్యంగాని, నెరవేరడం మరి సరళం కాదు. అంటే, సగటున 4 రెట్లు పెరగడం సాధ్యమేనా?

అప్పులు ఎవరికి ముంచుతున్నాయి?

ఈనాడు ప్రభుత్వం యిచ్చే అభివృద్ధి పథకాలు, సహకార సంఘాలు, యిచ్చే అప్పులు, గ్రామీణ ప్రాంతాలలోని భూస్వాములకు, ధనిక రైతాంగానికే అందుతున్నాయని, నిజంగా ఈ అప్పులు అవసరమైన సామాన్య రైతాంగానికి అందటంలేదని అనేక ప్రభుత్వ నివేదికలు తెలియజేస్తున్నాయి. అనేక ప్రదేశాలలో ధనికులు, వడ్డీ రక్షణ. సర్కారు గరిష్ఠ పరిమితి చట్టాలుమొద వ్యాపారస్తులు సహకార సంఘాలను తమ లగు సమగ్రసంస్కరణలు తీసుకురావాలి.

అప్పిలైట్ ట్రిబ్యునల్ కృషికి అభివందనలు

రజతోత్సవసభలో న్యాయ శాఖ మంత్రి ప్రసంగం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

అదాయపు పన్ను అప్పిలైట్ ట్రిబ్యునల్ ప్రారంభించినది మొదలు చేసిన కృషికి నేడు న్యాయశాఖ మంత్రి శ్రీ జి. ఇ. పాటక్ అభివందన లర్పించారు. ఆ ట్రిబ్యునల్‌ను రద్దు చేయడం ఇటు ప్రభుత్వానికిగాని, అటు పన్ను చెల్లించేవారికిగాని లాభకరం కాదన్నారు.

గతంలో కొందరు దానిని రద్దుచేయాలనే అన్నారు. నేను వారు అమాయకులనుకున్నాను. ఒక సంస్థ పని మనకనవసరమనిపిస్తే దానిని చక్కదిద్దవలిగాని దానిని రద్దుచేయ మనరాదన్నారు.

అప్పిలైట్ ట్రిబ్యునల్ రజతోత్సవ సభలకు అధ్యక్షతవహిస్తూ హైకోర్టులకుమాత్రం నేను పనిభారం ఎక్కువయి, కేసులు బకాయి పడకూడదా అన్నారు. "దానికేతగ్గేకేసులుహద్దు పెట్టకపోతే వాటిపనిదాన్ని ఇంకా ఎక్కువ ఎందుచేయాలి. అప్పిలైట్ ట్రిబ్యునల్‌కు విశేషమయిన నెమ్ము కావలసి వుండడమే కాదు, ఒక ప్రత్యేకవిధమయిన నేర్పుకావాలి. హైకోర్టులు ఈ పనిని నిర్వహించలేవు"— అన్నారు.

అంతకు పూర్వం చీఫ్ జస్టిస్ శ్రీ ఎ. కె. సర్కార్ తమ ప్రారంభోపన్యాసంలో ట్రిబ్యునల్ కొనసాగింపు గురించి కొంత విన్నాణి ప్రాయం ఇటీవల కనిపించినదన్నారు. ఈ విషయాన్ని తడిమేడు.

శ్రీ సర్కార్ తమ పుపన్యాసంలో యిల్లా అన్నారు:

"నేను మార్పు పొద్దనేవాడిని కాను. మొట్టమొదట్లో ఒక విషయం అవసరమనుకాదా యనేది తెల్సుకోవాలి. అది తెల్సుకొనే టందుకు ప్రస్తుత పరిస్థితుల కూలంకష పరిశీలన జరగాలి.

అప్పుడు మార్పు అవసరమనిపించిందా, వెయ్యాలి. దానికి ట్రిబ్యునల్ సభ్యులే అనందిస్తారు. కాని ట్రిబ్యునల్ పనిలో మార్పు అవసరమని అనుకోవడంలేదు.

"ట్రిబ్యునల్ సభ్యులకిస్తున్న ప్రతిఫలం తగినంతగా వున్నదేమో ప్రభుత్వమే ఆలోచించాలి. అ అ లోచన అవసరం లేదనే నను కోవడంలేదు."

శ్రీ సర్కార్ అభిప్రాయంలో ఏకీభవిస్తూ న్యాయశాఖామంత్రి యిల్లా అన్నారు:

"తగినంత గ్రాహ్యయమూ, అవసరమైన సౌకర్యాలూ ఇవ్వకుండా ఈ గురుతరమైన బాధ్యతను ఎవరైనా నిర్వహించగలరను కోవడం తెలివితక్కువ.

"అటువంటి స్థితిలో వారు సమర్థవంతంగా పనిచెయ్యలేరు. సామాన్యరూపంలో చెప్పాలంటే, ప్రభుత్వానికీ - పౌరులకూ, పౌరులకూ-పౌరులకూ మధ్య, గల తగాదాలను పరిష్కరించే కనిష్ఠ కర్తవ్యాన్ని నిర్వహించేవారికి తగు వసతులు కలిగించడం అవసరం." అన్నారు.

పద్నాలుగేళ్ళలో ఆరింతలయిన రెవెన్యూపద్దు ఖర్చు

పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ అధ్యక్షుల సభలో చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

రక్షణ కార్యకలాపాలకై కంపరి గాడిపలనూ, గుర్రాలనూ ఎగుమతి చేయడానికి సంబంధించిన కొన్ని పథకాలనూ, ఎడేవ ఉప్పందాలనూ గురించి సవివరంగా పరిశీలన జరపడానికై లోక్‌సభ పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ (సి. ఏ. సి.) కొన్ని ఉప సంఘాలను నియమించింది.

పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ ఛైర్మన్ శ్రీ ఆర్. అర్. మొరార్కా ఈ నిర్ణయాన్ని ప్రకటిస్తూ చాలా అసంబద్ధాలు జరిగిపోయినట్లు లోపినప్పుడు పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ ఈ మాదిరి ఉపసంఘాలను నియమిస్తూ దన్నారు.

పబ్లిక్ అక్కౌంట్సు కమిటీల అధ్యక్షుల సభలో ప్రసంగిస్తూ శ్రీమొరార్కా పన్నిమొక్కదాధ్యతలు ప్రభుత్వ వ్యయం పెరుగుదలవలన చాలా ఎక్కువ కావడమేగాక రక్షణఅభివృద్ధి పనులయిన పరిశ్రమలు ఈ విధంగా స్వయం పరిపూర్ణత సాధించడంలో చెప్పదగినంత విజయాన్ని సాధించాయి.

భారతదేశంలోని పరిశ్రమంవారు, విదేశాలలోని వారితో జతఅయి అ దేశాలలో పరిశ్రమలు స్థాపించడానికీ, వారికి సాంకేతిక పరిజ్ఞానం అందించడానికీ ఏర్పాట్లు జరగడంతో భారత పరిశ్రమల సాంకేతికాభివృద్ధి శాఖ విశేష సహాయం చేసింది.

రక్షణశాఖ అవసరాలనూ, ఇతర ప్రధాన వస్తువులనూ సరఫరా చేయగలుగునట్లుగా ప్రైవేట్ రంగంలోని పారిశ్రామిక వసతులు రూపొందించబడినాయని ఆ రిపోర్టు తెలుపుతూంది.

"ఆర్డినెన్సుఫ్యాక్టరీలలో పని బాగా హెచ్చుపడంవలన ఇంతవరకు వానిలో తయారవుతున్న అనేకవస్తువులను ప్రైవేటు రంగ పరిశ్రమలలోఉత్పత్తిచేయడం అవసరమయింది. సాంకేతికాభివృద్ధి శాఖ డైరెక్టర్ జనరలు, సరఫరా శాఖ డైరెక్టర్ జనరలు, రక్షణ శాఖోద్యోగులు సన్నిహితంగా వుండి అలోచించడంవలన పారిశ్రామికరంగంనుంచి రక్షణోత్పత్తులు అధికంగానే లభ్యం కాగలిగాయి" అని ఆ నివేదిక తెలిపింది.

35 కోట్ల విదేశీ ద్రవ్యం పొదుపు

పారిశ్రామికావసరాల దిగుమతుల తగ్గింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

1965 - 66 సంవత్సరాల సరఫరాలు - సాంకేతిక శాఖ నివేదికలో ఈ ఏడాది పరిశ్రమల కవసరమయిన దిగుమతుల తగ్గింపు ద్వారా 35 కోట్ల రూపాయలు విదేశీ ద్రవ్యం పొదుపు అయిందని తెలుపబడింది.

అర్థికశాఖ, (సి.ఎస్.ఐ.ఆర్.) విజ్ఞాన, పారిశ్రామికాభివృద్ధి సంస్థ, సాంకేతికాభివృద్ధి సంస్థల ప్రతినిధులు సమావేశమయి పర్యాంచి ఈ ప్రత్యేక కృషి జరిపారు.

అనేక వస్తువులలో కొద్దికొద్ది మార్పులు చేయడం ద్వారా దిగుమతి చేసుకొంటున్న వస్తువులను ప్రత్యామ్నాయంగా పుపయోగపడగలవని తెలిసింది. కృత్రిమ రబ్బరు, రయాన్, నైలాన్ దారాలు, సోడియం సల్ఫేట్, రేడియోసీసస్లు, ఇంజన్లో వాడే లిబ్రికేటింగ్ మొదలయిన పరిశ్రమలు ఈ విధంగా స్వయం పరిపూర్ణత సాధించడంలో చెప్పదగినంత విజయాన్ని సాధించాయి.

భారతదేశంలోని పరిశ్రమంవారు, విదేశాలలోని వారితో జతఅయి అ దేశాలలో పరిశ్రమలు స్థాపించడానికీ, వారికి పారిశ్రామిక పరిజ్ఞానం అందించడానికీ ఏర్పాట్లు జరగడంతో భారత పరిశ్రమల సాంకేతికాభివృద్ధి శాఖ విశేష సహాయం చేసింది.

రక్షణశాఖ అవసరాలనూ, ఇతర ప్రధాన వస్తువులనూ సరఫరా చేయగలుగునట్లుగా ప్రైవేట్ రంగంలోని పారిశ్రామిక వసతులు రూపొందించబడినాయని ఆ రిపోర్టు తెలుపుతూంది.

"ఆర్డినెన్సుఫ్యాక్టరీలలో పని బాగా హెచ్చుపడంవలన ఇంతవరకు వానిలో తయారవుతున్న అనేకవస్తువులను ప్రైవేటు రంగ పరిశ్రమలలోఉత్పత్తిచేయడం అవసరమయింది. సాంకేతికాభివృద్ధి శాఖ డైరెక్టర్ జనరలు, సరఫరా శాఖ డైరెక్టర్ జనరలు, రక్షణ శాఖోద్యోగులు సన్నిహితంగా వుండి అలోచించడంవలన పారిశ్రామికరంగంనుంచి రక్షణోత్పత్తులు అధికంగానే లభ్యం కాగలిగాయి" అని ఆ నివేదిక తెలిపింది.

వచ్చే ఏడు అదనంగా నూనె శుద్ధి కార్యక్రమం

శ్రీటి.వి.అలగేసన్ ఆశాభావం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

ఈ సంవత్సరం చివరలో 45 లక్షల టన్నుల అదనపు నూనె శుద్ధి చేయగలమనీ, తద్వారా యెక్కువ నూనె ఉత్పత్తులను సరఫరా చేసేందుకు వీలుకలుగుతుందని కేంద్ర పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ టి. వి. అలగేసన్ నేడిక్కడ తన్నారు.

నూనె సలహాకమిటీ అరవ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ అలగేసన్, గత సంవత్సరం మొత్తం 1 కోటీ 21 లక్షల నూనె వినియోగింపబడిందని. యిది చతుర్థ ప్రణాళికాంతానికి 2.2 లేక 2. 3 కోట్ల టన్నులవరకు పుంకగలదని అన్నారు.

చతుర్థ ప్రణాళికలో మరి మూడు నూనె శుద్ధి కర్మాగారాలు నెలకొల్పాలని అంచనా వేస్తున్నామని ఆయన అన్నారు. ఒకటి మద్రాసులోనూ, ఇంకొకటి హల్దియాలోనూ, ఇంకొకటి భారత వాయువ్య ప్రాంతంలో తగిన చోటనూ నిర్మింపగలమని ఆయన అన్నారు. కిరోసిన్, ఇంధనం లాంటి విషయాలలో కొంత కొరతవున్నా, చతుర్థప్రణాళికాంతానికి నూనె ఉత్పత్తులలో యెక్కువ భాగం స్వయం సమృద్ధి సాధించగలమని ఆయన అన్నారు.

1965 సంవత్సరంలో మన దేశంలో 30 లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి జరిగిందని ఆయన అన్నారు.

మన దేశంలోవున్న ప్రయివేటు నూనె కంపెనీలు తమ నిల్వలను అమ్ము కొంటూ స్వదేశంలో నూనె ఉత్పత్తికి అన్వేషణలను చేయకపోవడంవల్ల ఆయన తన వివారాన్ని వెలిబుచ్చారు.

లఘుపరిశ్రమలకుకొత్తసౌకర్యం

ప్రభుత్వ శాఖలు ఖరీదుచేసే సరుకులకు ముందుగానే డబ్బు చెల్లింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

మన దేశంలో లఘుపరిశ్రమలు ప్రభుత్వ శాఖలు, రైల్వేలకు సాలీనా 185 కోట్ల రూపాయలు విలువచేసే సరకులను సరఫరా చేస్తున్నాయి.

ప్రభుత్వ కాంట్రాక్టులు లఘు పరిశ్రమలకు లభింపజేయడంతో జాతీయ సంఘ పరిశ్రమల, కార్పొరేషన్ ప్రముఖపాత్ర వహించింది.

లఘు పరిశ్రమలనుంచి ప్రభుత్వశాఖలు ఖరీదు చేసే సరుకులు ప్రస్తుతం 72 వరకు వున్నాయి.

లఘు పరిశ్రమలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆర్థిక చిక్కులను తొలగించడానికి వీలుగా, ప్రభుత్వశాఖలు శ్రద్ధగా యిచ్చే సరుకులకు అవసరమైన చెల్లింపులన్నింటా ముందుగానే లఘు పరిశ్రమలకు చెల్లించే కొత్త పద్ధతి, యిప్పుడు అమలు జరుపబోతున్నారు.

ఒరిస్సా కరువు ప్రాంతాలలో ప్రధాని పర్యటన

భువనేశ్వర్, ఏప్రిల్ 23

ఒరిస్సాలో కరువుపాత ప్రాంతాలు కొన్నింటిని వచ్చేనెల ప్రధాని స్వయంగా పర్యటిస్తారని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సదాశివ త్రిపాఠి నేడిక్కడ పత్రికలవారితో అన్నారు. ముఖ్యమంత్రులుజరిపేసమావేశానికి హాజరయి శ్రీ త్రిపాఠీ నేడిక్కడ ఢిల్లీ నుండి వచ్చారు. ప్రధాని - మే 13, 14, తేదీలలో గానీ, మే చివరిలోగాని పర్యటిస్తారని ఆయన అన్నారు.

ప్ర. సో. పార్టీ ఎన్నికల ఆర్భాటం

ప్రతిపక్షాలతో సీట్లు బేరానికే

న్యూఢిల్లీ: ఏప్రిల్ 24

వచ్చే ఎన్నికల్లో దేశం మొత్తంమీద ప్రజాసోషలి

నీటిఎద్దడివలనదెబ్బతిన్న దాళ్వా ప్రాంతాలకు రెమిషన్ యివ్వాలి

పశ్చిమగోదావరిజిల్లా రైతుసంఘ కార్యవర్గ సమావేశ తీర్మానాలు

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 20

గోదావరిలో లభ్యమయ్యే నీరు ఎంత? అనే అంచనాలతో నిమిత్తం లేకుండా "ఎర్లీప్లాంటేషన్" పేరుతోను, అదనపు దాళ్వా పేరుతోను ప్రభుత్వం రెండవ పంటను విస్తారంగా అనుమతి యివ్వడం వలన నీరు అందక సస్యం దెబ్బతిన్నదనీ ఇటువంటి ప్రాంతాలకు రెమిషన్ యివ్వాలనీ, రుణాల వసూళ్లు వాయిదా వేయాలనీ పశ్చిమ గోదావరి జిల్లా రైతుసంఘ కార్యవర్గం తీర్మానించింది.

ఈ నెల 17 వ తేదీన పట్టణ గోదావరి జిల్లా రైతు సంఘ కార్య నిర్వాహకవర్గ సమావేశం తాడేపల్లిగూడెంలో జిల్లా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ యిందుమతి సుబ్బరాజుగారి అధ్యక్షతను జరిగింది. ఈ దిగువ సమస్యలపై చర్చించి, తీర్మానాలుచేసి అందోళన చేయుటకు సమావేశం వారు నిర్ణయించారు.

డెల్టా ప్రాంతంలో రెండవ పంటను గోదావరిలోని నీటి ప్రమాణాన్నిబట్టిగాక, ముందు కురిసే వర్షాలు వలన నీరు సమృద్ధి చేయవచ్చునని, ప్రకృతిమీద ఆధారపడి, ఎర్లీప్లాంటేషన్ పేరుతోను, అదనపు దాళ్వా పేరుతోను, ఎమ్. ఎల్. ఏ. లు, తదితరుల వత్తిడివలితంగాను అదనపు దాళ్వా సాగుకి పర్మిషన్‌యివ్వడం జరిగింది. నీరు అందక వేల కొలది యకరములలో పరి సస్యం దెబ్బ తింది. ఈ విధంగా నీటి యెద్దడి వలన దెబ్బతిన్న యేరియాకు ప్రభుత్వం పూర్తి రెమిషన్ యివ్వాలి. సాగైటీలకు రైతాంగం చెల్లింపవలసిన రుణములు వసూలుచేయడం యీ సంవత్సరమునకు వాయిదా వెయ్యాలి, అభివోత్పత్తి పేరుతోగాని, ఎర్లీప్లాంటేషన్ పేరుతోగాని, వచ్చే సంవత్సరం, నీటి సరఫరా అవకాశం మించిఅదనపుదాళ్వాసాగుకుఒక్కఎకరంకూడా అనుమతి యివ్వరాదు. రెమిషన్ యేరియా యీ సంవత్సరం ఎంత విపరీతముగా నష్టపోయినదో ప్రభుత్వం గుర్తుపెట్టుకొని తీసుకుని వ్యవహరించాలి."

బ్రాంచి కాల్వల మరమ్మతులు

బ్రాంచి కాల్వలు పూడిపోయి మెరకపేరినవాటిని త్రవ్వడానికి పి. డబ్లు. డి. వారు ధనం మంజూరుచేసి మూడు నాల్గు సంవత్సరాలు అయినా(డి. కాపరం చానల్‌కు 22½ శాతం రూపాయలు శాంక్షన్ చేయబడినది.) రెండిట్టు దాటుకాదనే కారణంలో కంట్రాక్టర్లు యెవ్వరు రావడంలేదు. అనుభవం యింత స్పష్టంగా యున్నప్పుడు వెంటనే ప్రభుత్వం పూరాన అంచనాలను, రేట్లను సవరించాలి. ఈనాడున్న ధరవరలు కూలిరేటుకు అనుగుణ్యమైన విధంగా రేట్లు ఎస్టిమేషన్ తయారుచేసి వెంటనే మే మాసంలో జరుగుగా యీ కాల్వలు త్రవ్వే యేర్పాటు చేయుండాలి.

గత సంవత్సరం ప్రథమ పంటకే భీమవరం నర్సాపురం తాలూకాలలో అనావృష్టి వలన కొంతభూమి సాగుకాకుండా మిగిలిపోయినప్పుడు దాళ్వాపంటకు అదనపుసాగుకు పి. డబ్లు. డి. అధికారులు అడుగుతే యివ్వడాన్ని గర్హిస్తున్నామని సమావేశం వారు మరో తీర్మానం చేశారు.

ఇంజన్లకు ఆయిల్ కొరత

దాళ్వా పూడులకు, రోట పూడులకు నీటి యెద్దడివలన, నీరు తోడు కోవడానికి యింజన్లకు, సరసమైన రేటుకి ఆయిల్ దొరకడం రైతాంగానికి దుర్లభమై పోయినది. పీపా ప్రారంభయిలు రు. 130.00 లకు వర్తకులు అమ్ముకూ, చిల్లు 85.00 రూపాయలకు యిస్తున్నారు. యేయే విధంగా నష్టం రాకపోవాలనే ఆదుర్దాలో రైతాంగం యీ హెచ్చు రేటుకి కొనుక్కోవలసి వస్తూంది. ఇటువంటి హెచ్చురేటుకి అమ్మేవారిని చేరకట్టి చట్ట క్రింద అక్కౌంటు చేయాలనీ. అధికోత్పత్తి యీ రోజున జాతీయ నినాదంగా యున్నప్పుడు ప్రభుత్వం తక్షణమే సత్వరమ రేటుకి ఆయిల్ అమ్మించే యేర్పాటు చేయించాలనీ కోరుతూ రైతాంగమును అడుకోవాలని కోరారు.

గోదావరి బ్యారేజ్

గోదావరి అనకట్ట క్రింద సాగయ్యే ఆయకట్టు భూమి ప్రథమ రెండవ పంటలకు అనలు విస్తీర్ణం కంటె ఎంతో పెరిగినా, దాని కనుగుణ్యమైన కాల్వల నిర్మాణం జరగలేదు. ఆనకట్ట ప్రమాదంలో యున్నది. బారేజీ నిర్మాణం వెంటనే సాగించవలసిందా ప్రభుత్వం దంటిసారులు చెబుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో గోదావరి బ్యారేజి తక్షణమే నిర్మాణం చేయాలని, యందు కనుగుణ్యమైన చర్యలు తీసుకోవాలని, తీవ్రాందోళన చేయుటకు ఉభయగోదావరి జిల్లారైతుసంఘాల సంయుక్త సమావేశం జరిపే యత్నం చేయాలని సమావేశం వారు మరో తీర్మానం చేశారు.

నాటుపుగూడు రైతులపై చిన్నాయగూడెం, యర్నగూడెం వగైరా గ్రామాలలో అనంతపల్లి కేంద్రంలో 1961-62, 62-63, 63-64 సంవత్సరం పంట అంచనాను తగ్గినవని. లంచనాను తగ్గినందువల్ల పట్టి 1 కి రు 450 లు దాన్నున పన్ను విధించి ఆ పన్ను కొరకు రైతులకు డిమాండు నోటీసులు యిచ్చి సెంట్రల్ ఎక్సైజ్ డిపార్టుమెంటు వారు జప్తులు చేస్తున్నారు. ఈ విధంగా పంటని పడటము, గలించిన సంవత్సరాల పంటకు పూర్తిగా వాతావరణం మీద ఆధారపడి, ఎమువులు సరఫరా సరిగాలేక, సస్యం తెగుళ్ళు గురియై పంట దిగుబడి తగ్గిపోయి నష్టపోయిన రైతులపై యీ పన్ను విధించడం అన్యాయం. వెంటనే యీ పన్నును సెంట్రల్ ఎక్సైజ్ డిపార్టు మెంటువారు తగ్గించి, డిమాండు నోటీసులు రద్దు చేయించవలసినదిగాను, యిక ముందు యీ విధమైన నోటీసులు రాకుండా ఉండే విధంగా సెంట్రల్ ఎక్సైజ్ రూల్ 37 (ఎ) ను సవరించాలని కేంద్ర ప్రభుత్వమును కోరుతూ మరో తీర్మానం చేశారు.

నాగిడిపాలెం 'ఫిషర్‌మెన్ షీల్డు లేబరు కో ఆపరేటివ్ సొసైటి"వారుఅనేక సంవత్సరాలనుండి లూసరగుట్లపాడు యేరియాకు చెందిన బంజరుభూమి సుమారు 200 యకరములును ఈ సొసైటీకి మంజూరు చేయాలని కోరుచున్న కోర్కెను ప్రభుత్వం వెంటనే అంగీకరించాలని తీర్మానించారు.

అరటి తోటలకు ఎరువులు

కొచ్చారు. తణుకు తాలూకాలలోను మరికొన్ని ప్రాంతాలలో ఎక్కువగా అరటి తోటలు చేయడం జరిగినది. యకరమునకు 4 దస్తాలు అమోనియా కావలసి యున్నది. కాని ప్రభుత్వం వద్దనుండి అరటి తోటలకు ఎరువు యివ్వవద్దని "వారల్ యినస్ట్రక్షన్స్" వచ్చినట్లు తెలుస్తున్నది. రైతాంగమునకు ఎరువు ఇవ్వడంలేదు. ఎకరానికి 800-0 రూపాయలు పెట్టుబడిపెట్టి దోరింగులు పిల్లకు పాయింట్లువేసి, అధిక ప్రయాసలతో తోటలు పెంచుతుంటగా, ఎరువులు సప్లయిచేయక పోతే, పెట్టిన పెట్టుబడి అంతా వృధాఅయి, చాలా నష్టానికి గురి అవటం జరుగుతుంది. తీరా తోటలు వేసి పెంచుతున్న అఖరు సమయములో ఎరువు యివ్వకూడదనే ప్రభుత్వ ఆదేశవక పద్ధతి చాలా అక్రమమనీ, అధికోత్పత్తికి దెబ్బ అని వెంటనే ఎరువు సప్లయిచేసి తోటలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

రైతు సంఘ నాయకులు అనేకమందిని ప్రభుత్వం జైళ్లలో నిర్బంధించి మిరుపడం చేయక పోవడాన్ని యీ సమావేశం గర్హిస్తూ, వెంటనే వారినందర్నీ విడుదల చేయాలని యీ జిల్లాకు చెందిన అన్ని వెంకటేశ్వరావు గారిని తక్షణమే విడుదలచేయాలని సమావేశంవారు తీర్మానంచేశారు.

రిపర్టరిచే 'నిజం' నాటక ప్రదర్శన

హైద్రాబాద్, ఏప్రిల్ 18

క్రమ బద్ధమైన పద్ధతిలో మంచి నాటకాలను నిర్మించి రసజ్ఞుల కందిస్తున్న స్థానిక నాట్యవిద్యాలయ రిపర్టరీవారు రేపు నెల 16, 17 రోజులలో రాజధానిలోని రవీంద్రభారతి మినీ థియేటర్‌లో 'నిజం' నాటకం ప్రదర్శించారు. ప్రజలలో ముఖ్యంగా యువకులలో నాటకాభిమానం పెంపొందించి నియమ బద్ధంగా మంచి నాటకాలను చూసి ఆనందించగల ప్రేక్షకులుగా వారిని రూపొందించడానికి ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేయబడ్డాయి.

రిపర్టరీవారు చిత్తవద్దిరో కృష్ణ చేస్తున్నారని నిరూపించడానికిది మరొక పునాహరణ. నాటకకర్త శ్రీ రావకొండ విశ్వనాథశాస్త్రుల నాటకప్రదర్శనంగురించి బాగా వ్రాయబడుతున్నది". ఈ సంఘంలో పేదవాడికి న్యాయం దొరకదు, కాక దొరకదు. తన కన్యాయం జరిగితే, ఎదుర్కొనడానికి పేదవాడికి సంఘంలో అవకాశం లేదు, కాక లేదు. ఈ పరిస్థితి మారాలని నాకుంది. అందుకే ఈ నాటకం రాసేను, కొంత విప్లవాత్మక ధోరణిలోవున్న ఈ యితివృత్తాన్ని నాటకయీయతకు భంగం లేకుండా ప్రేక్షకుల ముందు ప్రదర్శించడం కష్టసాధ్యం అయినప్పటికీ రిపర్టరీవారు ఇందుకోసంతత్కృత్యులు కాగలగడం శుభసూచకం. నాలుగైదు గంటలుపట్టే ఈ నాటకాన్ని సంక్షిప్తపరచి మూడు రంగాలు రెండున్నర గంటలలో ముగించారు.

సుశీలగా నటించిన సుమారి లక్ష్మీ ప్రేక్షకుల ప్రత్యేక ప్రశంస లందుకొన్నది;అలాగే ముఖ్యపాత్రధారి రవీంద్రరెడ్డి నటనలో చక్కటి ప్రతిభ ద్యోతకమవుతున్నది. సాక్షాభిమరావు పాత్రలోని హావాదాలను శ్రీ విశ్వేశ్వరరావు దాగా పరిపోషించారు.మధుగా శ్రీ వైనుళ్ళు, కృష్ణగా శ్రీ ఆనందమోహన్. సత్యంగా శ్రీ రాంగోపాల్, సుందరంగా శ్రీ రామలింగశర్మ తమ పాత్రలలోని వైలక్షణ్యాన్ని సమర్థతతో ప్రదర్శించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా శ్రీ సోమేశ్వరరావు, డిఫెన్స్ లాయరుగా శ్రీ చంద్రశేఖరరావు అరి లేరిన నటులని రుజువుచేసుకున్నారు. ఇంకా శ్రీయుతులు ఎర్రియా, పార్వతీశక, సాధువాదా, భాస్కరరావు గారిని ప్రభృతులు కూడా నాటక విజయానికి యితోధికంగా తోడ్పడ్డారు.

ఈ నాటకానికి శ్రీ వి. ఆర్. కృష్ణ డైరెక్టరుగా ఉన్నారు.

బొగ్గు గనులలో వినియోగించే పేలుడు పదార్థాలు

ఒక్కసారిగా మార్చడం తగదని డాక్టర్ గౌడ్

హైద్రాబాద్, ఏప్రిల్ 21

బొగ్గు గనులలో పేలుడు పదార్థంగా టపాకాయ మందు వాడటానికి వెళ్ళాలనే ఈ నిర్ణయం అమలు జరుగుచుందనీ గనుల చీఫ్ ఇన్‌స్పెక్టరు నిర్ణయించడం వలన సింగరేణి గనులలో ఏర్పడిన తీవ్ర పరిస్థితుల గురించి గనికార్మిక సంఘాధ్యక్షుడు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ కార్మికశాఖామంత్రి శ్రీ జగ్జీవన్‌రాముని గనుల శాఖామంత్రి శ్రీ ఎస్. కె. దేవుని లేఖనుద్వారా.

ఖనిజవాయువు కల్గిన, కల్గివుండే అవకాశం గల లేదా ఖనిజవాయు రహితమైన గనుల మధ్య ఈ విషయంలో ఎట్టి వివక్షణ చూపబడదన్న ధోరణి కమిషన్ సిఫారసులు సమంజసమని తాము నిర్ణయం తీసుకోబడినప్పటికీ ఈ నిర్ణయం సముచితమే అయినప్పటికీ, బొగ్గుగనులలో టపాకాయ పేలుడుమందు వాడకాన్ని విస్తరించడానికి పీలుగా దశలవారీగా ఈ సూత్రాన్ని అమలు జేయవలసి ఉందని డాక్టర్ గౌడ్ అన్నారు.

గనుల చీఫ్ ఇన్‌స్పెక్టరు పేర్కొన్న పేలుడు మందులనే సరాసరి వినియోగించాలంటే సింగరేణి గనులు ఏన్నో ఆర్థిక పత్తిలలో లోనుకావలసి ఉంటుందనీ, ఇందువలన గనుల విస్తరణ పథకాలు కూడా దెబ్బతినగలవనీ, ఇతరత్రా పేలుడు పదార్థాలను వినియోగించడంలో ఇంతవరకు తర్కించలేని పలుపుర కార్మికులను నిరుద్యోగం కూడా ఏర్పడవచ్చునని శ్రీ గౌడ్ తెలిపారు. అంతేకాక ఇప్పుడు చెప్పిన పేలుడు సామగ్రిని విదేశాలనుండి దిగుమతి చేసుకోవలంటే విదేశీ మారకం సమస్య ఎదురు కావచ్చునని మేగజైన్ విస్తరణ, మార్పులు అవసరమనీ, కార్మికులకు శిక్షణ కూడా అవసరమనీ తెలిపారు. ఇంత స్వల్ప వ్యవధిలో ఈ కార్యక్రమం అంతా సాధ్యం కాదనీ అందుకు హెచ్చు వ్యయం సంభవమనీ, ఇట్టి హెచ్చు వ్యయం జరగకుండా చూడవలసి ఉందనీ అన్నారు.

అంతేకాక ప్రస్తుతం ఉన్న గనుకోసం నిర్మించిన టపాకాయ పేలుడు మందు తయారీ ఫ్యాక్టరీని మూసివేయవలసి ఉంటుందనీ, ఈ అన్నీ చిక్కుబడ్డప్పుడు, గనుల చీఫ్ ఇన్‌స్పెక్టర్ నిర్ణయాన్ని పునరాలోచించవలసిందనీ డాక్టర్ గౌడ్ తమ లేఖలో పేర్కొన్నారు.

డీసెల్ ఇంజన్ల వలన ఎవరికి పనులనుండి తొలంగించరాదు

చీరాల రైల్వే కార్మికుల సభ తీర్మానం

[illegible] ఏప్రిల్ 21

దక్షిణ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ తెనాలి కమిటీ ఆధ్వర్యాన ఈ నెల రెండవ వారంలో జరిగిన సభలో డీసెల్ ఇంజన్లు ప్రవేశ పెట్టడం వలన ఎవరినీ పనినుండి గానీ గ్రేడునుండీని తగ్గించరాదనికోరుతూ తీర్మానించారు. కేంద్ర కమిటీ సభ్యులు శ్రీ అంజయ్యగారు సభలో మాట్లాడారు.

సాహిత్య అకాడమీ వారి గ్రంథరచన పోటీ

హైద్రాబాద్ ఏప్రిల్ 21

తెలుగు సాహిత్యంపై ఉర్దూ, పర్షియన్ భాషలప్రభావం.తెలుగు సాహిత్యానికి ఆంధ్ర సంస్థానాలు, జమీందారీల పోషణ (నిజాయనగర సంస్థానం మినహా) అను అంశాలపై 1965-66 సంవత్సరంలో రచించిన గ్రంథాలకు బహుమతి యివ్వడానికి ఆంధ్రసాహిత్య అకాడమీ వారు నిశ్చయించారు.

పరకాల బ్లాక్‌లో

రు. 3 వేల సస్యరక్షక మందులు గల్లంతు

పరకాల, ఏప్రిల్, 20

వరంగల్‌జిల్లా పరకాల తాలూకా పరకాల డ్లాపు పంచాయతీ సమితిలో వ్యవసాయ శాఖ ఉద్యోగి శ్రీ టి. వెంకటస్వామిగారు సుమారు 3000 లు సస్యరక్షణ మందులు కొన్నట్లుగా వరంగల్ పట్టణంలో లక్ష్మీ మెడికల్ స్టోర్సు నుండి రశీదులు పొంది, మందులు బ్లాక్ ఆఫీసుకు లేకుండానే బ్లాకునుండి మారుఫేల రూపాయలు కాజేసినాడు. ఈ సమస్యను 30-3-66 రోజున శ్రీ చెన్నారెడ్డి (కమ్యూనిస్టు), శ్రీ ఎం. మల్లయ్య (ఇండిపెండెంట్), కె. రాఘవరెడ్డి (కాంగ్రెసు) గారలు జనరల్ బాడీలో చర్చించగా సమితి ప్రెసిడెంట్ బి. డి. ఓ. గారలు యీ విషయాన్ని జిల్లా కలక్టరుకు రిపోర్టు చేశామని సమాధానం చెప్పినారు. కాని ఇంతవరకు ఏలాంటి చర్యలు తీసుకోలేదు.

ఇదే అగ్రికల్చరుడ్యోగియంతకుముందు పరంగల్ జిల్లాలో ఘనపురం డ్లాపులో కొంత డబ్బు కాజేసినందున, ఎంక్వైరిచేసినందున సస్పెండు చేయబడినాడు, తర్వాత ఒక సంవత్సరం ప్రైవేటు కంపెనీలో చేరి మళ్ళీ గవర్నమెంటులో మళ్ళి కొంతమంది కాంగ్రెసు పెద్దల ఆశీర్వాదాలు పొంది ఉద్యోగం సంపాదించాడు

వెంటనే టి. వెంకటస్వామిపై చర్య తీసుకొని డబ్బు తిరిగి రాబట్టాని ప్రజలు కోరుచున్నారు.

రామదాసు మోటారుకంపెనీ కార్మిక వివాదంలో కంపెనీ రిట్ కొట్టివేత

కాకినాడ, ఏప్రిల్ 21

కాకినాడ శ్రీ రామదాసుకంపెనీ మేనేజ్‌మెంటుకు అందులో పనిచేయు డ్రైవర్సిత్రీ శ్రీ పి.వి. మూర్తికంపు మధ్య ఏర్పడిన వివాదంలో లేబరు కోర్టులో కార్మికునికి అనుకూలంగా రీస్టోరుయివ్వనందున మేనేజ్‌మెంటు హైకోర్టులో లేబరుకోర్టు రీస్టోరు అవుబులబరచారని చేసిన రిట్ నెం. 620/64 కొట్టివేసినారు. అందువలన శ్రీ పి.వి.మూర్తికంపు చెయక దేశం అంతా యిచ్చి సస్పెండు కండీన్యూ చేయుమా పనిలో పెట్టుకోవాలి.

రాయలసీమ కరువు నివారణ మహాజరు

జమ్మలమడుగు తాలూకాలో 3 వేల సంతకాల సేకరణ

జమ్మలమడుగు, ఏప్రిల్ 19

రాయలసీమ కరువు నివారణకు గాను ప్రాజెక్టులు, చానులు, లిఫ్టు ఇరిగేషన్ పథకాలను అమలు జరుపవలసిందిగాను, ఇతర కోర్కెలతోను తయారైన మహాజరుపైన తాలూకా కమ్యూనిస్టుపార్టీ తరఫున 10 మంది యువకులు కలసి 10 గ్రామాలలో 3 వేల సంతకాలు సేకరించారు. పై సంతకాలు 2 కాపీలు ఒకటిముఖ్యమంత్రికి. ఇంకొకకాపీ ప్రధాన మంత్రికి తయారుచేశారు. అన్ని పార్టీలు కలసి తయారుచేసిన మహాజరు. అందుచేత పార్టీ భేదాలు లేకుండా యం. యల్. ఎ., యం. యల్. సి. ఇతర సభ్యులు సంతకాలు చేయడం విశేషం.

రిపర్టరిచే 'నిజం' నాటక ప్రదర్శన

హైద్రాబాద్, ఏప్రిల్ 18

క్రమ బద్ధమైన పద్ధతిలో మంచి నాటకాలను నిర్మించి రసజ్ఞుల కందిస్తున్న స్థానిక నాట్యవిద్యాలయ రిపర్టరీవారు రేపు నెల 16, 17 రోజులలో రాజధానిలోని రవీంద్రభారతి మినీ థియేటర్‌లో 'నిజం' నాటకం ప్రదర్శించారు. ప్రజలలో ముఖ్యంగా యువకులలో నాటకాభిమానం పెంపొందించి నియమ బద్ధంగా మంచి నాటకాలను చూసి ఆనందించగల ప్రేక్షకులుగా వారిని రూపొందించడానికి ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేయబడ్డాయి.

రిపర్టరీవారు చిత్తవద్దిరో కృషి చేస్తున్నారని నిరూపించడానికిది మరొక పునాహరణ. నాటకకర్త శ్రీ రావకొండ విశ్వనాథశాస్త్రుల నాటకప్రదర్శనంగురించి బాగా వ్రాయబడుతున్నది". ఈ సంఘంలో పేదవాడికి న్యాయం దొరకదు, కాక దొరకదు. తన కన్యాయం జరిగితే, ఎదుర్కొనడానికి పేదవాడికి సంఘంలో అవకాశం లేదు, కాక లేదు. ఈ పరిస్థితి మారాలని నాకుంది. అందుకే ఈ నాటకం రాసేను, కొంత విప్లవాత్మక ధోరణిలోవున్న ఈ యితివృత్తాన్ని నాటకయీయతకు భంగం లేకుండా ప్రేక్షకుల ముందు ప్రదర్శించడం కష్టసాధ్యం అయినప్పటికీ రిపర్టరీవారు ఇందుకోసంతత్కృత్యులు కాగలగడం శుభసూచకం. నాలుగైదు గంటలుపట్టే ఈ నాటకాన్ని సంక్షిప్తపరచి మూడు రంగాలు రెండున్నర గంటలలో ముగించారు.

సుశీలగా నటించిన సుమారి లక్ష్మీ ప్రేక్షకుల ప్రత్యేక ప్రశంస లందుకొన్నది;అలాగే ముఖ్యపాత్రధారి రవీంద్రరెడ్డి నటనలో చక్కటి ప్రతిభ ద్యోతకమవుతున్నది. సాక్షాభిమరావు పాత్రలోని హావాదాలను శ్రీ విశ్వేశ్వరరావు దాగా పరిపోషించారు.మధుగా శ్రీ వైనుళ్ళు, కృష్ణగా శ్రీ ఆనందమోహన్. సత్యంగా శ్రీ రాంగోపాల్, సుందరంగా శ్రీ రామలింగశర్మ తమ పాత్రలలోని వైలక్షణ్యాన్ని సమర్థతతో ప్రదర్శించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా శ్రీ సోమేశ్వరరావు, డిఫెన్స్ లాయరుగా శ్రీ చంద్రశేఖరరావు అరి లేరిన నటులని రుజువుచేసుకున్నారు. ఇంకా శ్రీయుతులు ఎర్రియా, పార్వతీశక, సాధువాదా, భాస్కరరావు గారిని ప్రభృతులు కూడా నాటక విజయానికి యితోధికంగా తోడ్పడ్డారు.

ఈ నాటకానికి శ్రీ వి. ఆర్. కృష్ణ డైరెక్టరుగా ఉన్నారు.

ప్రభుత్వ విధానాలను మార్చించుటకు సమైక్య ఉద్యమం అవసరం

హనుమాన్ జంక్షన్ పురప్రముఖుల సమావేశంలో శ్రీ రాజశేఖరరెడ్డి ప్రసంగం

హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 21

జాతీయ సమస్యలపై పార్టీ విభేదాలతో నిమిత్తం లేకుండా సమైక్యంగా ఉద్యమం నిర్మించి ప్రభుత్వ విధానాలను మార్చించుటకు పూనుకోవాలని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ రాజశేఖరరెడ్డి ఇక్కడ జరిగిన పుర ప్రముఖుల సమావేశంలో అన్నారు.

ఆయన క్రింది విధంగా మాట్లాడారు:

మన దేశం బ్రిటిషు పరిపాలన విధానాల పరిణామం, వ్యవసాయంలోను, పరిశ్రమలలో మన దేశం వెనుకబడివుంది. పాశ్చాత్య దేశాలలో పున్న అభివృద్ధిని బాల్చి చూస్తేగాని మన వెనుకబాటు అర్థంకాదు. అందువల్ల మనకు అర్థమయ్యేది, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాల్లోనే వ్యవసాయం కూడా అభివృద్ధిలో వుంది. పరిశ్రమలు అభివృద్ధి అయితే వ్యవసాయానికి అవసరమైన రసాయనపు ఎరువులు, సస్యరక్షక మందులు, యంత్రాలుపగైరా అందుబాటులో వుంటాయి.

అందువల్లనే కమ్యూనిస్టుపార్టీ మొదటి నుండు ప్రణాళికలలోను పారిశ్రామికాభివృద్ధికి యిచ్చిన విలువును పూర్తిగా బలపర్చింది.

పరిశ్రమలు రెండురకాలు. వాడకం వస్తువుల పరిశ్రమలు, భారీ యంత్రాలు పుత్పత్తి చేసే పరిశ్రమలూ యీ పరిశ్రమాభివృద్ధికి ఏ దేశం సహాయం చేసినా మనం తీసుకోవలసిందే.

దేశం పారిశ్రామికాభివృద్ధికి ఉపక్రమించడం. యిందులో మన దేశం వెనకబడి వుంది. యీ పరిశ్రమ కొరకు అమెరికా, బ్రిటనలు చుట్టూ తిరిగినాము కాని యివ్వలేదు. సోవియట్ భిలాయి కర్మాగారం నిర్మించిన తర్వాత బ్రిటిషు జర్మన్ ప్రభుత్వాలు ప్యాక్టరీలు నిర్మించారు. సోవియట్ సహాయానికి, యితర దేశాల సహాయానికి పున్న లేదా ఏమంటే మనం స్వయం సమృద్ధి చెందడానికి తోడ్పడటంలో వుంది. దేశానికి ముఖ్యమైన రెండవ అంశం మానవ పరిశ్రమ. మానవ వనరులేని దేశంయొక్క స్వతంత్రం స్వాతంత్ర్యం రాదు, వాళ్ళ యిష్టం లేని రోజున మన నడక ఆగిపోతుంది. యీ పరిశ్రమ అభివృద్ధికి పెట్టుబడిదారీ దేశాలు తోడ్పడడంలేదు. పైగా మన దేశంలో మానవ వనరదని ఆ దేశాలు చెప్పితే, సోవియట్, చుమేనియా దేశాలు మన మానవ పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడి మానవ నిధులు కనిపెట్టి ప్రభుత్వ రంగంలో మానవశక్తి కర్మాగారాలు నిర్మించి పెట్టారు.

అలాగే ఆహార రంగంలో దేశంస్వయం సమృద్ధం కావాలన్నా, అమెరికా పి. ఎల్. 480 మీద ఆధారపడడం ప్రయోజనం లేదు. యిలాంటి జాతీయ సమస్యలపై పార్టీ విభేదాలలో నిమిత్తం లేకుండా సమైక్యంగా ఉద్యమం నిర్మించి ప్రభుత్వ విధానాలను మార్చించుటకు పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తర్వాత తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి చలసాని జగన్నాధరావు మాట్లాడుతూ హనుమాన్ జంక్షను నెందుకో పార్టీవారేగాక, యితర వ్యాపారస్తులు, విపిధ వృత్తులలో పున్నవారు. కమ్యూనిస్టుపార్టీ అధికారి విజ్ఞప్తి చేయగా 928 రూపాయలు చాందా చేసి 533 రూపాయలు వసూలు అయ్యారని, వీరు ఇచ్చే ప్రతి పైసా గతంలో లాగానే కమ్యూనిస్టుపార్టీ ఎ.వి.ధ వర్గాల్ర ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వాలను నిర్మించి, ప్రజలకంగా వుండితీ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తుందని హామీ ఇచ్చారు. పుదారంగా విరాళాలు యిచ్చిన వర్తకులు, వ్యాపారులు, పార్టీ అభిమానులకు సభ్యులకు అభివందనాలు తెలియజేశారు.

ఈ సభ పార్టీ సమావేశంగా జరపకపోయినా పెద్దల సభగా జరపవలసి వున్నదని ఉద్దేశ్యం ఆతీయ సమస్యలపై సమిష్టి అవగాహన కలిగించుటకే నని యిందుకు తోడ్పడ్డ మిత్రులు, పెద్దలకు అభివందనాలు తెల్పారు. (వి. వి.)

విజయవాడలో దొంగ రిస్టువాచీల స్వాధీనం

విజయవాడ, ఏప్రిల్ 21

విజయవాడ పాతబస్టీలో ఒక గడియారాల వర్తకుని వద్దనుండి సుమారు 2015/- రూపాయలు విలువచేయు 26 రిస్టువాచీలను దొంగతనంగా అమ్ముచున్నవాటిని సెంట్రల్ ఎక్సైజు ఇన్‌స్పెక్టర్లు శ్రీ యస్. హరినారాయణ, శ్రీ సలీముల్లాఖాన్‌గార్లు నిన్న స్వాధీనం చేసుకున్నారు" అని మద్రాసు నుండి దొంగతనంగా చేరవేసినట్లు వారు తెలియజేశారు.

సిటీ ఎలవెన్సు ఇతర పట్టణాలకుకూడా వర్తింప జేయాలి

కరీంనగర్ ఆస్పత్రి పనివారల తీర్మానం

కరీంనగర్, ఏప్రిల్ 20

సిటీ ఎలవెన్సును ఇతర పట్టణాలలోని ఉద్యోగులకుకూడా వర్తింప జేయాలనీకేంద్ర ప్రభుత్వ స్థాయిలో అధికధరల ఎలవెన్సు యివ్వాలనీ కరీంనగర్ జిల్లా మెడికల్ ఎంప్లాయీస్ సర్వసభ్య సమావేశంలో ఇటీవల తీర్మానించారు. హైద్రాబాద్ బ్రాంచి ఉపాధ్యక్షులు శ్రీ మహమ్మద్ హబీబుల్లా అధ్యక్షత వహించారు. ఏకసభ్య కమిషన్ ద్వారా ఇంకా హెచ్చు వేతనాలు, అదనపు పని సౌకర్యాలను సాధించాలని, అందుకు సంఘ నిర్మాణాన్ని పటిష్టం చేయాలని నిర్ణయించారు.

ఆర్. టి. సి. కార్పొరేషన్, విద్యుత్పత్తి బోర్డులు తమ పనివారల న్యాయమైన కోర్కెలను అంగీకరించేట్లు పత్తిడి చేయాలని, ముఖ్యమంత్రి ఈ విషయంలో జోక్యం చేసుకొని ప్రభుత్వ ఖజానాసుండి సబ్సిడీగా డబ్బు యివ్వాలని ఒక తీర్మానంలో కోరారు.

శ్రీ వెంకటనర్సయ్యను అధ్యక్షులుగా, శ్రీ మహమ్మద్ ముస్తఫా ఉపాధ్యక్షులుగా, శ్రీ ఏ. పిరలరావు కార్యదర్శిగా, శ్రీ మహమ్మద్ మునిసిపల్ సహాయ కార్యదర్శిగా, శ్రీ లక్ష్మణ్ కోశాధికారిగాను నూతన సంవత్సర కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

ఫిన్లండులో పిచ్చా సుపత్రి దగ్ధం

29 మంది రోగుల మృతి

హెల్సింకీ, ఏప్రిల్ 2

ఫిన్లండులోని లాపిన్‌లాహిలాలో పిచ్చాసుపత్రి అగ్ని ప్రమాదానికి గురియైన సందర్భంలో, ఆసుపత్రిలోని 29 మంది రోగులు అగ్నిజ్వాలలందు ఆహుతి అయ్యారు.

వాటంబేడు గ్రామంలో నిర్బంధ శిస్తు వసూళ్లు

ఆపజేయాలని రైతునాయకుల విజ్ఞాపన

వాటంబేడు, ఏప్రిల్ 20

నెల్లూరుజిల్లా సూళ్ళూరుపేట తాలూకా వాటంబేడు గ్రామంలో యీనెల 18 వ మధ్యాహ్నం 3 గంటల ప్రాంతములో రైతులు యింట్లవద్ద లేని సమయము చూచి తాలూకా రెవిన్యూ సిబ్బంది మూకుమ్మడిగా నిర్బంధ దౌర్జన్య పద్ధతులలో శిస్తులు వసూళ్ళు చేయడం రైతాంగాన్ని కలవర పరిచింది.

వాటంబేడు గ్రామదుసటి 18 - వ తేదీన గూడూరు సబ్ కలెక్టరు వచ్చిన సందర్భంలో గ్రామ రైతు సంఘం తరపున కె. కోదండరామయ్య, వా. సుబ్బస్వామిరెడ్డి, వే. అరుణాచలంరెడ్డిగార్లు గ్రామములోని రైతాంగపరిస్థితులనువివరించినారు. కలెక్టరు సావధానముగా విన్న తదుపరి, నిర్బంధ పద్ధతులులేకుండా చేసి, మధ్యతరగతుల రైతులవద్ద వాయిదా పద్ధతులలో చెల్లింపమని, పెద్ద మొత్తాలుపున్న రైతులవద్ద మాత్రం పాతబకాయిలు, పూర్తిగా వసూలు చేయమని గ్రామాధికారులకు చెప్పినారు. ఆ చెప్పినది దిగువ అధికారుల పాటించక, తహసీల్దారు, హెడ్‌క్లర్కు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు గ్రామాధికారుల పోలీసుసహాయంతో ప్రతియింటిలోను జొరబడి యింటి యజమానులేనప్పటికిన్ని విత్తనాలగింజలు, పాత్ర సామాన్లు, శిస్తు జాకీకి అని దౌర్జన్యపద్ధతులలో వసూలు చేస్తున్నారు.

తాలూకా అంతటిలోను వాటంబేడు గ్రామము 16 సంవత్సరములుగా కరవులో పర్జాలులేక. అదుపుకు పైకట్టలేయకపోవటంచే ఇదువేవతకు సరి అవుతున్నది. తాలూకాలోఅతిముఖ్యమైనది, తనియారి నెత్తికాల్

రేడియో

మంగళవారం ఏప్రిల్ 26

శక 1888 ★ వైశాఖ 4

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం 6-30 వందేమాతరం, సుప్రభాతం, ప్రసార విశేషాలు: 6-40 అం. వా. 6-45 భక్తిరంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె. వా: 7-15 ప్రాంతీయ, 7-30 సంగీత కిరణ: 7-45 వీణ: 8-00 అం. వా. 8-15 హిం. వా. 8-30 మహిళలకు: 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 పిల్లలకు, 1-30 అం. వా. 1-40 హిం. వా. 1-50 తె. వా. 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం 5-30 స్థానిక ప్రకటనలు: 5-35 లలిత సంగీతం 6-45 పురాణ కాలక్షేపం 6-00 అం. వా. 6-05 వాద్యబృందం. 6-15 ప్రాం.వా. 6-25 ప్రస్తుతాంశం: 6-30 హై. పవ. 7-00 తె. వా. 7-15 దీక్ష: 7-25 ముఖ్య ప్రకటనలు: 7-30 హై. పవ. 7-45 చిత్ర తరంగిణి, 8-00 ప్రేమల ఉత్తరాలు జవాబులు: 8-15 హిందీలో కార్యక్రమం. 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-45 పరామర్శ సంగీతం, 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా. 9-15 అంగ్లం. 9-30 పాడుకా బట్టాలు సేకరం - హరికథ. 10-30 అం. వా. 10-35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసారి సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం. 6-30 వందేమాతరం, కార్యక్రమ వివరణ, 6-40 అం. వా. 6-45 భక్తి రంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె.వా: 7-15 వి. రిలే: 7-30 వాద్య సంగీతం: 7-45 తుమరీ గంధర్వ: 8-00 అం. వా: 8-15 సంకీర్తనం: 8-30 వి. రిలే: 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 వి. రిలే, 1-30 అం. వా. 1-40 హిం. వా. 1-50 తె. వా. 2-00 వాతావరణ సూచన, 2-01 అంగ సంగీత. 2-10 ఉ. వా. 2-20 హిందూస్థానీ బర్డ్‌కాల్: 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం 5-30 స్థానిక ప్రకటనలు: 5-35 వి. రిలే. 6-00 అం. వా: 6-05 ప్రాం. వా. ఉర్దూ (హైద్రాబాద్, కడపలు మాత్రమే) 6-15 ప్రాం. వా: 6-25 ప్రస్తుతాంశం: 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి: 7-00 తె. వా: 7-15 దీక్ష: 7-25 ముఖ్య ప్రకటనలు. 7-30 రేడియో వార్తావాహిని: 7-45 బర్మనీయాంశము: 7-55 విశ్రాంతి సంగీతం: 8-00 మీకోరిన పాటలు: 8-30 రేడియో న్యూస్‌రీల్: 8-40 జ్యోత్స్నలోలే. 8-50 ఈరోజు వార్తామెంటులో: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఉ. వా. 9-30 వి రిలే: 10-30 అం. వా: 10-35 నేటి భావన - జన గణ మన - సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై.)

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

89.42 మీ. (3355 కిలో సై.)

[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం. 6-30 హై.ఎ.పలె: 7-45 సమాప్తి.

41.02 మీ (6120 కిలోసై)

8-0 హై. ఎ. పలె 9-00 సమాప్తి.

42.02 మీ. (7140 కిలో సై.)

[హైద్రాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. పలె: 2-10 ఐ. భువనేశ్వరి. 2-30 సమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)

సాయంత్రం: 5-30 హై. ఎ. పలె: 7-00 తె. వా. 7-15 హై. ఎ. పలె: 8-30 యువధ్వని సంగీత. 8-50 హై.ఎ.పలె. 9-15 ఆంగ్లం. 9-30 హై. ఎ పలె: 10-35 వాతావరణ సూచన - నేటి భావన - జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం 6-00 వందేమాతరం, మంగళ గానం, 7-00 తె. వా. (193.5 మీటర్లకైగూడా) 7-15 మెల్లికై. 7-30 సంగీత మృతం: 8-00 అం. వా: 8-15 సమాప్తి:

211.3 మీ (1420 కిలోసై)

మధ్యాహ్నం. 12-00 కార్మికుల కార్యక్రమం: 1-00 పాశ్చాత్య సంగీతం. 1-30 అం. వా: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. [5-30 నుండి 6-30 వరకు 60.98 మీ.వాడా]

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం. 6-00 అం. వా. 6-05 ప్రాంతీయకెయిదిగళే. (193.5 మీటర్లపై గూడా) 6-20 వాతావరణ సూచన - స్థానిక ప్రకటనలు: 6-40 వీణ: 7-00 తె వా: 7-15 నీవు నీవేనయా - ప్రసంగం (తెలుగు) 7-25 శ్రోతల పరిచయము. 7-30 గీతమాలిక, 8-00 ఏమ్. పి. లక్ష్మి: 8-30 రేడియో న్యూస్‌రీల్: 8-40 పరామర్శ సంగీతం. 8-50 ఈరోజు వార్తామెంటులో 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఉ. వా. 9-30 వి రిలే: 10-30 అం. వా: 10-35 నేటి భావన - జన గణ మన - సమాప్తి.

గుత్తవ్యాపారులకు స్వేచ్ఛనివ్వడమే ధరల పెరుగుదలకు ప్రధాన కారణం

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మహాసభ తీర్మానాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 21

గుత్త వ్యాపారులు, పట్టా వ్యాపారులు, బ్యాంకర్లు దేశాన్ని బాహాటంగా దోచుకోడానికి ప్రభుత్వం అవకాశాలు కలుగజేసిందనీ అందువల్లనే ధరల పెరుగుదలను అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనీ నాల్గవ ట్రేడ్ యూనియన్ మహాసభ ధరలు వేతనాలు, రిటుపు విల్యంపై చేసిన తీర్మానంలో తెలియజేసింది.

రోజు రోజుకి ధరలు పెరిగిపోవడం వల్ల కార్మికులు, నెలసరి ఉద్యోగుల వేతనాలు పడిపోతున్నాయనీ ఖేదాందోళనలు వ్యక్తం చేసింది

ఈ నెల 14 నుండి 17 వరకు విశాఖపట్నంలో జరిగిన నాల్గవ ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ మహాసభ ప్రస్తుత ధరలు, వేతనాలు, కనీస వేతనం, ఆదిమధ్య సమస్యలపైన ఆమోదించిన తీర్మానాలు దిగువ యివ్వబడ్డాయి. ఇంతక్రితమే కొన్ని ముఖ్య తీర్మానాలను అందినంతవరకు యివ్వడం — సం.

జీవితావసర వస్తువుల ధరలు నిరంతరాయంగా పెరిగిపోతున్న కారణంగా కార్మికుల నెలసరి జీతభత్యాల వేతనాలు అరకొరగా మిగిలిపోతున్నందున మహాసభ ఆందోళనను, భయాన్ని వ్యక్తం చేస్తున్నది.

గుత్త వ్యాపారులు, పట్టా వ్యాపారులు బడా బ్యాంకర్లు ప్రజల్ని దోచేస్తున్నారనీ దోచుకోడానికి అవకాశం యివ్వడం ద్వారా ధరలను అరికట్టడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైంది.

అన్ని ఎగుమతులలోను, సంస్థలలోను కనుపుశక్తాన్ని జీ ఎస్ వ్యయ్యూహీలో సమన్యాయ సిద్ధాంతాలను త్రైపాక్షిక సంఘం చేసిన నిర్ణయాన్ని అమలు పరచుటలో ప్రభుత్వం విఫలమైంది. తన స్వంత పరిశ్రమలలో కార్మికులకు మాదా ప్రభుత్వం వాటిని అమలు జరపలేదు.

వినిమయదార్ల ధరలు సూచీని కావాలని తప్పుగా చెక్కడంలో చాలా తక్కువ గా ఉండేటట్లు చేసినట్లు యిటీవల జరిగిన వివరణలు రుజువు చేశాయి.

పై పరిస్థితికి భిన్నంగా ప్రభుత్వ చేబాధ్యత వహించవలసి వుంటుందని మహాసభ భావిస్తోంది.

గుత్త వ్యాపారస్తులను అదుపులో పెట్టి, బ్యాంకులను జాతీయం చేయాలనీ, అహారధాన్యాల టోకువ్యాపారాన్ని, యావత్తు విదేశ వ్యాపారాన్ని వెంటనే జాతీయం చేయాలనీ, తద్వారా మాత్రమే ధరలను ప్రభుత్వం అదుపులో పెట్టగలదనీ మహాసభ తెలియజేసింది.

అన్ని పరిశ్రమలోను, వ్యాపారాల్లోను 1957 త్రైపాక్షిక సభలో అంగీకరించిన అవసర ప్రాతిపదిక వేతన సిద్ధాంతం మేరకు వేతనాలను పునర్వ్యవస్థీకరించాలని మహాసభ డిమాండు చేస్తోంది

ఇంతవరకు విచారణలు కొనసాగించని, బోట్ల త్రైపాక్షిక విచారణ సంఘాల ద్వారా విచారణలు జరిపించి, వినిమయదార్ల ధరల సూచీని వెంటనే సరిచెయ్యాలనీ, హైదరాబాదు, ఢిల్లీలలో జరిగిన విచారణలపై నివేదికలను వెంటనే ప్రచురించాలనీ కోరింది.

ప్రభుత్వం ఉపాధి కల్పించే సంస్థలతో సహా అన్ని పరిశ్రమలలోను, ఉపాధి కల్పించే సంస్థలలోను కనుపుశక్తాన్ని వినిమయదార్ల ధరల సూచీతో సమన్వయపరచి నిర్ణయించాలి.

వేతన పునర్వ్యవస్థీకరణను, కనుపుశక్తం హెచ్చింపునకు, తీవ్రస్థాయిలో ఎడిబోతున్న జీవనప్రమాణాల నిలుపుదలను కార్మికులు, నెలసరి జీతగాళ్లు చేసిన వీరోచిత పోరాటాలను యీ మహాసభ అభినందిస్తోంది.

పై డిమాండ్లను సాధించుటకు అన్ని ట్రేడ్ యూనియన్లు ఐక్య పోరాటాలు జరపవలసిందిగా మహాసభ విజ్ఞప్తి చేసింది

అత్యవసర పరిస్థితిని రద్దుచెయ్యాలి

"జాతీయ అత్యవసర పరిస్థితి"ని ప్రభుత్వము కొనసాగించడాన్ని, ట్రేడ్ యూనియన్ కార్యకర్తలను, కిసాన్ నాయకులను రాజకీయ కార్యకర్తలను జైళ్లలో నిర్బంధించి వుంచడాన్ని యీ మహాసభ ఖండిస్తోంది.

'దేశంలోని అగ్ర న్యాయమూర్తులతో సహా ప్రజాస్వామిక వాదులంతా దేశ రక్షణ చట్టాన్ని రద్దు చెయ్యాలని కోరుతున్నప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం చట్టాలు కోవడంలేదు.

ప్రాథమిక హక్కుల్ని కుంటించివేసి, మనదేశ రాజ్యాంగ చట్టాన్ని అవమానపాలు జేస్తున్న అత్యవసర పరిస్థితిని, దేశ రక్షణ చట్టాన్ని యింకా కొనసాగించడం రాజకీయంగాను, నైతికంగాను, ఆచరణరీత్యాను ఏ మాత్రం న్యాయ సమ్మతంకాదు.

రాజకీయ ప్రతి ఎత్తుల, కూటమి నక్కుల, ప్రజా సంఘాల నాయకుల స్వాతంత్ర్యాన్ని అణచి వేయడంకోసం ఒక సాధనం చట్టం లాగే న్యాయ విముక్తమైన దేశరక్షణ చట్టాన్ని ప్రభుత్వం, నిరంకుశ శాసకాన్ని చాల ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.

నాన్ట్రేడు వర్గాల, కొంగ నిర్వాదాయల, బట్టా వ్యాపారుల, గుత్త వ్యాపారవర్గాల రక్షణను ప్రభుత్వం అనుసరించే విధాలు ఎలితంగా కలిగే వచ్చిన ఫలితాలకు వ్యతిరేకంగా పెంపొందుతున్న శ్రామిక ప్రజల, నెలవారీ వేతనం సంపాదించే ఉద్యోగుల ఉద్యమంపై దేశరక్షణ చట్టం ఎక్కువగా ఉపయోగించబడుతోంది.

ప్రభుత్వం కొంతమంది డిటెన్యూలను వెంటనే విడుదల చేయాలి.

కనీస వేతన నిర్ణయం గురించి వేతనాల బోర్డు సిఫారసు చేసిన ఆరు నెలలు గడిచినా ఇంకా అమలు జరపకపోవడం ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యతకు నిదర్శనం.

ఆ ప్రభుత్వం ట్రేడ్ యూనియన్ చట్టం, కార్మిక సంఘాల నమోదు చట్టం, పారిశ్రామిక వివాదాల చట్టం, కనీస వేతనాల చట్టం, కనీస వేతనాల నిర్ణయం, కనీస వేతనాల అమలు, కార్మికుల సమ్మె హక్కు, కార్మికుల ప్రాథమిక హక్కులు, కార్మికుల సంక్షేమ నిధి, కార్మిక సంఘాల ఐక్యత, ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ చేసిన జ్ఞప్తిని ప్రభుత్వం నిరాకరించింది.

అత్యవసర పరిస్థితి ఎత్తివేసి, ఎమర్జెన్సీ చట్టాన్ని రద్దుచేసి డిటెన్యూలను నిర్బంధించి విడిచి పెట్టవలసిందిగా మహాసభ కోరుతోంది.

గన్నవరం ఎస్. జి. పోల వార్షికసభ

గన్నవరం ఏప్రిల్ 20

కృష్ణాజిల్లా గన్నవరం ఎస్. జి. పోల్ వారికి ఆదివారం తేదీ 17 వ తేదీన శ్రీ ఎమ్. అబ్రహాము అధ్యక్షతను జరిగిన కార్మికుల శ్రీ టి. పార్థసారథి రావు వారికి సంతోషకరమైన ప్రసంగం చేశారు. శ్రీ అబ్రహాం అధ్యక్షులుగా, శ్రీ అప్పారావు సహాధ్యక్షులుగా, శ్రీ కె. ఎల్ చార్లెస్ కార్మిక కార్యదర్శిగా, శ్రీ పాండురంగారావు, శ్రీ హరి నారాయణ సహాయకార్యదర్శులుగా నూతన కార్మికవిభాగాన్ని ఎన్నుకున్నారు.

దొడ్డిపట్ల పంచాయతీలో నూరు శాతం పన్ను వసూలు

దొడ్డిపట్ల, ఏప్రిల్ 20

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకా దొడ్డిపట్ల గ్రామ పంచాయతీకి 1965-66 సంవత్సరం తాలూకు రావలసిన పన్నులు అన్నీ పూర్తిగా వసూలు చేసి పంచాయతీకి ప్రథమస్థానం సంపాదించినందుకు ప్రభుత్వం పంచాయతీకి సన్మానం చేసింది. సర్పంచ్ శ్రీ చేగొండి సత్యనారాయణమూర్తి యితర సభ్యులు పాల్గొని సహకారంతో పథకాన్ని చేయబడినవని. ఈ పంచాయతీలో చూచిన పాఠశాలను అన్ని అభివృద్ధి చేయాలని ప్రతిపాదించినారు. శ్రీ కె. ఎల్ చార్లెస్ కార్మిక కార్యదర్శిగా, శ్రీ పాండురంగారావు, శ్రీ హరి నారాయణ సహాయకార్యదర్శులుగా నూతన కార్మికవిభాగాన్ని ఎన్నుకున్నారు.

పాలకొల్లులో పాల డబ్బాలు, కిర్సనాయిలు, సిగరెట్లు కరువు

పాలకొల్లు ఏప్రిల్ 21

పాలకొల్లులో ఈ సంధ్య ప్రతి వస్తువు కొరకటం చాలా కష్టంగా వున్నది. యిటీవలే మెడికల్ షాపులు సుమారు 25 వరకు వున్నవి. ప్రతి మందులషాపు వారికి గ్లూకోజ్, గ్లౌజ్‌లు, పాలడబ్బాల కోటా వున్నది. కానీ కంపెనీ వారు 5-25 అయితే 7-50, 8-00 అమ్ముతున్నారు. ఒక్కసారి కోటా వున్నవారికన్న సరుకు వుండదు. డీలరుదానివారు ఎక్కువ ధరకు అమ్ముకుంటారు.

బర్క్లీ, విల్స్, సిజర్సు మొదలైన సిగరెట్లు యిదివరకు, శ్రీనివాస నరసింహం బ్రదర్సువారు పాలకొల్లులో డిపో పెట్టి, ప్రతి కిళ్ళీషాపువారికి ఎక్కడంగా అందచేసేవారు. డిపో తీసివేసిన తరువాత పాపులర్ సిగరెట్ డిస్ట్రిబ్యూటర్సు అయిన శ్రీ కె. వెంకటేశ్వరరావు, శ్రీ కె. రాజమోహనరావు గార్లకు బర్క్లీ వగైరా సిగరెట్లు డిస్ట్రిబ్యూటింగ్‌కు యిచ్చారు. వీరి చేతుల్లోకి వచ్చిన తరువాత సిగరెట్లకు కృత్రిమ కరువు ఏర్పడింది. ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. పాలకొల్లులో సిగరెట్లు దొరుకుటలేదు. పొరుగూరువారికి మాత్రం బోలెడు అమ్ముతున్నారు.

కిర్సనాయిలు 18 లీటర్లు డబ్బా రు. 8-75 బిల్లుప్రకారం రు. 9-50, 10-00 వరుకూలకు అమ్ముతున్నారు. ఈ పట్టణంలో కాలేజ్, హ్యాపీ, ఇండియన్ అయిల్ కంపెనీలు డిస్ట్రిబ్యూటర్లు వున్నారు. అయినా విచ్చలవిడిగా వుంది.

ప్రభుత్వాధికారులు తగువర్య తీసుకొని ఈ వస్తువులను తగినవిధంగా సరఫరా చేయాలని తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి. ఎస్. రాజు వ్రాస్తున్నారు.

మిల్లు కార్మికులకు బోనస్

నర్సాపురం మిల్లు యజమానులు అంగీకారం

నర్సాపురం, ఏప్రిల్ 20

ఎప్పుడు గోదావరిజిల్లా నర్సాపురం ఎస్టేటులోని జిల్లా లేబరు ఆఫీసు 16 వ తేదీన వచ్చినారు. మిల్లు యజమానులు తమ మిల్లులో పని చేస్తున్న కార్మికులకు పట్టి ప్రకారం [illegible] ఇవ్వాలనీ, దానికి యజమానులు జూన్‌లో ఇచ్చుటకు అంగీకరించారు.

మున్సిపల్ కార్మికులకు, ఓ.ల ప్రకారం ఒనగూరవలసిన సాకర్యం విషయంకూడా మున్సిపల్ కమిషనర్‌గారితో హామీదానము గల దీనంలోనే దేశేత కార్మికసంఘం చేసిన తీర్మానం గురించి కూడా కార్మికులతో మాట్లాడారు.

తోసస్ టోవిడెంటుఫండ్ పథకం కనీసవేతన నిర్ణయాలనుబట్టి గత డిసెంబరులో నర్సాపురం చేనేత కార్మిక సంఘం ఒక తీర్మానంచేసి అధికారులకు పంపారు.

"కనీస వేతన నిర్ణయం గురించి వేతనాల బోర్డు సిఫారసు. ఇకనూతే బోనస్. ప్రావిడెంటుఫండ్ పథకములు పీ మేరకు అనులు ఇవుడ వీలున్నదీ ఎరిపించవలసి యున్నది" అని చేనేత కార్మికులకు లేబరు ఆఫీసు చెప్పారు. (ఎ. వి)

స్వర్ణ హైస్కూలు

సిద్ధిపేట, ఏప్రిల్ 12

నేటివరకు స్థానిక జిల్లా పరిషత్తునకు పాఠశాల వార్షికోత్సవం రిపైపైన ప్రధానోపాధ్యాయుడు శ్రీ సి. శ్రీరాములుగారి అధ్యక్షతన వైభవముగా జరిగినది. తొలుత ప్రధానోపాధ్యాయులు సభికులను స్థానిక ప్రముఖులు శ్రీయుతులు టి. మాధవరావు, ఎస్. రామకృష్ణమూర్తి గారలు బహుమతి ప్రదానము గావించిరి ఉపాధ్యాయులు శ్రీయుతులు బి. రంగారావుగారు, ఐ. కోదండరామయ్య, కె. రామకృష్ణమూర్తి గారలు మాతృభాషాభ్యాసము, క్రమశిక్షణ, శ్రద్ధలపై ప్రసంగించిరి. విద్యార్థి ఉపాధ్యాయ సిబ్బందులు లావణ్యకతపై అధ్యక్షులు ఉపన్యసించారు. కార్యదర్శి పంచనపర్సిగారి ఎన్ జయప్రకటనలు మగిసినవి. రాత్రి పదోన్నతి కార్యక్రమములు నిర్వహింపబడినవి.

పాలకుర్తి కార్మికులకు సంఘీభావం

పాలకుర్తి, ఏప్రిల్ 20

పాలకుర్తి గ్రామ పంచాయతీకి 1965-66 సంవత్సరం తాలూకు రావలసిన పన్నులు అన్నీ పూర్తిగా వసూలు చేసినందుకు ప్రభుత్వం పంచాయతీకి సన్మానం చేసింది. ఆ ప్రభుత్వ ప్రైడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ కె. ఎల్ నరసింహం ప్రభుత్వం సహకారంతో ఆఫీసు పేరిట, కార్మిక పథకాలు పనిచేసినందుకు ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ చేసిన జ్ఞప్తిని ప్రభుత్వం నిరాకరించింది.

అత్యవసర పరిస్థితి ఎత్తివేసి, ఎమర్జెన్సీ చట్టాన్ని రద్దుచేసి డిటెన్యూలను నిర్బంధించి విడిచి పెట్టవలసిందిగా మహాసభ కోరుతోంది.

అర్. టి. సి కార్మికుల సమ్మెకు అభినందనలు

దోపిడీకోసం, అధిక ధరల అలవెన్సు పెంపుదలకు, వేతనం పునర్వ్యవస్థీకరణకు, యితర కోర్కెలను మార్చి 23 న ఆర్. టి. సి కార్మికులు సమ్మెపంతంగా జరిపిన సమ్మెను మహాసభ అభినందనలు తెలియజేసింది.

ఆర్. టి. సి కార్మికుల న్యాయసమ్మతమైన కోర్కెలను అంగీకరించి పరిష్కరించినందుకు ప్రభుత్వానికి, ఎ. పి. యస్. ఆర్. టి. కార్పొరేషన్‌కు విజ్ఞప్తి చేసింది.

ప్రభుత్వం, ఆర్. టి. సి. కార్మికులు సంతృప్తికరమైన ఒప్పందానికి చేరుకోడానికి నిరాకరించి చేసినట్లయితే పత్యక్ష చర్చ తప్పనిసరి అనే పరిస్థితి సృష్టిస్తే ఆర్. టి. సి. కార్మికులు చేసే ప్రత్యక్ష చర్యకు బలపరచడానికి మహాసభ తన సంసిద్ధతను తెలియజేసింది. ఆర్. టి. సి. కార్మికులతో తమ సంఘీభావాన్ని తెలియజేయ వలసినదిగా అన్ని అనుబంధ సంస్థలను విజ్ఞప్తి చేసింది.

వాంకిడి బ్లాకులో గోండు రైతులపై అటవీశాఖవారి దారుణ నిర్బంధ విధానం

అరికట్టాలని బ్లాక్ రైతు మహాసభ అభ్యర్థన

ఢిల్లీ, ఏప్రిల్ 20

గోండు రైతులు చాలా కాలంగా సాగు చేస్తున్న ధూములపై అటవీశాఖవారు తావాస్లు వసూలు చేస్తూ అనేక నిర్బంధాలకు గురి చేస్తున్నారనీ, అందుచే అటవీశాఖవారి అక్రమాలను అరికట్టాలనీ ఈ నెల 11 వ తేదీ గంగాపురంలో జరిగిన వాంకిడి బ్లాక్ రైతు సభలో తీర్మానించారు.

అఖిలభారత్ జిల్లా అసిసియేట్ తాలూకా గంగాపురంలో వాంకిడిబ్లాక్ రైతు మహాసభ 14 వ తేదీన జరిగింది. ఈ సమావేశానికి 10 గ్రామాల నుండి 100 మంది రైతు ప్రతినిధులు వచ్చి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశం ముందు గంగాపురంలో ఎర్రజెండా ప్రతిష్ఠాపన జరిగింది. సమావేశానికి శ్రీ కిరాం బాబూరావు సమరం సొయిలు అధ్యక్షులుగా ఎన్నుకోబడినారు.

ఆదివాసీలకు కనీసం, శిరాంలక్ష్మణ్‌కు వ్యతిరేకం సంతాపసూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.

ఈ సమావేశంలో అఖిలభారత జిల్లా రైతు సంఘ ప్రధాన కార్యదర్శియైన శ్రీ పి. నర్సయ్య మాట్లాడుతూ, రైతు సమస్యలు పరిష్కారం కావాలంటే పేదల కష్టాలు దూరం కావాలంటే, ఒకటైన రైతు ఉద్యమం అవసరమని అన్నారు. సంఘ నిర్మాణం లేకుంటే ఎన్నాళ్లు పోరాటం ఇదే స్థితిలో ఉంటామని అన్నారు.

నభ్యత్వం కనీసం యీ ప్రాంతంలో 2000 వరకైనా పెంచాలి అన్నారు. వాంకిడిబ్లాక్‌లో మొత్తం గోండు జాతివారే ఎక్కువవున్నారు. వీరిని ఒక వైపున భూస్వాములు, అటవీశాఖ - జంగ్లాత్‌వారు తరితరాల నుండి వీ పేదవారి నిర్బంధాలను గురిచేయుచున్నారో ఏపరిధి దాటారు. పెద్దలైన పేదలతో దున్ని కాజేస్తున్నారని అన్నారు.

తర్వాత కొంతమంది సభ్యులు గిన్నెధరి ఎట్టారి, మరియు తర్వాని సర్వేలు సాగిస్తున్న అక్రమ పర్యటనలు ఖండించారు.

గిన్నెధరి ఎట్టారి 4 సంవత్సరాలనుండి గోండు ప్రజలను బెదిరించుచూ ఎంతవరకు రూపాయలు లంచం తీసుకుంటుందో దాని గురించి రెవెన్యూ అధికారులకు తెలుసున్నా, యింతవరకు ఏ లాంటి చర్యలు తీసుకోలేదన్నారు. జంగ్లాత్ వారు యీరాం పేరుతో దున్ని పడుచు చేసుకొని వాతావరణంలో కాస్తవారులను నిర్బంధాలను గురి చేస్తూ కష్టపెడుతుంటే ప్రభుత్వాన్నారని గోండువారి హక్కులను ప్రభుత్వం కాపాడాలనీ అన్నారు.

తీర్మానాలు

సభలో ఈ దిగువ తీర్మానాలను ఆమోదించారు వాంకిడిబ్లాక్‌లో తక్షణం సభ్యుల నమోదు కార్యక్రమం ప్రారంభించి 2 వేల సభ్యత్వం చేర్పించి, సంఘ డెంటుఫండ్ పథకములు పీ మేరకు అనులు జరుపవలసినదీ ఎరిపించవలసి యున్నది" అని చేసిన కార్మికులకు లేబరు ఆఫీసు చెప్పారు. (ఎ. వి)

ఉపకారగింపు, బహిరంగసభ

తర్వాత గంగాపురంలో తీర్మానాలు అంగీకరించి బజారువరకు ఎర్రజెండాలతో, డప్పులు వాయిద్యాలతో పూరేగింపు జరిగింది.

పరరామచంద్రపురం బ్లాక్ పార్టీసభ్యుల సమావేశం

కొవ్వూరు, ఏప్రిల్ 20

ఖమ్మంజిల్లా, పర రామచంద్రపురం తాలూకా పార్టీ సభ్యుల జనరల్‌బాడీ సమావేశం కోడిరుపో (శ్రీ ఎ. తిమ్మయ్యగారి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి దాదాపు 10 గ్రామాలనుండి 52 మంది పార్టీ సభ్యులు హాజరయినారు. డివిజన్ పార్టీ కార్యదర్శి శ్రీ పి. నాగేశ్వరరావు, సహచ్చుడ్ యాహిద్ (యం. యస్. ఎ.), సభ్యులగూడు హాజరయినారు.

శ్రీ పి. నాగేశ్వరరావు నేటి జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపై రిపోర్టు యిచ్చి మార్క్సిస్టు పార్టీ విధానము వివరించి చేశారు. ప్రజలు బక్కరతతో పార్టీని బలపరచి తీసుకు పోవాలని వివరించారు.

శ్రీ సహచ్చుడు తమాలోగారు పార్టీ పరిస్థితులు, నిర్మాణ కార్యాలు ఎలా ముందుకు తీసుకుపోవాలో వివరించారు.

సమావేశానికి (1) కోడేరు, (2) మానవారిగూడెం, (3) కుంజవారిగూడెం (4) తెల్లంవారిగూడెం, (5) పుల్లతోట, (6) తుమ్మూరు (7) పొట్టిల్లె (8) నేమినిపల్లె, (9) పొట్టిల్లెపాడు మొదలగు గ్రామాలనుండి పార్టీ సభ్యులు హాజరయినారు.

సోవియట్ యూనియన్ పాకిస్తాన్ ఉమ్మడి పథకం

రావల్పిండి, ఏప్రిల్ 21

విద్యా, విజ్ఞానశాస్త్ర, సాంస్కృతిక, కళా రంగాలలో హార్పిదికి తమరు చేయబడిన ఒప్పందాలపై సోవియట్ యూనియన్, పాకిస్తాన్ దేశాలు నేడు సంతకాలు చేశాయి.

గుంటూరు విద్యా మహాసభలను జయప్రదం చేయండి

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు విజ్ఞప్తి

గుంటూరు, ఏప్రిల్ 21

మే రెండవ వారంలో గుంటూరులో జరుగనున్న రాష్ట్ర విద్యా మహాసభలను జయప్రదం చేయవలసిందిగా అందరూ ఎదురుచూస్తున్నారు. మహాసభలకు ముందు ఆహ్వాన సంఘాధ్యక్షులు, జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ మేడూరి నాగేశ్వరరావుగారు దక్షిణ జిల్లా చేశారు.

అందులో యిలా తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యాన వారిక సభల సంఘాలు రాష్ట్ర విద్యా మహాసభలు గుంటూరు నగరంలో 1966 మే రెండవ వారంలో జరుగనున్నాయి. రాష్ట్రం నలు మూలలనుండి విచ్చేయు ప్రతినిధులు, గౌరవనీయులైన రాష్ట్ర మంత్రులు, విద్యామంత్రి, కేంద్ర విద్యామంత్రి గార్లును, యితర విద్యాధికులను, పెద్దలకు అతిథి సత్కారములు జరిపి సంతోషము తెలుపవలసిన బాధ్యత గుంటూరు జిల్లా ఉపాధ్యాయ విద్యావిధేయుల ప్రత్యేకంగానున్నది. ప్రస్తుతపరిస్థితులలో గల లోటుపాట్లను సవరించుటకై ఆగస్టు పరిష్కారములను సూచించుటకు, తత్వాధారాధిపత్యత్వాన్ని సాధించుటకు యీ మహాసభలు తోడ్పడగలవని ఆశించుచున్నాను

ఆతిథి మర్యాదలను పేర్కొనదగిన గుంటూరు జిల్లాప్రజలు, ఉపాధ్యాయులు అన్ని విధముల ఆహ్వాన సంఘ కృషికి తోడ్పడి మహాసభలను జయప్రదము చేయవలసినదిగా కోరుచున్నాను.

ఆహ్వాన సంఘవారి విజ్ఞప్తి

మహాసభ ఆహ్వాన సంఘంవారు ఈ సరిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

రాష్ట్ర విద్యా మహాసభలు గుంటూరులో మే రెండవ వారంలో జరుగుతాయి. రాష్ట్రంలు మూలలనుండి రెండువేలకు పైగా ఉపాధ్యాయులు హాజరౌతారు. వివిధ విద్యా సమస్యలపైన, ఉపాధ్యాయుల సమస్యలపైన చర్చలు జరిపి తీర్మానాలు నామోదపరచుతూ మంత్రులు, ప్రముఖ విద్యావేత్తలు, పెద్దలు, ప్రజా నాయకులు, పాల్గొంటారు. చిత్రకళా ప్రదర్శనం, విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనం, ఏర్పాటు చేయబడతాయి. వైజ్ఞానిక ప్రదర్శనలుంటాయి. ఈ మహాసభల నిర్వహణకు దాదాపు రు. 20,000 లు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది. మహాసభ ప్రయత్నాలకు చుట్టుపక్కల సానుభూతి లభించింది. ఇప్పటికి నాలుగు వేల రూపాయలు పోగుపడ్డాయి. ఒక్కొక్కటి తాలూకా నుండే యిప్పటికి రూ 1598 లు వసూలయ్యాయి. అన్నిచోట ఉపాధ్యాయులు ఉత్సాహంతో ముందుకు వచ్చి విరాళాలిస్తున్నారు. పెనుగంచిప్రోలు హైస్కూలు ఉపాధ్యాయులు ఆఫీసు సిబ్బంది 16 మంది రు 215 లు. గుంటూరు ఏ. టి. అగ్రహారం మున్సిపల్ హైస్కూలు ఉపాధ్యాయులు 9 మంది రూ 160 లు, పట్టణ వానిపాలెం హైస్కూల్ పెనుగడిపాడు ఉపాధ్యాయులు రూ 264 లు. ధూళిపాళ్ల ఉపాధ్యాయులు రూ 150 లు. నూతక్కి హైస్కూలు ఉపాధ్యాయులు రూ 200 లు విరాళాలు యిచ్చారు. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. అనేక పోట్ల ఉపాధ్యాయులు ఒక నెల పెరిగిన కనుపు భత్యం యిస్తున్నారు. జిల్లాలోని అన్ని తాలూకాలలో గిద్దలూరు కార్యక్రమం. హెచ్మాస్టర్లు ఎర్రబడలను కనుపుకున్నారు. రాష్ట్రంలోని యితర జిల్లాల నుండి కూడా ఉత్సాహకరమైన రిపోర్టులు వస్తున్నాయి.

ఇంకా మరి కొద్దిమంది ఉపాధ్యాయులు వెంటనే యిచ్చుటలేదనిందిగా వ్యక్తిగత సభ్యులు చేర్చిందిగా, తమ స్థానాలను ఎం. టి. యం కు అనుబంధించవలసినదిగా, మహాసభలు జయప్రదంగా జరిగేందుకు తోడ్పడవలసిందిగా కోరుచున్నాను.

పరరామచంద్రపురం బ

ప్రభుత్వ దిగజారుడు ధోరణిపై పార్లమెంటరీ పార్టీలో తీవ్రవిమర్శ

మాళవీయా, భగవత్‌ఝా ఆజాద్‌ల ప్రసంగాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

తప్పనిసరి అయితే మన ప్రణాళికనైనా సదించుకోవచ్చు. అంతేకప్ప అవమానకరమైన షరతులతో విదేశీ సహాయాన్ని స్వీకరించరాదు అని మాజీ కేంద్రప్రధాని శ్రీ కె. డి. మాళవీయ నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ జనరల్ బాడీ సమావేశంలో చెప్పారు.

మన మౌలిక ఆర్థిక విధానాలను ఎట్టి పరిస్థితుల్లోనూ విసర్జించరాదు. అని ఆయన డిమాండ్ చేశారు.

ప్రపంచ బ్యాంక్ దుష్టపాత్ర

అమెరికా శతిష్ఠుల్లో మనకు అందజేసే ప్రణాళికా సహాయంలో ప్రపంచ బ్యాంక్ దుష్టపాత్రను శ్రీ భగవత్‌ఝా ఆజాద్ నిశితంగా విమర్శించారు. నెహ్రూ హయాంనుండి కూడా ప్రపంచ బ్యాంకి మన ఆర్థిక విధానాలను శాసించాలనీ, మన దేశంలో విదేశీ పెట్టుబళ్ళ ప్రవేశాన్ని సుకరం చేయాలనీ మనపై వత్తిళ్ళు ప్రయోగిస్తూనే వుంది అని ఆయన అన్నారు.

దేశప్రయోజనాలను, మన దేశపు మౌలిక విధానాలను నష్టంలేని రూపంలో లభించే విదేశ పెట్టుబడుల విషయంలో తమ వైఖరి అస్పష్టతరం లేదని శ్రీ ఆజాద్ చెప్పారు.

విదేశ పెట్టుబడిదారులు కొంత వ్యవధి వరకు, తమ పెట్టుబడులను జాతీయం చేయడం జరగరాదనీ. తమ న్యాయమైన లాభాలను హామీ వుండాలని మాత్రం అడగడం సబబు, అంతకుమించి షరతులు విధించడం అంటే మనలను వత్తిపెట్టడం అన్నమాటే అని ఆయన అన్నారు.

ఎరువుల పరిశ్రమ

ఎరువుల పరిశ్రమలోనికి విదేశ పెట్టుబళ్ళను ప్రభుత్వం అనుమతించనున్న తీరునుగూడా శ్రీ ఆజాద్ నిశితంగా విమర్శించారు. ఇంతవరకు మే పరిశ్రమలోనూ 30 శాతం పుత్పత్తిని విదేశ పెట్టుబళ్ళను దఖలు పరచడం జరిగివుండలేదు. ప్రస్తుత ధోరణి చూస్తుంటే యిప్పట్లో ఎరువుల పరిశ్రమలో దేశీయరంగం పెరిగే సూచన కనిపించదు. ఫలితం ఈ పరిశ్రమలో 50 శాతం వరకు విదేశ పెట్టుబళ్ళకే దఖలుపరచే ప్రమాదం వుంది అని ఆయన అన్నారు.

ఎరువుల ఉత్పత్తికి కేటాయింపులు

నాల్గవ ప్రణాళికా కాలంలోనుగుపుతుంద్వారా రు 5500 కోట్లు, విదేశీ సహాయం ద్వారా మరో రు 4 వేల కోట్ల విదేశీ ద్రవ్య మారకం రాగలదని ప్రభుత్వం ఆశిస్తున్నది. అలాంటప్పుడు ఎరువుల ఉత్పత్తికి రు 75 కోట్ల నుండి రు 100 కోట్ల వరకూ విదేశీ ద్రవ్యమారకాన్ని ప్రభుత్వం ఎందుకు కేటాయించలేదు? అని శ్రీ ఆజాద్ సూటిగా ప్రశ్నించారు.

ఈ సమావేశానికి హాజరైనలక్షిక మంత్రి శ్రీ శచీన్ చౌదరిగానీ, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగానీ సమావేశంలో ప్రసంగించలేదు. మరొక సమావేశంలో మరిచర్చ కొనసాగినందున ఛాయిదబడుతున్నది.

శ్రీ మాళవీయ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా చేసిన కృషి, అనుసరించిన పద్ధతిపై మరో 5 ఏండ్లలో దేశ ఆర్థిక వ్యవస్థ తన శక్తిపై తాను నిలబడగలిగే దశకు చేరగలదని భావిస్తున్నాం. అంటే ప్రస్తుతం అమెరికా తిరిగి మనపై అదనపు షరతులు రుద్దడానికి ప్రయత్నిస్తూ వుంది. ఫలితంగా రు. 21500 కోట్ల ప్రణాళికను అమలు జరపడం అసాధ్యంగా గోచరిస్తున్నది. అయినప్పటికీ పరిపాలనలోనూ, ఆర్థిక వ్యవస్థలోను సోషలిస్టు వ్యవస్థ నిర్మాణ మే ధ్యేయంగా మన విధానం చెబుతున్నది.

అయితే మన ప్రస్తుత విధానాన్ని వదలుకొని పదినుండి 15 శాతంవరకూ చెడుగుదల రేటును సాధించడమా? లేక మన ప్రస్తుత విధానాలకే కట్టుబడి స్వల్పంగా చెడుగుదల రేటును సాధించడమా అనేది నేడు మన ముందున్న సమస్య.

మనకు విదేశీ సహాయం లభించక పిస్తు ప్రణాళికను రూపొందించుకోవలసి వచ్చినప్పటికీ మన మూల ఆర్థిక విధానాల నుండి వైదొలగరాదు. వ్యవసాయ రంగంలో మనం అభివృద్ధి కార్యక్రమాన్ని ముందు చేపట్టాలి. వినిమయ సరుకులు, రైతులే ముఖ్యగు వాటి అభివృద్ధిని నిరాటంకంగా సాధించినా చాలదు. కానీ లభ్యమగు కఠినమైన షరతులను తలబగ్గి మనం విదేశాలనుండి ధన సహాయం ఉపక్షేపకొనడానికి సిద్ధపడరాదు. మన స్వశక్తిపై మనం అధారపడి పుండాలని నిర్ణయించుకుంటే ఇతరత్రా సహాయం మనకు అందుతూంది" అని ఆయన అన్నారు.

శ్రీ సిద్ధేశ్వర ప్రసాద్ ప్రసంగిస్తూ అమెరికా, సోవియట్ యూనియన్లు రెండూ ప్రస్తుత భారతదేశ ఆర్థిక పరిస్థితిని అవకాశంగా రీకోలవాలని భావిస్తున్నాయన్నారు.

దేశంలో ఆర్థిక అస్థిరత్వం మూలంగా రాజకీయ అస్థిరత్వం ఏర్పడకుండునని వారు భావిస్తున్నారు. దీని నవరాంగా తీసుకోవాలని వారు భావిస్తున్నారని ఆయన అన్నారు.

శ్రీయుతులు వీ. పీ. నాయక్, యస్. యం. అలీ, అబ్బరాయన్‌లు మాట్లాడుతూ ధరల పెరుగుదల మూలంగా ఏర్పడిన ఇబ్బందులను గురించి ప్రస్తావించారు.

ప్రభుత్వోద్యోగులు, కార్మికులు కనుక ఉద్యమం పెంచడానికి ప్రయత్నం ఎలాంటి చర్యలు తీసుకోనందుకు శ్రీ కర్మ వివరం ప్రకటించారు.

ప్రజలకు ప్రధాన మంత్రిలో విశ్వాసం వున్నదనీ వారి వారి ఆదాయం పెంచేస్తే మిగిలిన ప్రజలకు అన్నవస్త్రాలు ఆయన ప్రధాని మంత్రిని హెచ్చరించారు.

జాతీయపరిశ్రమలోనూ, చేనేత పరిశ్రమలోనూ నేడున్న నిరుద్యోగాన్ని సరిచక్కరించాలని శ్రీ సుబ్బరామన్ విజ్ఞప్తిచేశారు. శ్రీ పి. మంతల్‌మాట్లాడుతూ నిహార్‌పక్షపాతాలకేటాయింపులనుంతగా లేదన్నారు. పేద ప్రజలు మరీ పేదప్రజలుకాలేదనీ అయితే. ప్రభుత్వం వ్యయం చేస్తున్న ధనం వారిచేత పోషణం లేదనీ అన్నారు, పంటల భీమా, వృద్ధాప్య భీమా పథకాలను ప్రవేశపెట్టాలన్నారు.

దీనికిముందు శ్రీయుతులు శివనారాయణ్, శ్రీనారాయణదాస్, రామ్‌షాహి, సుమన్ ప్రసాద్ జైన్, శ్రీమతి లక్ష్మీకాంతమ్మ అత్యవసర పరిస్థితి, రక్షణ చట్టం గురించి ప్రసంగించారు.

అత్యవసర పరిస్థితినీ, రక్షణ నిబంధనలూ క్రమానుగతంగా ఎలా ఎత్తివేయాలన్న విషయం నిర్ణయించడం ప్రభుత్వానికే వదలివేయాలని వారు సూచించారు. అయితే అంతరిక, బాహిర ప్రమాదాలు ఇంకా ఉన్నాయని వారు హెచ్చరిస్తూ వీటిని ఎదుర్కొనడానికి ప్రభుత్వం సర్వసన్నద్ధంగా వుండాలన్నారు.

పాకిస్తాన్ భారతదేశం పట్ల శత్రుత్వ వైఖరిని కొనసాగిస్తూనే వుండడం, పాక్, చైనాల చమ్మక్కు, మార్క్సిస్టు కమ్యూనిస్టుల వైఖరి ఈ ప్రమాదాలకు తార్కాణాలని వారు పేర్కొన్నారు.

ఈ సందర్భంలో ఒక ప్రశ్నకు హోం మంత్రి శ్రీ నందా సమాధానమిస్తూ అత్యవసర పరిస్థితి విషయంలో ప్రభుత్వ వైఖరి గురించి పత్రికలలో వచ్చిన దానికి మినహా ఇతరత్రా అదనంగా తానేమీ చెప్పదలచలేదని అన్నట్లు తెలుస్తున్నది. ఈ విషయాన్ని ఆలోచించి మంత్రివర్గమే నిర్ణయించవలసివుంటుందని ఆయన అన్నారు.

విజయవాడలో లారీ ప్రమాదం

ఒక వ్యక్తి దుర్మరణం

విజయవాడ, ఏప్రిల్ 24

నేటి సాయంత్రం ఇక్కడ పీనుగుంటకెత్తు రెడుగా గం హార్బాకి కొట్టు సమీపంలో జరిగిన లారీ ప్రమాదంలో ఆరుల అప్పలస్వామి అనే 45 సంవత్సరముల వయస్కుగల వ్యక్తి మరణించాడు.

ఇంకను లాగుపుబండిని రీసుడు చెప్పుచూపుంచగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ముందు లారీలోనూ వెనకాల 16 వక్రాల ట్రైలర్ వస్తోంది. లారీ ఇతనిని దాటి ముందుకు వెళ్ళగానే వెనకాల వచ్చే ట్రైలర్‌కు ఇతడు మరింత రోడ్డుదాటుతూ వుండగా ఆ ట్రైలర్ ఇతని మీదుగా వెళ్ళినట్టు తెలుస్తోంది. అతను అక్కడికక్కడే మరణించాడు. శవాన్ని. విరిగిపోయిన బండిని, లారీని ఒన్‌టౌన్ పోలీసుస్టేషన్‌కు అప్పగించారు.

ఒరిస్సాలో ఇద్దరు తప్పడి పెనుమ్యూలంతా విడుదల

భువనేశ్వర్, ఏప్రిల్ 24

ఒరిస్సాలో ఇద్దరు మినహా మిగతా మార్క్సిస్టు కమ్యూనిస్టు లందరినీ దేశ్‌నుండి చేయడం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు చేసింది.

ఇప్పుడు విడుదల అవుతున్న 8 మంది డిటెన్యూలలో మార్క్సిస్టు-కమ్యూనిస్టుపార్టీ ఒరిస్సా రాష్ట్ర కమిటీ కార్యదర్శి శ్రీ వన మాలిదాస్ ఉన్నారు.

న్యూఢిల్లీలో జరిగే సోవియట్ - భారత సాంస్కృతిక ఉత్సవాలకు సోవియట్-భారత కళాకారులు కలసి నృత్య ప్రదర్శన లిస్తారు.

కాంగ్రెసు నాయకులపై విజయవాడ సభలో విమర్శలు

(1 వ పేజీ తరువాయి)

వారి ప్రతి మంత్రి భాదీ ఉద్యమంలో పుల్లలు పెడతాడని. అవరోధాలు కల్గిస్తాడని తప్పితే, ఆ ఉద్యమాభివృద్ధికి సహాయపడటం లేదని అన్నారు.

అర్థికాభివృద్ధిలో లోపరమైన గ్రామీణ పునర్నిర్మాణానికి భాదీ ఉద్యమం దోహదకారి అవునా? కాదా? ప్రభుత్వం తేల్చి చెప్పాలి. భాదీ ఉద్యమం నిరుపయోగమయినట్లయితే భాదీ బోర్డును రద్దుచేయండి. కాకపోతే సహాయం చేయండి. అంతేగాని ఇప్పటివరకు భాదీ ఉద్యమంపట్ల అనిశ్చిత ధోరణి ప్రదర్శించడం వల్ల అని అయన మంత్రులను ప్రభుత్వంలోని వారిని హెచ్చరించారు.

పబ్లిక్ ఎకౌంట్సు కమిటీ భాదీబోర్డుపై చేసిన విమర్శలపట్ల ఆయన అయిష్టాన్ని వ్యక్తం చేశారు.

గ్రామీణ పరిశ్రమలద్వారా ఇచ్చిన డబ్బు సదినిమోగం కావటంలేదనేవి నూటికి నూటపాళ్ల సత్యం. అయితే ఈ లోపాలను సరిదిద్దేందుకు కాంగ్రెసు కార్యకర్తలు ఏంచేస్తున్నారు? అని ఆయన అన్నారు.

భాదీబోర్డుకు రు. 11 లక్షల నష్టం వస్తున్నదని తెల్పుతూ భాదీబోర్డులో పని చేసేవారికి చేతనాలుకలిగిన 9 లక్షలు ఖర్చు అవుతుందని. అ డబ్బు ప్రభుత్వం ఎందుకు ఇవ్వకూడదు అని ఆయన అన్నారు. ఇలా చేస్తే వారంతా ఎన్నికల్లోనూ, ఎప్పుడూ కాంగ్రెస్‌నే బలపరుస్తామని అయన ఉభయ కారకమైన సలహా ఇచ్చారు.

కాంగ్రెసు కమిటీకూడా మంత్రులకు స్వాగతం యివ్వటం తప్పితే, మిగతా సంస్థలలో పనిచేసేవారిని నిర్లక్ష్యం చేస్తున్నారని అయన హెచ్చరించారు.

శ్రీ భగవంతరావు ఉపన్యాసం సమావేశంలో తీవ్ర సంచలనాన్ని కల్పించింది. అంతకుముందు కాంగ్రెసు కమిటీ, భాదీబోర్డు, గాంధీ స్మారకనిధి కమిటీల తరఫున ఒకే సమావేశం నిర్వహించనున్న పెద్దలు, శ్రీ ధేబర్ విజ్ఞప్తిపై చివరలో భాదీబోర్డు, కార్యకర్తల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయవలసి వచ్చింది.

ఆ తర్వాత సర్వోదయ నాయకులు శ్రీ ప్రభాకర్‌జీ మాట్లాడుతూ మూడు పంచవర్ష ప్రణాళికలు పూర్తయినా, దీనదాసు మరింత దీనదాసుగానూ, ధనవంతు మరింత ధనవంతుగానూ అవుతున్నారని అన్నారు.

1945 కు ముందు వున్న స్వదేశ భక్తి స్థానంలో ఇప్పుడు 'స్వదేహ భక్తి' ఎక్కువయిందని అయన అన్నారు.

శాసనసభ్యులు శ్రీ టి. వి. యస్. చలపతిరావు మాట్లాడుతూ ధనికవర్గం చేతుల్లో నుండి కాంగ్రెస్ బయట పడాలని అన్నారు. అప్పుడే దేశం బాగుపడుతుందని అన్నారు.

ఇంటింటికి వెళ్ళి కూటికి గుడ్డకు లేని వాళ్ళు ఎంతమందో లెక్కలు సేకరించటం భాదీబోర్డు అళయాలలో ఒకటని, ఈ అళయం జోలికి భాదీబోర్డు పోనేపోలేదని అన్నారు. ఈ విషయమై తాను శాసన సభలో మంత్రిని ప్రశ్నించగా అలాంటి సర్వేను భాదీబోర్డు జరపనట్లు వెల్లడైందని అన్నారు.

శ్రీ పుల్లల శ్రీరామమూర్తి మాట్లాడుతూ భారత జాతీయ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నవారు. ప్రస్తుత కాంగ్రెస్ నాయకులకు ఎందుకు ఏకీకరించుకోలేకపోయారని విచారాన్ని ప్రకటించారు.

ప్రస్తుతం అధికారంలో వున్నవారు, పరపక్షాలో వున్నవారు ఎంతమంది ఆనాడు భారత జాతీయ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారో చూపండి అని ఆయన ప్రశ్నించారు.

మంత్రిగారు వస్తేతన్న మీటింగులు పెట్టే అలవాటు లేకుండా పోయిందని, కమ్యూనిస్టులు ఆహార సమస్యను గోరంతలు కొండంతలుచేసి మీటింగులు పెట్టితే కాంగ్రెస్‌వాదులు నిస్సహాయులై చేటలు దుముదుక కూర్చున్నారు" అనికయన చింతించారు.

ప్రముఖ సూర్యదేవర అన్నపూర్ణయ్య మాట్లాడుతూ, అసలు కాంగ్రెసుదుట పదవులు లభ్యం కాకపోయినా, అవకాశవాద కాంగ్రెసు వాదులకు పదవులు లభ్యమవుతున్నాయని అన్నారు.

కాంగ్రెసు అభ్యర్థులకు ఇప్పుడు ఏమస్తూ ఓట్లు యివ్వవలసి వస్తున్నదని అన్నారు.

కాకానికి ఎదురు సవాళ్లు

శ్రీయుత అన్నపూర్ణయ్య ప్రసంగంలో సమావేశంలో ఇంకా పెడి ఎక్కువైంది.

ఈ సమయంలో శ్రీ కాకాని వెంకట రత్నం సభసదులను శాంతపరచే దృష్టిలో ప్రసంగం ప్రారంభించారు.

శ్రీ కాకాని ప్రసంగిస్తూ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నవారెవరూ పదవుల కాశించి, త్యాగంలో పాల్గొనలేదనేవి అంగీకరిస్తూంటే పోవాలని అన్నారు. ప్రభుత్వంలో ఏవైనా తోటుపాట్లుంటవచ్చు అని అన్నారు.

ఈ సందర్భంలో సమావేశంలోని ఒకరు 'నీకూ పదవి వుందిగా' అన్నారు.

"అవును నాకూ పదవివుంది. అది పని చేసే పదవి. పనిచేసే వాళ్ళకందరికీ గూడా రీపులకిలేని పదవివుంటుంది అని శ్రీ కాకాని తన ప్రసంగాన్ని కొనసాగించారు.

అదేవిధంగా ప్రభుత్వరోటుపాట్లను ఏకరువు పెట్టడం ఏమంత మంచి పని కాదు అని ఆయన హితవు చెప్పి ప్రయత్నిస్తూ ఇలా అన్నారు.

"శ్రీ భగవంతరావులాగా అందరూ విమర్శించడం మొదలెడితే ప్రభుత్వం ఏం ఉండుంది? అని కాకాని అన్నారు.

ప్రభుత్వం ఇప్పుడుందా ఏంటి? అని ఒకరు అన్నారు.

ప్రభుత్వం ఇప్పుడు లేదా? ఒకరికే మాటలు అనడం మంచిది కాదు అని శ్రీ కాకాని హెచ్చరించారు.

ఆ తర్వాత శ్రీ కె. యల్. రావు మాట్లాడుతూ జనవరి పెరుగుదల ప్రమాదకరంగా పరిణమిస్తున్నదని అన్నారు. ఎగుమతి జనతా పెరుగుదలను అరికట్టడంలో దేశంముందున్న ప్రధాన కర్తవ్యం అని అన్నారు.

శ్రీ ధేబర్ ప్రసంగం

శ్రీ ధేబర్ ప్రసంగిస్తూ కాంగ్రెసువాదులే తీవ్రమైన విచారాలున్నమాట నిజమేనని అన్నారు. ప్రజాస్వామ్యంలో తీవ్రమయిన విభేదాలు ఉండటం సహజమేనని అయితే ప్రత్యర్థులపట్ల గౌరవాన్ని ప్రదర్శించడంలో ప్రజాస్వామ్య విజయం ఉన్నదని అయన అన్నారు.

దేశం మూడు విధాలైన చిట్కాలను ఎదుర్కొంటున్నదని అవి గ్రామీణ ప్రాంతాలు ఇంకా వెనుకబడి వుండటం, ఆర్థికంగా ప్రజల్లో హెచ్చుతగ్గులు, నిరుద్యోగం అని అయన వివరించారు.

గ్రామీణ ప్రాంతాలలో కొంత అభివృద్ధి జరిగినప్పటికీ జరగవలసినంత అభివృద్ధి జరగలేదని అన్నారు.

మొదటి పంచవర్ష ప్రణాళిక ముగిసే నాటికి దేశంలో 50 లక్షల మంది నిరుద్యోగులుండగా, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ముగిసేనాటికి 80—90 లక్షలవరకు నిరుద్యోగుల సంఖ్య పెరిగిందని, తృతీయ పంచవర్ష ప్రణాళిక పూర్తయేసరికి నిరుద్యోగుల సంఖ్య కోటీ 20 లక్షలవరకు పెరిగిందనిఅన్నారు.

ఇదే పరిస్థితి కొనసాగితే, చైతన్యవంతులైన ప్రజలు దిగులోనికి, తీవ్ర అశాంతివరిస్థితులు ఏర్పడతాయని అయన హెచ్చరించారు.

శ్రీనివాస్‌లను ప్రస్తావిస్తూ, శ్రీలలోనుండి మనతో సమానులుగా గుర్తించకపోతే, మనదేశాన్ని ఇతర దేశాలవారు తమతో సమానంగా చూడరని అన్నారు.

కాంగ్రెస్‌వల్ల ప్రజలలో గౌరవం తగ్గిందనే విమర్శ తనకూ విన్పిస్తున్నదని, అయితే కాంగ్రెస్‌ను ప్రజలు విస్మరించడంవల్ల ఇలా జరగలేదని,ప్రజలలో కాంగ్రెస్‌వాదులు సంబంధాలు పెట్టుకోనందువల్ల ఇలా జరుగుతున్నదని అయన అన్నారు.

కాంగ్రెసువాదులు 5 సంవత్సరాలలో, 4 సంవత్సరాల 9 మాసాలు ప్రజలలో పని చేస్తే, ఎన్నికల్లో ఓట్లకోసం మిగతా 3 మాసాలు కష్టపడవలసిన అవసరం లేదని అయన అన్నారు.

నట్టణ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ రాఘవరావు మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలను పార్టీ నాయకులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని చెబుతూ, మునిసిపాలిటీలో కాంగ్రెస్ నాయకులు కమ్యూనిస్టుల మాట వింటున్నారేగాని, తమమాట వినడం లేదని కడుపు మంట వెళ్ళబుచ్చుకున్నారు.

పంజాబ్ సరిహద్దు కమిషన్

సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

పంజాబ్, హరియానా ప్రాంతాల ఎధజన, కొత్త సరిహద్దుల నిర్ణయంకోసం కేంద్ర ప్రభుత్వం ఈరోజు ఒక సరిహద్దుకమిషన్‌ను నియమిస్తూ ఒక ప్రకటన చేసింది.

ఈ త్రిసభ్య కమిషన్‌కు సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ జస్టిస్ వీ. బాలాచార్ అధ్యక్షులుగా వుంటారు. శ్రీ యస్. దత్, శ్రీ యమ్. యమ్. ఫిలిప్ ఈ కమిషన్‌లోని మిగతా యిద్దరు సభ్యులు.

ఈ కమిషన్ తన సిఫారసులను ఈ సంవత్సరం మే మాసాంతంలోపల ప్రభుత్వానికి నివేదిస్తుంది.

ప్రస్తుత పంజాబ్ రాష్ట్రంలోని హిందీ, పంజాబీ ప్రాంతాల ప్రస్తుత సరిహద్దులను పరిశీలించి, వీటిని మార్చవలసివస్తే, హరియానా రాష్ట్రాల భాషా ప్రాతిపదిక డెబ్బతినకుండా వాటికి అవసరమైన సవరణలను ఈకమిషన్ సిఫారసు చేస్తుంది.

హిందూపుర ప్రదేశాలో భాషా, సాంస్కృతిక పరిస్థితులకు ప్రస్తుత పంజాబ్‌లోని రెండు ప్రాంతాల సరిహద్దులనుకూడ ఈ కమిషన్ మార్చిస్తుంది.

1961 జనాభా లెక్కల ప్రాతిపదికపై ఈ కమిషన్ రాష్ట్ర విభజనకు సూచనలు చేస్తుందని కమిషన్‌ను నియమిస్తూ చేసిన ప్రకటన తెలిపింది. పరిపాలన సౌలభ్యం, ఆర్థిక సౌష్టవం, భౌగోళిక పరిస్థితి, రవాణా సౌకర్యాలు ముఖ్యమైన కూడ దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత తాలూకాలను భంగం కలుగకుండా అవసరమైతే సవరణలను సూచిస్తుంది.

ఈ కార్యక్రమ నిర్వహణకు ఈ కమిషన్ తనవిధానాన్నితానే నిర్ణయించుకోవచ్చు. ఈ తీర్మానాన్ని ఈ నెల 23 వ తేదీన భారత ప్రభుత్వ అసాధారణ గజెట్‌లో ప్రకటించారు.

ఏలూరులో ఉపాధ్యాయ సమ్మె

కె. పి. డి. టి. స్కూల్లో 70 మంది అధ్యాపకులచే

(విశాలాంధ్ర విలేకరి)

ఏలూరు, ఏప్రిల్ 23

ఏలూరు పట్టణంలో దివ్యజ్ఞాన విద్యా సమితి యాజమాన్యానికి చెందిన కె. పి. డి. టి. హయ్యర్ సెకండరీ పాఠశాలలో పనిచేయుచున్నారు 70 మంది ఉపాధ్యాయులు తమ కోర్కెల పరిష్కారంకొరకై ఈ రోజు నుండి పని నిలుపుదల కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాల ఆవరణలో మొదటి జట్టుగా 11 మంది ఉపాధ్యాయులు నిరాహార దీక్ష జూశారు.

ఈ పాఠశాల మేనేజమెంటులో రేకెత్తిన కలతలు, వివాదాలమూలంగా రెండువర్గాలుగా చీలి కోర్టు కెక్కాయి. పాఠశాల నిర్వహణ విషయంలో, ఉపాధ్యాయులకు సాధారణంగా లభించవలసిన వార్షిక ఇంక్రిమెంట్లు, సెలవులమంజూరు గత 4 సంవత్సరాలనుండి ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం ఉపాధ్యాయులకు చెందవలసిన వేతనాలు, కనుపుభత్యంలాంటి కనీస సదుపాయాలు కూడా లభించకుండా పోయినాయి. అంతే కాకుండా యీ విద్యా సంవత్సరములో అంతకుముందు పాఠశాల రికగ్నిషన్ విషయములో అనిశ్చిత పరిస్థితి ఏర్పడి ఉపాధ్యాయులకు విద్యార్థులకు అందోళన పరిచే స్థితి ఏర్పడినది. తమకు జరుగుతున్న అన్యాయములను పాఠశాల ఉపాధ్యాయ సంఘము పదేపదే విద్యాశాఖాధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ ఫలితము లేకపోయినది, చివరకు విధిలేక ఉపాధ్యాయులు పనినిలుపుదల నిరాహారదీక్షకు పూనుకొనవలసివచ్చినది.

దాదాపు 1400 మంది విద్యార్థులు, 75 సిబ్బంది, స్వంత భవనములు కల్గి పట్టణంలోని పెద్ద పాఠశాలల్లో ఇది ఒకటి. అయితే మేనేజిమెంటులో వచ్చిన వివాదము మూలమున ఉపాధ్యాయులు తరుచు యిబ్బందులను గురిఅవుచున్నారు.

ఉపాధ్యాయుల నిరాహారదీక్ష తెలిసిన విద్యార్థులు "ఉపాధ్యాయుల కోర్కెలు నెరవేరాలి" అంటూ నినాదాలిచ్చి పాఠశాలకు హాజరు కాకుండా యింట్లకు వెళ్ళిపోయారు.

ఈ విషయమై పటమాల్లు స్థానిక శాసన సభ్యులు శ్రీ అత్తలూరి, ఉపాధ్యాయ ప్రతినిధులు శ్రీ పి. శ్రీరామమూర్తి, శ్రీ డి.యస్. సుబ్రహ్మణ్యం, ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరావటం జరిగినది.

పాఠశాల విద్యార్థుల పేరెంట్సు అసోషియేషన్ అధ్యక్షులు ఉపాధ్యాయుల కోర్కెలను సమర్థిస్తూ వాటినిచెంటనే పరిష్కరించవలసినదిగా విద్యాశాఖ డైరక్టరును తెలిగ్రాములు యిచ్చారు.

మహిళల జట్టుచే కోకేటాంగ్ పర్వత అధిరోహణ

దార్జిలింగ్, ఏప్రిల్ 24

పశ్చిమ సిక్కింలోని 20 వేల 166 అడుగుల ఎత్తుగల కోకేటాంగ్ పర్వతాన్ని చుచూరి పుష్పా అతవాల్ నాయకత్వానగల మహిళా బృందం ఈ నెల 18 వ తేదీ మధ్యాహ్నం 11-43 గంటలకు అధిరోహించింది. ఇక్కడ హిందూలయ అధిరోహక శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్‌కు వర్తమానం అందింది.

ఐదుగురు సభ్యులు గల ఈ బృందంలో చుచూరి అతవాల్‌తోపాటు తాషి చుచూరి మీనా అగర్వాల్, చుచూరిగిరిషామ్, చుచూరి ప్రవీణ్ శర్మ, చుచూరి లక్ష్మాక్షర్వా ఉన్నారు. వీరితోపాటు చుగ్గురు షేర్పాలు కూడా శిఖరం అధిరోహించారు.

ఈ బృందం దొంగాయుండి తీసుకువచ్చిన చాక్లెట్లు, పుష్పాలు, జిడిముద్దుచు ఒక సంచిలో ఉంచి శిఖరంపై వదలివెసి వచ్చారు. తాము ఎక్కిన తేదీని, శిఖరారోహణం పేర్లతో ఒక పత్రాన్ని, అక్కడ వదలివేసి వచ్చారు.

త్వరలో కాంగ్రెస్ ఆర్థిక కమిటీ నివేదిక

హైద్రాబాద్‌లో రామరావ్ వెల్లడి

హైద్రాబాద్ ఏప్రిల్ 23

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నియమించిన లక్షిక వ్యవహారాల కమిటీ తన నివేదికను బొంబాయిలో జరిగే అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సమావేశానికి ముందుగానే సమర్పించగలదని కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ నాడిరక్షుడ అన్నారు.

కామరాజ్ మద్రాసు పోవేముందు నేడిక్కడ పత్రికలవారితో ప్రసంగిస్తూ షెడ్యూలు పరాలు, తెగల, మైనారిటీ జాతుల కష్టనష్టాలు గమనించి, అలాంటి పేమైనప్పుడే రాగలించడానికి తగిన సిఫార్సులు చేసేందుకు యీ కమిటీ ఏర్పాటు చేయబడిందని అన్నారు.

తైచుంగ్ రాలుబడి ఎకరాకు 40 బస్తాలు

కరీంనగర్ జిల్లాలో

కరీంనగర్, ఏప్రిల్ 24

కరీంనగర్ జిల్లాలో తైచుంగ్ నేటివ్ వరి ఎకరాకు 40 బస్తాలు పండినట్లు ఇక్కడ అధికారికంగా ప్రకటించారు.

ఈ జిల్లాలో మొత్తం 50 ఎకరాలలో తైచుంగ్ వంగడం చేశారు.

నాగార్జునసాగర్‌లో పురావస్తు ప్రదర్శనశాలకు శ్రీ చాగ్లా ప్రారంభోత్సవం

చరిత్ర పురోగతికి ఇది ప్రతిబింబంగా నిలుస్తుందని విద్యామంత్రి ఉద్ఘాటన

నాగార్జునకొండ ఏప్రిల్ 23

పురావస్తు పరిశోధక కార్యక్రమంలో పురావస్తు ప్రదర్శనశాలలు ప్రధానమైనవిగానాలని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేడిక్కడ అన్నారు.

రెండు లక్షల రూపాయల వ్యయంతో యిక్కడ నిర్మించబడిన ప్రాచీన కళాఖండాల ప్రదర్శన భవనానికి శ్రీ చాగ్లా ప్రారంభోత్సవం చేస్తూ, ప్రాచీన కళాఖండాలు పరిశోధన చేసి బయటకు తీసి వాటిని అందరికీ కనబడేట్టు ఒకచోట ప్రదర్శించాలని, వాటిని ఎవరికీ తెలియకుండా పుంచడం ధర్మం కాదని అన్నారు.

ప్రజలు తమ సంస్కృతిని, వారసత్వాన్ని కనులారా చూసి మెచ్చుకొనేటట్లు చేయాలని అయన అన్నారు. నాగార్జునకొండ ఇక్ష్వాకుల రాజులకు ప్రముఖ స్థానము. ఇది మహాయాన బౌద్ధానికి నెలవు.

కృష్ణానదిమీద నాగార్జునసాగర్ డాం కడుతున్నందువల్ల నిలిచే నీటి ఫలితంగా యీ ప్రాచీన కళాఖండాలున్న స్థలం మునిగిపోయింది. అందువల్ల కొండమీద ఈప్రదర్శనశాలనుదేర్పాటుచేశారు. రిజర్వాయరు నీరు నిలుపు వుండేందువల్ల యిది ద్వీపకల్పంలాగా వుండగలదు.

శ్రీ చాగ్లా యింకా యిలా అన్నారు;

పది సంవత్సరాలనాడు భారత మాజీ ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూ యిక్కడకు వచ్చారు. నాగార్జున దాంపని ప్రారంభన చేశారు. ఈ వస్తు ప్రదర్శనశాల యీ చోటనే నిర్మించాలని సూచించారు. ఆ రోజుల్లో పండిత నెహ్రూ భారతదేశ భవిష్యత్తును గురించి అధునిక భారత దేశాన్ని గురించి ఆలోచించేవారు. భారతదేశ గత చరిత్రనుకూడా ఆయన నెమరువేసుకొనేవారు. వర్తమాన కాలాన్ని సూచించే నాగార్జునడాం. గతాన్ని జ్ఞాపకం చేసే రెండు వేల ఏండ్లనాటి యీ ప్రదర్శనశాల లింకా మీపు ఉన్నాయి.

పండిత్ నెహ్రూ కన్నకల నిజమైంది.

చరిత్ర పురోగతిని కనులారా చూడడానికి యిలాంటి ప్రాచీన కళాఖండ ప్రదర్శనశాలలు చాలా తప్పకవగావున్నాయి. ఇక్కడ రెండు వందల సంవత్సరాలనాటి చరిత్ర నిరంతర పురోగమనాన్ని మనం చూడగలం. రాతియుగం, మధ్యయుగంలాంటి కళలు మన చరిత్రనిండా వున్నాయి. ఈ కళలన్ని రెండు వేల సంవత్సరాల చరిత్రను విశదీకరించగలవు. పురావస్తు పరిశోధకశాఖ గణనీయమైనపాత్ర వహించిందనీ, దానికి ఆంధ్ర ప్రభుత్వం మంచిసహకారంయిచ్చిందన్నారు.

పురావస్తు పరిశోధక కార్యక్రమానికి భారత ప్రభుత్వం నియమించిన కమిటీకి అధ్యక్షులైన, పురావస్తు పరిశోధకులు మార్టిమర్, భారత పురాతత్వ శాఖ గణనీయమైన సహాయం చేశారు. ఇది ప్రపంచంలో కల్లా చాలా విశేషమైనదని వాగ్లా అన్నారు.

నాగార్జునకొండపై పురావస్తు పరిశోధక కార్యక్రమానికి మొత్తం 60 లక్షల 15 వ

'రక్షణ చట్టం రద్దుకు కాలం ఆసన్నమైంది'

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం అభిప్రాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

దేశరక్షణ నిబంధనల అమలును రద్దు చేయదగిన సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ పార్లమెంటు బోర్డు కార్యవర్గం అభిప్రాయపడింది. అయితే, ముఖ్య మంత్రుల సభలో చర్చల అనంతరం ప్రభుత్వం స్వీకరించిన విధానానికి స్థూలంగా తన ఆమోదం తెలియజేసింది. అని బోర్డు ప్రతినిధి ఒకరు నేడిక్కడ పత్రికలవారికి తెలియజేశారు.

సరిహద్దు ప్రాంతాల పరిస్థితిని దేశం మొత్తం పరిశీలించవలసివుంటుంది. దేశరక్షణ నిబంధనల అమలును ఆ ప్రాంతాలకే పరిమితం చేయాలి. అని బోర్డు అభిప్రాయపడింది.

ఈ బోర్డు కార్యవర్గ సమావేశం యీ రోజు రెండు గంటలసేపు జరిగింది. సమావేశంలో పాల్గొన్న సభ్యులో హెచ్చుమంది, యీ నిబంధనలను అమలు విధానాన్ని సవరించాలని కోరారు. అయితే కొద్దిమంది మాత్రం యిందుకు వ్యతిరేకంగా వాదించారు. నిషేధ పరిస్థితులను ఎదుర్కొనేటందుకు యీ నిబంధనలను మరి కొంత కాలంపాటు కొనసాగించాలని వారు కోరారు.

ఈ నిబంధనలను ప్రస్తుతానికి పూర్తిగా విరమించాలనీ, అవసరమైనప్పుడు తిరిగి వాటిని పునరుద్ధరించవచ్చని మరి ఒకరిద్దరు సభ్యులు వాదించారు.

మిజో కొండప్రాంతాల పరిస్థితిని యీ చర్చ సందర్భంలో పలువురు ప్రస్తావించారు. ఆ సమస్యను సాధ్యమైనంత తొందరలో పరిష్కరించాలని వారు కోరారు. అస్సాం ప్రభుత్వంతో సంప్రతించి ఆ ప్రాంత ప్రజల అసంతృప్తికి గల మూల కారణాలను నివారించాలని వారు డిమాండు చేశారు.

సమావేశానికి పార్టీ ఉపనాయకుడు శ్రీ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు. కేంద్ర హోంమంత్రి శ్రీ నందా ముఖ్యమంత్రుల సభ నిర్ణయాలను తెలుపుతూ ప్రసంగించారు. కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు డి. ఐ. ఆర్ రద్దును విముఖంగా వున్నారనీ, అయితే కాంగ్రెస్‌లోనూ ఐయిటా గూడా అత్యధిక సంఖ్యాకులు దానిని వ్యతిరేకిస్తున్నారని ఆయన సమావేశంలో చెప్పినట్లు తెలుస్తున్నది.

16 మంది మూసీ ప్రాజెక్టు ఉద్యోగుల తొలగింపు

కమ్యూనిస్టు నాయకుల రాయబారం

నల్లగొండ, ఏప్రిల్ 22

16 మంది మూసీ ప్రాజెక్టు ఉద్యోగులను ముందుగా ఎలాంటి నోటీసులు లేకుండా తొలగించి వేశారు. ఈ విషయమై ఉద్యోగుల సంస్థ అధ్యక్షుడు శ్రీ ధర్మభిక్షం యం.యల్.ఏ., కార్యదర్శులు శ్రీ రంగయ్య, శ్రీ అబ్దుల్ ఖాదర్‌లు ఎలక్ట్రికల్ ఇంజనీరు వద్దకు రాయబారం వెళ్ళారు.

ధాన్యసేకరణలో సహకార రంగానికి ప్రాముఖ్యం

కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ మహాసభసూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

ప్రభుత్వ వాణిజ్య సంస్థ కొనగా మిగిలిన ఆహార ధాన్యాన్ని కొనుగోలుచేసి సరఫరా చేసే బాధ్యత యావత్తు సహకార సంఘాలే ఇవ్వాలని జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ సూచించింది.

అపెక్స్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీల అధ్యక్షులు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సహకార సంఘాల రిజిస్ట్రార్ల సమావేశం నిన్న ఇక్కడ ప్రారంభమై నేటితో ముగిసింది.

రాష్ట్రాలమధ్య ధాన్య సరఫరాను ఆ రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో ఒప్పందం కుదిరినప్పుడే ధాన్యసేకరణ సరఫరా బాధ్యతలను సహకార సంఘాలకు అప్పజెప్పాలని ఈ మహాసభ తీర్మానించింది. నూతన ప్రణాళికా కాలంలో సహకార సంఘాలు కనీసం రు 50కోట్ల నిలువగల వ్యవసాయోత్పత్తులను ఎగుమతి చేసేటట్టు చూడాలని ఈ మహాసభ కోరింది.

వ్యవసాయ సమకులకు నిర్ణయించే కనీస ధరలు ప్రోత్సాహకరంగా వుండాలని, వ్యవసాయ సమకులకు గరిష్ట ధరలు నిర్ణయించవలసిన అవసరంలేదని మహాసభ సిఫార్సు చేసింది.

టాక్టర్ల వంసింగ్ సెట్లు మొదలైన వ్యవసాయక పరికరాల వంపిణీని సహకార సంఘాలు చేపట్టాలని, వాటిని తయారు చేసేందుకు కూడా సహకార సంఘాలు ముందుకు రావాలని మహాసభ సూచించింది.

నాల్గవ ప్రణాళికాంతానికి దేశంలో లక్ష యాభై వేల ట్రాక్టర్లు అవసరమని, ప్రస్తుతం భారతదేశంలో 80 వేల ట్రాక్టరు మాత్రమే ఉన్నాయని కేంద్ర వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ యస్. డి. మిశ్రా ప్రసంగిస్తూ తెల్పారు. ఇక్కడ నుండి ప్రతి సంవత్సరం అదనంగా 40 వేల ట్రాక్టర్ల అవసరం అని ఆయన చెప్పారు.

రష్యానుండి భారతదేశం ట్రాక్టర్లను దిగుమతి చేసుకోంటూనే వుంటుందని ఆయన అన్నారు.

సహకారరంగంలోని ఫ్యాక్టరీలు, ప్రభుత్వయోగ్యాలలోని ఫ్యాక్టరీలతో పోటీ చేయాలని ఆయన అన్నారు.

ఎగువ కృష్ణా ప్రాజెక్టు నిర్మాణావశ్యకత

శ్రీ కామరాజ్ ప్రసంగం

గుల్‌బర్గా, ఏప్రిల్ 22

మైసూరు రాష్ట్ర ప్రజలు చాలా వెనుకబడి వున్నందువల్ల ఎగువ కృష్ణా ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోవలసిందిగా నాను కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తానని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడిక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రు. 120 కోట్లు వ్యయమవుతుందని అంచనా.

నదీ జలాల పంపిణీలో వచ్చిన తగాదాల వల్ల మూడైనా యుద్ధాలను కూడా ప్రస్తుత ప్రణాళిక కాలంలో ఈ ప్రాజెక్టును చేపట్టడం సాధ్యంకాలేదని శ్రీ కామరాజ్ అన్నారు.

అంతకుముందు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప ప్రసంగిస్తూ, వారాసుందిధానిస్తున్నట్లు సమాచారం రాష్ట్రం ధాన్యవంతమయిన ప్రాంతం కాదన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు, వ్యవసాయం ఇరువీ అభివృద్ధి చెందవలసిన అవసరం వుందన్నారు.

కేంద్రప్రభుత్వం ఎగువ కృష్ణాప్రాజెక్టును నిర్మించి ఇవ్వాలనీ, అందుకయ్యే వ్యయాన్ని తర్వాత అందే ప్రాజెక్టు పరిశ్రాలు ప్రజలు అందిన నాటినుండి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందనీ అన్నారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణ ఘనతనంతటినీ మైసూరు రాష్ట్రం ధాన్యంలో స్వయం పోషకం కాగలదన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందనే విమర్శను శ్రీ కామరాజ్ ప్రస్తావిస్తూ, అవినీతి అనేది శతాబ్దాలుగా వున్నదే అనీ, సామాజిక విలువలు మారిపోతే అవినీతి తొలగిపోతుందనీ అన్నారు.

8 యేండ్లలో పూర్తి

మైసూరు ముఖ్యమంత్రి విశ్వాసం

బెంగుళూరు, ఏప్రిల్ 23

కేంద్ర ప్రభుత్వం మైసూరు రాష్ట్రానికి సహాయం చేసినట్లయితే 120 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఎగువకృష్ణ ప్రాజెక్టు 8 సంవత్సరాలలో పూర్తి చేయగలమన్న విశ్వాసం తనకున్నదని మైసూరుముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నేడిక్కడ తెల్పారు.

చాలా స్వల్పవ్యయంతో యీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింపనీ, దీనిని త్వరితం చేయడానికి కేంద్ర సహాయం చాలా అవసరమని ఆయన అన్నారు.

పెద్దదైన నరవతి హైడల్ పథకం సంవత్సరానికి అయ మహాపాలు ఏనిచేస్తే 6 సంవత్సరానికే పూర్తి అయిందని ఆయన అన్నారు.

హైద్రాబాద్‌రాక

మైసూర్‌లో అయ రోజులపాటు పర్యటించి శ్రీకామరాజ్‌తోసహా శ్రీ నిజలింగప్ప హైద్రాబాద్‌కువచ్చారు. ఎగువకృష్ణప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టా ప్రజలన్న డిమాండ్‌ను కామరాజ్‌కు తెలిపారనీ ఆయన అన్నారు. ఈ పథకంపల్ల రాయచూర్, గుల్‌బర్గా, బీజాపూర్ ప్రాంతాలలోని 14లక్షల ఎకరాలు పంటనీరు రాగలదని ఆయన అన్నారు.

సోవియట్ రోదసీ విజ్ఞాన వేత్తలకు లెనిన్ బహుమతులు

మాస్కో, ఏప్రిల్ 2

రోదసీ యానంలో సోవియట్ అగ్రగామిగా వుండడంలో పాత్ర వహించిన డిజైనర్లకూ, నిర్మాతలకూ సోవియట్ రష్యా లెనిన్ బహుమతులనిచ్చి గౌరవించింది. రష్యాలోకెల్లా అది ఉన్నతోన్నతమైన బహూకృతి.

రోదసీ యాత్రికులను తీసుకువెళ్ళిన వోస్కోడ్-1, వోస్కోడ్-2 నౌకలను నిర్మించినవారికి ఒకటీ. చంద్ర పరిశోధన కార్యక్రమాలను విజయవంతంచేసిన విజ్ఞాన వేత్తలకొకటీ ఈ బహుమానా లిస్తుపడినాయి.

సోవియట్‌లో రోదసీ పరిశోధనలో కృషి చేస్తున్న నిపుణులకు బహుమతులు ప్రకటించడం ఇదే మొదలు. అయితే మామూలుగానే వారిపేర్లేవీ ప్రకటింపబడలేదు.

1964 అక్టోబరులో ముగురు మనుష్యులతో వోస్కోడ్-1 వియత్తలంలో పరిభ్రమించింది, వోస్కోడ్-2 మార్చి 1965లో ఇద్దరితో రోదసిలో ప్రయాణించింది వారిద్దరిలో ఒక వయన అలెగ్జీలియెనోవ్ విశ్వాంతరాళంలో అడుగుపెడిన మొదటి మానవుడు.

చంద్ర పరిశోధన 1959 లో ప్రారంభమయింది. ఈ ఏడాది జనవరిలో లూనా-9 చంద్రునిపై చల్లగా కాలు మోపింది.

దాని తరువాత లూనా-10 చంద్రుని చుట్టూ పరిభ్రమించేటట్లు ప్రయోగించారు. అది కొరిగి ఎన్నో రోజులు కానేలేదు ఈ నెల మొదట్లోనే.

ఈ ఏడాది సోవియట్ రచయితకు గానీ-కవికి గాని లెనిన్ బహుమతి ఇయ్యలేదు. అబరి దశ పరికూ పరిశీలనకు ఏడుగురు రచయితల పేర్లు నిలవాయిగాని, వారి రచనలేవీ ఆ బహూకృతి సందగల స్థాయిలోలేవని భావించబడింది. ఆ ఏడుగురూ ఎవరో వారి పేర్లు ప్రకటింపబడలేదు.

ఈ ఏడాది సాహిత్యానికి అయిదు బహుమానాలు మాత్రమే యివ్వబడినాయి.

నూజివీడులో కళాశాల స్థాపనకు కమిటీ ఏర్పాటు

నూజివీడు, ఏప్రిల్ 20

నూజివీడులో కళాశాల నెలకొల్పే సమస్యను గురించి చర్చించేందుకు నూజివీడు పట్టణంలోని పరిసరప్రాంతాల్లోని పెద్దలు నేటి ఉదయం ఇక్కడ రాష్ట్ర మంత్రి శ్రీ యం. అర్. అప్పారావు అధ్యక్షతన పయ్యూరు గార్డెన్స్‌లో సమావేశమయ్యారు.

సమస్యను కూలంకషంగా చర్చించిన తదుపరి భవిష్యత్ కార్యక్రమాన్ని చేపట్టేందుకు, నిధులను సేకరించేందుకు శాశ్వతంగా ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నారు.

కమిటీ సభ్యులు, శ్రీయుతులు ఎ.ఎస్. వి. జి. నరసింహారావు, ఐ. వి. వెంకట్రావు, ఎ. అప్పారావు, వై. మాధవరావులు కన్వీనర్) కె. సుబ్రహ్మణ్యం యం. ఎ. యస్. ఏ. కె. అప్పారావు, యం. వి. యస్. సి హెచ్. వేణుగోపాలరావు, వి. శోభనాచలం, టి. మధుసూదనరావు, యస్.హరి, ఎ. కాంతారాయుడు.

అధ్యక్షుని తర్వాత ఎన్నుకొనటానికి నిర్ణయించుకున్నారు.

న్యూ ఢిల్లీలోని దురంద్ ఫుట్‌బాల్ అటల కమిటీ అధ్యక్షుడుగా ఎంబర్‌హార్డర్ అర్జున్‌సింగ్‌ను నియమించారు.

సముద్రాంతర మత్స్య సంపద వినియోగం

తగినంత శ్రద్ధతీసుకోవాలని శ్రీసుబ్రహ్మణ్యం

మంగళూరు, ఏప్రిల్ 23

సముద్రంలోపున్న అనంతమయిన మత్స్యసంపద నింత వరకు ముట్టుకోనేలేదనీ దానిని వినియోగంలో పెట్టేటందుకు గట్టి కృషి జరగాలనీ, కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడిక్కడ అన్నారు.

ప్రభుత్వం నిర్మించిన తల్లపరవి నిలవచేసే కార్యాగారానికి ప్రారంభోత్సవం జరుపుతూ ఆయన ఆ మాట అన్నారు.

"గత సంవత్సర ప్రణాళికలో యంత్ర నావల ఉపయోగించి, సముద్రం లోతులలో చేపలపట్టడం విషయంలో కొంతవరకు పని ప్రారంభమయింది. నాలుగో ప్రణాళికా కాలంలో దానినింకా ఎక్కువ చెయ్యాలి.

"యంత్ర నావలనిచ్చి పని నేర్పు చేపల పరిశ్రమను వృద్ధి చేయడానికై జపాను, నార్వేలు చాలా సాయపడుతున్నాయి. మంగళూరులో సముద్రోత్పత్తుల వినియోగంలో శిక్షణ నిచ్చేటందుకు జపాను ఒక కేంద్రాన్ని నడుపుతూంది. దానికి ఎంతో కృతజ్ఞులం.

"దేశంలో చేపల పరిశ్రమను వృద్ధి పరచడంకోసం చేపలు ఎక్కడ బాగా దొరుకుతాయో, రేపులు సౌకర్యాలు ఏమి వున్నాయో మొదలయిన విషయాలపై ప్రభుత్వం సమగ్ర మయిన విచారణ జరిపించాలని తలుస్తూంది. హార్బర్లను వృద్ధి పరచే సందర్భంలో సముద్రపు లోతులలో చేపల చేపట్టు అనుకూల్యాలను పరిశీలిస్తారు.

"చేపల పరిశ్రమల వృద్ధిపొందాలంటే దేశంలో పరిశ్రమలు వృద్ధిపొందాలి. చేపలు పట్టడంలో ఆధునిక పద్ధతులలో శిక్షణ నివ్వాలి."

సభకు అధ్యక్షత వహించిన మైసూర్ అసెంబ్లీ స్పీకరు శ్రీ వి. వైకుంఠ బారిగా ప్రసంగిస్తూ మైసూర్ రాష్ట్రపు కోస్తా ప్రాంతంలో మేలు రకం చేపలు దొరుకుతాయన్నారు. కోస్తాలో మోటారు యంత్రాలు అమర్చిన నావలు 250 తిరుగుతున్నాయన్నారు. — "వాని సంఖ్య పేయికయినా పెంచాలి. అపని తక్షణంజరగాలి. రాష్ట్రంలో చేపల పరిశ్రమకు అభివృద్ధికి కేంద్రం హెచ్చు ధనం ఇవ్వాలి." అన్నారు.

ప్రభుత్వ రంగంలో నూనె ఉత్పత్తి కార్యక్రమం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

ప్రభుత్వ రంగంలో నూనె ఉత్పత్తి కార్యక్రమం సంతృప్తికరంగా పురోగమిస్తున్నదని ప్రభుత్వవర్గాలు తెలియజేశాయి.

ఈకార్యక్రమం నూనె, సహజవాయు కమిషన్ ఆధ్వర్యాన సాగుతున్నది. అంకాళేశ్వర్ నూనె గనులలో ఉత్పత్తి రోజుకు వేయి టన్నుల చొప్పున పెంచగలమని కమిషన్ అంచనా. ప్రస్తుతం ఇక్కడ రోజుకు 6500 టన్నుల చొప్పున నూనె ఉత్పత్తి అవుతున్నది.

గుజరాత్ నూనె శుద్ధి కర్మాగారం రెండవ యూనిట్ నిర్మాణం ఇంచు మించు పూర్తి కావస్తున్నది. ఇందులో 'రాటలిటీ రిఫార్మర్'ను నెలకొల్పడంలో కొంత జాప్యం జరిగింది. కాని, అవి లేకున్నప్పటికీ ఉత్పత్తిని వచ్చే ఆగస్టు నాటికి రెండు మిలియన్ టన్నులకు పెంచగలమని కమిషన్ అంచనా.

అదే విధంగా బరౌనీ, నూనె శుద్ధి కర్మాగారంలో కోకింగ్ యూనిట్ స్థాపనలో జాప్యం జరుగుతున్నది. అనిలేకున్నా, దాని ఉత్పత్తిని పెంచాలని కమిషన్ నిర్ణయించింది.

మద్రాసు నూనెశుద్ధి కర్మాగారం నిర్మాణానికై పెండ్లను ఒక వారం రోజులుగా పిలుస్తారు. ఈ ఫ్యాక్టరీ 1969 ఆగస్టు-సెప్టెంబరు నాటికి పూర్తిచేయవలసివుంది. ఈ ఫ్యాక్టరీ సమానాలను టెక్‌టెక్ కంపెనీ తయారుచేసింది.

కొచ్చిన్ నూనె శుద్ధి కర్మాగారం పని జూలైనుండి ప్రారంభమవుతుంది.

హల్దియా నూనెశుద్ధి కర్మాగారంలో విదేశీ సహకారం విషయమై సంప్రతింపులు జరుగుతున్నవి. దానికై వచ్చేనెలలో తుదినిర్ణయం జరుగుతుంది. దీని విషయంలో చేసుకొనే ఒప్పందం మద్రాసు నూనెశుద్ధి కర్మాగారం అలాగేవుంటుందట.

నాల్గవ ప్రణాళిక ఆఖరుకు అవసరమయే 18 లక్షల టన్నుల నష్టా ప్రభుత్వరంగంలో ఉత్పత్తికాగలదని అధికారవర్గాల విశ్వాసం. ఘామిలోను, సముద్రతీర జలాలలోను నూనె అన్వేషణ భారత ప్రభుత్వంతో కలసి జరిపే విషయమై కొన్ని విదేశీ కంపెనీలు పరిశీలిస్తున్నవట. బొంబాయి వద్ద సముద్ర జలాలలో ఏ మోతాదులో నూనె లభ్యం కానుందో వచ్చే నెల తెలుస్తుంది.

ప్రస్తుతం కిరోసిన్ నూనె వ్యాపారం ప్రయివేటు కంపెనీల చేతుల్లో వున్నది. పెట్రోలియం రసాయనిక శాఖ ఈ వ్యాపారంలో ప్రవేశించే విషయం ఆలోచిస్తున్నది.

కొద్దినెలలలో కిరోసిన్ సరఫరా కొద్దిగా పెరిగే సూచన వున్నదని ప్రభుత్వ భాష్యం. కిరోసిన్ పంపిణీ విధానంలోని లోటువల్లనే కొన్ని ప్రాంతాలలో కిరోసిన్ కొరత ఏర్పడడానికి కారణం.

నూనెశుద్ధి కర్మాగారాల విషయమై ప్రైవేటు కంపెనీలతో ప్రభుత్వం చేసిన కొన్ని ఒప్పందాలను గురించి నూనె కంపెనీలతో ప్రభుత్వ ప్రతినిధులు సంభాషణలు జరుపుతున్నారు.

యజమాని కొడుకును అపహరించిన ఉద్యోగి ఉదంతం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

ఢిల్లీలో ఒక యజమాని కుమారుడిని అతని ఉద్యోగి ఒకరు అపహరించుకపోయిన ఉదంతం నిన్న ఇక్కడ వెల్లడైంది.

28 సంవత్సరాల వయస్సుగల రాజగోపాల్ అనే ఉద్యోగి తన యజమాని కుమారుడ్ని దెహరాదూన్‌లోని ఒక పాఠశాలనుంచి అపహరించుకపోయి, ఢిల్లీలో నిర్బంధించారు. తన యజమానినుంచి కుర్రవేలు గుంజడానికి అతను ఈ పని చేశాడు.

అయితే, 14 సంవత్సరాల వయస్సుగల ఆ కుర్రవాడు నిర్బంధంలోనుంచి తప్పించుకొని, పారిపోయాడు.

పోలీసులు రాజగోపాల్‌ను అరెస్టు చేశారు.

116 నాణాలను మ్రింగి మరణించిన ఉష్ట్రపక్షి

బోస్టన్‌పైర్స్, ఏప్రిల్ 24

స్థానిక జంతు ప్రదర్శనశాలలో చనిపోయిన ఒక ఉష్ట్రి పక్షిని నిన్న ఇక్కడ స్థానిక డాక్టర్లు ఆపరేషన్ చేసి దాని గర్భంలో నుండి 116 నాణాలను వెలికి తీశారు. నాణాలను అతిగా మ్రింగడం వల్లనే ఈ ఉష్ట్రి పక్షి మరణించిందని వారు నిర్ధారించారు. దీనిపరిణామంగా జంతు ప్రదర్శన శాలలోని ఉష్ట్రి పక్షులకు ప్రజలెవ్వరూ నాణాలను వేయరాదని హెచ్చరికలు చేయబడ్డాయి.

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 22

ఏప్రిల్ 26 నుండి లండన్‌లో ప్రారంభమయ్యే కామన్వెల్త్ న్యాయశాఖ మంత్రుల మహాసభకు వెళ్ళే భారత ప్రతినిధివర్గానికి న్యాయశాఖ మంత్రి శ్రీ జి. యస్. పఠక్ నాయకత్వం వహిస్తారు.

3 మాసాలలో రు. 41.85 కోట్ల విదేశీ ఋణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

ప్రాజెక్టేతర పథకాలకై ఈ సంవత్సరం జనవరినుండి మార్చి కాలంలో 41.85 కోట్ల రూపాయల విదేశీ అప్పులను సంబంధించి, భారతదేశం విదేశాలతో జరిపిన ఒప్పందాలపై సంతకాలు జరిగాయి.

భారత దేశ ఆర్థికాభివృద్ధికిగాను యితర దేశాలు, సంస్థలు యిచ్చిన మొత్తం డబ్బులో 3964 కోట్ల రూపాయలు వుంటుంది. అయితే వి. ఎల్. 480 నిధులు, అంతర్జాతీయసహాయ సంస్థ యిచ్చిన అప్పులు దానిలో వుండవు.

[illegible] కోట్ల [illegible] భారతదేశం [illegible] జాతీయ సహాయ పథకం [illegible] మొత్తం విదేశీ మారక ద్రవ్య [illegible] సమస్యలను [illegible] సమస్యలు [illegible]

ఆరోగ్యం మీ పండ్లకు తెలుసు

[illegible] మీ ముఖ వర్చస్సు వాటికి బాగా తెలుసు. [illegible] "ఆఫ్‌ఘన్ స్నో" యొక్క [illegible] ఆంధ్ర నామం [illegible] ఎక్కువ పరిమాణం కల్గివున్నవి. మీ శ్రేష్టమైన [illegible] ఎన్నికే మీ కంఠం చెబుతున్నాయి.

ఆఫ్‌ఘన్ స్నో

మీ ముఖ వర్చస్సులో సుఖమైన మార్పు తీసుకొస్తుంది. పువ్వు రేకులాంటి మృదువైన "ఆఫ్‌ఘన్ స్నో" మీ ముఖం మీది లోపములను మాయం చేయును. మరియు మొటిమలను, ముడతలను పోగొట్టును, ఆఫ్‌ఘన్ స్నో తు ధన్యవాదాలు. రోజంతా మీముఖం తాజాగా, సుందరంగా వుంచుతుంది. ఆఫ్‌ఘన్ స్నో — మీ యిష్టమైన అలంకార సాధనం!

ఇ. యస్. పటన్‌వాలా, బొంబాయి - 77

ఆ మురికి పిల్టర్ ఇన్సర్టు మీకు ఎక్కువ లాభదాయకమైనది.

ASP/MICO/63

వాడిన మైకో ఫిల్టర్ ఇన్సర్టు పైపు చూడుడు అది మురికితో కూడియుండుట సహజమే. కారణమేమనగా ఆయిల్‌లోని మురికిని వేరు పరచి ప్యూయల్ ఇన్జక్షన్ ఎక్విప్‌మెంటును భద్రముగాను, శుభ్రముగాను కాపాడును. పూర్తిగా మురికిని వేరుచేయు శక్తిగల అసలైన మైకో ఫిల్టర్ ఇన్సర్టులను వాడిన, మీకు రిపేరి ఖర్చులు మరియు ఇంజన్ స్తంభించుటవలన కలిగెడి ధన నష్టములను మిగల్చగలరు. డీసల్ ఇంజన్‌ల ఉత్పత్తిదారులు మైకో ఫిల్టర్ ఇన్సర్టులనే మూలోపకరణముగా వాడుచున్నారు. మీరు ఎల్లప్పుడు అసలైన మైకో ఫిల్టర్ ఇన్సర్టులనే వాడుటకు ఇది మంచి కారణము.

మైకో కృషి ఉత్తమ రహదారి ప్రయాణములకు

MICO

LICENCE BOSCH

మోటార్ ఇండస్ట్రీస్ కంపెనీ లిమిటెడ్, బెంగళూరు.

అమ్మక కేంద్రాలు : బొంబాయి 18—: 79, డా. అనిబెసెంట్ రోడ్డు, వర్లి. ■ కల్కత్తా -16, : 91A పార్క్ స్ట్రీట్, మద్రాసు-2 : 1/155 మౌంట్ రోడ్డు. ■ న్యూఢిల్లీ-1 : ఘాజియాబాద్ ఇంజనీరింగు కంపెని (ప్రై) లిమిటెడ్ ఆసఫ్ ఆలీ రోడ్డు.

వాటర్‌బరీస్ కాంపౌండ్

ఎఱ్ఱ లేబిలు

త్రాగి జలుబును దగ్గును ఎదుర్కోండి



వాటర్‌బరీస్ కాంపౌండ్ దగ్గు, జలుబు, శ్వాసనాళపు అస్వస్థతలు, ఉబ్బసపు అసౌఖ్యములను నివారించుటకు శక్తిని కలిగించును.

వార్నర్-హిందూస్తాన్ లిమిటెడ్, బొంబాయి

(WT-WH2393(R)

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆంధ్ర ప్రింటర్స్, విజయవాడ-4. ప్రధాన సంపాదకులు ఏటుకూరు బలరామమూర్తి.